ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 11, పేజీలు : 8+4 వెల : 6.50

వైశాలి కిడ్నాప్ కేసులో నవీన్ రెడ్డిపై పిడి యాక్ట్ 5లో

21 వేలు దాటిన టర్కీ భూకంప మృతులు

# పోడు పంపిణీకి రెడీ

● ఈ నెలాఖరులో మొదలు పెడతాం ● కొందరికి ఆటవస్తువులా మారిన పోడు, అటవీ భూములు ● గూండాగిరీని సహించం, సాయుధ దళాలతో పహారా ● అసెంబ్లీలో సిఎం కెసిఆర్


శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఫిబ్రవరి10:** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పోడు భూములపై చర్చ జరిగింది. ఈ నెలాఖరులో పోడు భూములు పంపిణీని ప్రారంభిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెల్లడించారు. అన్ని పార్టీల నేతలు ఒప్పుకుంటేనే 11.5లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని శుక్రవారంనాడు నిండు సభలో తెలిపారు. తెలిపారు. పోడు, అటవీ భూములు కొందరికి ఆట వస్తువుల్లా తయారయ్యాయని కీలక వ్యాఖ్యలు చేశారు. విచక్షణా రహితంగా అడవులను నరికివేయడం సరికాదని చెప్పారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని అన్నారు. పోడు భూములపై తమకు ప్రత్యేక విధానం ఉందని చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కీలక వ్యాఖ్యలుచేశారు. కెసిఆర్ సభలో మాట్లాడుతూ పోడు భూములంటే దురాక్రమణే. అడవులను నరికేయడం కరెక్టేనా? ప్రభుత్వ షరతులను ఒప్పుకుంటేనే పోడు భూముల పంపిణీ ఉంటుంది, పోడు భూములు న్యాయపరమైన డిమాండ్ కాదన్నారు. ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్‌ను ఎవరు చంపారు? గుత్తికోయల గుండా గిరి మంచిది కాదన్నారు. పోడు భూములు తీసుకున్న వారు లిఖిత పూర్వక హామీ ఇవ్వాలన్నారు. శాసనసభలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క... పోడు భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో గిరిజనులపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

సీతక్కతో పాటు ఎమ్మెల్యేలు వీరయ్య, సుదర్శన్‌రెడ్డిలు కూడా పోడు భూములపై గతంలో ఇచ్చిన హక్కు పత్రాలను సమీక్షించాలని కోరారు. ఆ హక్కు పత్రాలకు అనేక అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. వీరి ప్రశ్నలకు ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం ఇచ్చారు. గిరిజనులకు గత పాలకులు చేసిన మోసాలు అందరికీ తెలుసు. పోడు భూములపై మాకు ప్రత్యేక విధానం ఉంది. రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయి. ఇక నుంచి పోడు భూములను రక్షిస్తామని... పట్టాలు ఇచ్చాక గజం భూమినీ అక్రమించబోమని ప్రభుత్వానికి హామీ ఇవ్వాలని తెలిపారు. ఎవరైనా దాన్ని అతిక్రమిస్తే పోడు పట్టాలు రద్దు చేస్తామన్నారు. ఈ భూములు పంపిణీ చేశాక రైతుబంధు,విద్యుత్,తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. పోడు భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను అక్రమిస్తే ఊరుకోమన్నారు. గుత్తికోయలను తీసుకొచ్చి అడవులను నరికివేయిస్తున్నారని తెలిపారు. గిరిజనులపై పోలీసులు, అటవీ అధికారులు దాడి ≫2


శ్రీహరికోట నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

## నింగిలోకి 'ఛోటా భాయ్'

ఎస్ఎస్ఎల్వి సిరీస్‌లో తొలి విజయం
కక్ష్యలోకి 3 ఉపగ్రహాలు
ఇది సరికొత్త చరిత్ర: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనా రంగంలో భారత్ మరో ముందడుగు వేసింది. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చడానికి 6వ తరహా రాకెట్‌ను సిద్ధం చేసుకుంది. భారత్ అమ్ములపొదిలో వాణిజ్య లాభాల కోసం స్మాల్ శాటిలైట్ లాంచ్ ≫2

## అరాచక శక్తులతో అంతా నష్టమే..

పచ్చని తెలంగాణను పిచ్చోళ్ల చేతిలో పెట్టొద్దు
కేంద్రం కక్షకట్టినట్లు కుట్ర చేస్తోంది
చేనేతను చిన్నచూపు చూస్తోంది: మంత్రి కెటిఆర్


అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పచ్చని మాగాణిగా ఉన్న తెలంగాణను పిచ్చోళ్ల చేతిలో పెట్టవద్దని పురపాలక, ఐటీ, చేనేత శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విజ్ఞప్తి చేశారు. ఐటి, పరిశ్రమలు, చేనేత పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా మంత్రి సభ్యుల ప్రశ్నలు, విమర్శలకు సమాధానమిస్తూ తెలంగాణలో ఎక్కడా లేని విధంగా సచివాలయం వంటి నిర్మాణాలను చేపడితే, ప్రగతిభవన్ పేల్చివేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతరెడ్డి అంటుంటే, సచివాలయాన్ని కూలగొట్టాలని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి అరాచక శక్తులైన ప్రతిపక్షాల చేతుల్లో రాష్ట్రం పడితే ఏ మవుతుందని ప్రశ్నించారు. అభివృద్ధి దిశగా ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని పిచ్చోళ్ల చేతిలో పెడితే సర్వం నాశనం అవుతుందని అందోళన వ్యక్తంచేశారు. ప్రతికూల వాతావరణంలో సైతం అడ్డంకులను అధికమించి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. రాష్ట్రంపట్ల కేంద్రం ఛండాలంగా, నీతి బాహ్యంగా వ్యవహరిస్తోందన్నారు.

**నేతన్నలపై కక్షకట్టిన కేంద్రం**

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అనాలోచిత నిర్ణయాలతో చేనేత, పవర్‌లూమ్ రంగాన్ని దెబ్బ తీస్తోంది. చేనేత కార్మికులకు ఉన్న పథకాలను రద్దు చేస్తూ పోతుంటే, తాము మాత్రం పోరుగడ్డపై పేగు బంధం ఉన్న నేతన్నలందరినీ బతికించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో వ్యవసాయం తరవాత అంతమందికి ఉపాధి కలిగించే రంగాలు చేనేత, జౌళి అన్నారు. రికార్డు స్థాయిలో కేటాయింపులు జరపడం కాకుండా అద్భుతమైన పథకాలు తీసుకు వచ్చామని తెలిపారు. చేనేత, పవర్‌లూం ≫7



## నరకయాతనకు 'ఫార్ములా'!

కార్‌రేస్‌తో సచివాలయం, ట్యాంక్‌బండ్, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు
అంబులెన్స్‌లకుకూడా మార్గం కరవు
సచివాలయం వద్ద రేసింగ్ ప్రాక్టీస్ సందర్భంగా బారికేడ్లు తొలగించి దూసుకుపోయిన వాహనదారులు


కార్ రేస్‌తో ఖైరతాబాద్ ప్రాంతంలో శుక్రవారం భారీగా ట్రాఫిక్‌జామ్ దృశ్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** భాగ్య నగరంలో సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్ములా 3 కార్ రేస్ మూడవ దశలో భాగంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ మార్గాలను పూర్తిగా మూసివేయడంతో నాలుగు రోజులుగా నగరంలోని రద్దీ ఎక్కువగా వుండే ముఖ్యమైన మార్గం మోజంజాహీ...ఖైరతాబాద్ రహదారితో పాటు దానికి ఆనుకుని వున్న సచివాలయం సహా ఇతర మార్గాలలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. ఫార్ములా 3 కార్‌రేస్‌లో భాగంగా భాగంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్‌ను మూసివేసిన ≫7

## పేదలంటే విపక్షాలకు చులకన

ఆర్థికమంత్రి నిర్మల చురకలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో సభ్యులు అడిగిన 15 ప్రశ్నలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలోనే వైద్యకళాశాలలపై తమిళనాడు ఎంపి టికెబాలువేసిన ప్రశ్నపై ఆరోగ్య శాఖమంత్రి మన్సుక్ మాండవీయ సమాధానంపై సభ్యులు తీవ్ర నిరసనతెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు, డిఎంకె సభ్యులు మాండవీయ సమాధానంపట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ వాకౌట్ చేసారు. రాజ్యసభలోకూడా శుక్రవారం సభా ప్రారంభంలోనే అధికార విపక్ష సభ్యులమధ్య తీవ్రనిరసనలు వ్యక్తం అయ్యాయి. విపక్ష సభ్యులు 267వ నిబంధన కింద తాము ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ ధంకర్ తిరస్కరించడంపై వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. అధికారపక్ష సభ్యులు రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్ ఖర్గేను హేళన చేసేవిధంగా మాట్లాడటంతో సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ప్రధానిమోడీకి వ్యతిరేకంగా నినాదాలుచేయడం పట్ల అధికారపక్షసభ్యులు నిరసన తెలుపుతూ ఖర్గే సభకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మాకు ఓటుబ్యాంకు రాజకీయాలు అవసరం లేదని, కేవలం ఓటుబ్యాంకుకోసమే మైనార్టీలకు నిధులు తగ్గించామనడం సరికాదని, సబ్‌కా సాథ్, సబ్కా వికాస్ అన్న నినాదంతోనే ముందుకు వెళుతున్నామని చెప్పారు.
ఏమతానికి చెందినవారైనాసరే అర్హులైతే వారికి ఉపకార వేతనాలు అందుతాయ ≫2


ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన వాహనాలు

## డిసిఎం - కారు ఢీ

హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై ఘోర ప్రమాదం
నలుగురు దుర్మరణం

**మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి తుమ్మలూరు గేటు సమీపంలో డిసిఎం, కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత పడ్డాడు. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలకుచెందిన వారిగా గుర్తించారు. మృతులు రామస్వామి, యాదయ్య, శ్రీనివాసులు, కేశవులు వీరంతా హైదరాబాద్‌లో జరిగిన ఓ శుభాకార్యంలో వంట చేసేందుకు వెళ్లి కారులో సొంత గ్రామాలకు వెళుతుండగా తలకొండపల్లి నుంచి వస్తున్న డిసిఎం ≫2

● ఆ 12మంది ఎమ్మెల్యేలను

## ప్రజాకోర్టులో ఉరితీయాలి

ఫిరాయింపులకు పాల్పడిన వారిపై సిబిఐ విచారణ జరిపించాలి
అధికారం ఇస్తే బ్యాంకు రుణాలు మాఫీ
కొత్తలింగాల బహిరంగ సభలో పిసిసి చీఫ్ రేవంత్


శుక్రవారం కామేపల్లిలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

**కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ శ్రేణులు, ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలను ప్రజా కోర్టులో ఉరితీయాలని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డులో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహ సెంటర్‌లో శుక్రవరం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పార్టీ పిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలపై ఉద్వేగపూరతంగా ప్రసంగించారు. దొరగడిలో గడ్డి మేయటానికి వారు వెళ్లారని ఆరోపించారు. పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను జీవితాంతం ఎమ్మెల్యేలుగా గెలవకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వారిపై సిబిఐ విచారణ తక్షణమే నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కెసిఆర్ సర్కారును ఎన్నికలలో బొందపెట్టాలని, నీతి, నిజాయితీ విలువుల కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు ఎఐసిసి, టిపిసిసిలతో కొట్లాడి మరీ టికెట్ ఇప్పిస్తే పార్టీకి ≫2


శుక్రవారం పాత బోయినపల్లిలో జరిగిన బిజెపి భరోసా కార్యక్రమంలో బండి సంజయ్

## కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చేస్తాం

ప్రగతి భవన్‌ను ప్రజాదర్బార్‌గా మారుస్తాం: బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణలో పొలిటికల్ హీట్ మరోసారి పెరిగింది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చివేస్తామని షాకింగ్‌కామెంట్స్ చేశారు. శుక్రవారం బోయిన్‌పల్లిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ..కొత్త సచివాలయంలో మార్పులు చేస్తాము. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మారుస్తాము. బిజెపి అధికారంలోకి రాగానే కొత్త సచివాలయం డోమ్‌లు కూల్చివేస్తామన్నారు. ప్రగతిభవన్‌నుకూడా ప్రజాదర్భార్‌గా మారుస్తామని కామెంట్స్ చేశారు. తెలంగాణలో నిజాం రాజ్యం పోవాలి. మన రాజ్యం రావాలని అన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ కళ్లల్లో ఆనందం చూసేందుకు సిఎం కెసిఆర్ సెక్రటేరియట్‌ను తాజ్‌మహల్‌లా నిర్మించారని విమర్శించారు. ఒవైసీ సెక్రటేరియట్‌ను తాజ్‌మహల్‌లా ఉందనడం ≫2



శుక్రవారం లక్నోలో గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ప్రధాని మోడీ

# నింగిలోకి 'ఛోటా భాయ్'

≫ వెహికల్ సరికొత్తగా చేరింది. శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి ఎస్ఎస్ఎల్‌వి-డి2 పేరుతో నిర్మించిన ఛోటా భాయ్ గగనతలానికి రివ్వును దూసుకెళ్లింది. సరిగ్గా 9.18 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. సరిగ్గా 15 నిమిషాల 1 సెకన్ల కాలంలో భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ రాకెట్ మూడు ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. ఏమాత్రం గురితప్పకుండా ఖచ్చితమైన రీతిలో ప్రయాణించి శాస్త్రవేత్తల పనితీరును ప్రపంచానికి చాటిచెప్పింది. ఎస్ఎస్ఎల్‌వి-డి2 ప్రయోగ విజయం తర్వాత మూడు ఉపగ్రహాలు సక్రమంగా పనిచేస్తున్నాయని భూకేంద్రాలకు సమాచారంఅందింది. షార్‌తో పాటు బెంగళూరు, త్రివేండ్రం, పోర్టుబ్లెయిర్ కేంద్రాలనుంచి రాకెట్ ప్రయోగాన్ని, ఉపగ్రహాల ప్రయాణాన్ని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. ఖచ్చితమైన రీతిలో అవి పనిచేస్తున్నట్లు ఇస్రో సగర్వంగా ప్రకటించింది.

**ఆరు నెలల్లోనే అవాంతరాలు అధిగమించి..**

2022 ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్‌వి-డి1 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అయితే ఈ రాకెట్‌లో మూడు ఘన ఇంధన దశలు విజయవంతం అయినప్పటికీ రాకెట్‌లోని శీర్షభాగంలో ఉపగ్రహాలను అమర్చిన విటిఎంలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా ఆ ప్రయోగం విఫలమైంది. అయితే సరిగ్గా ఆరునెలల వ్యవధిలో ఎస్ఎస్ఎల్‌వి-డి2 పేరుతో మరో రాకెట్‌ను ఇస్రో రూపొందించింది. అప్పటి సమస్యలు తలెత్తకుండా మొక్కవోని దీక్షతో అదే తరహా రాకెట్‌ను తయారు చేసి ఈ సారి మన ఇఓఎస్-07 ఉపగ్రహంతో పాటు విద్యార్థినులతోనే మరోసారి ఆజాది శాట్-2 ఉపగ్రహాన్ని కూడా తయారు చేసి మరింత నేర్పుగా అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహాన్ని కూడా అందులో చేర్చి ముచ్చటగా మూడు ఉపగ్రహాలను గురి తప్పకుండా కక్ష్యకు చేర్చారు.

**రాకెట్ ప్రయాణం ఇలా**

శుక్రవారం ఉదయం 9.18 గంటలకు నింగికి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్‌వి-డి2 రాకెట్ ఖచ్చితమైన మార్గంలో కక్ష్య వైపు దూసుకెళ్లింది. ఈ రాకెట్‌లోని మొదటి, మూడు దశలు ఘన ఇంధనంతో వేగంగా పనిచేశాయి. ఈ దశలు పూర్తయ్యే సరికి 674.9 సెకన్ల వ్యవధిలో 450 కిలోమీటర్ల కక్ష్యకు రాకెట్ వెళ్లింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలను గత ప్రయోగంలో ఇబ్బంది పెట్టిన విటిఎం భాగం ప్రయాణం మొదలైంది. అయితే ఈ సారి ఈ విటిఎం సక్రమంగా అందులోని మూడు ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. 483.4 సెకన్ల సమయానికి విటిఎం అంటుకోగా, 785.1 సెకన్లకు భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్-07 విడిపోయింది. ఆ తర్వాత 880.1 సెకనుకు అమెరికాకు చెందిన జానుస్-1 ఉపగ్రహం విడివడింది. 900.1 సెకనుకు విద్యార్థినులు రూపొందించిన ఆజాది శాట్-2 ఉపగ్రహం విడిపోవడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో శాస్త్రవేత్తలు ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ రాకెట్ నిర్మాణంలో పాలుపంచుకున్న ఇస్రో ప్రముఖులతో పాటు ఇఓఎస్-07 రూపకర్తలు, అమెరికా శాస్త్రవేత్తలు, విద్యార్థినులు, ఎన్ఎస్ఐఎల్ నిర్వాహకులు, స్పేస్ కిడ్స్ ప్రముఖులు ఈ ఏడాది తొలి ఘన విజయాన్ని ఆస్వాదించారు.

## భూకంప శిథిలాల కిందే జననం..

# ఆ పాపే ఓ 'అద్భుతం'!



**దమాస్కస్, ఫిబ్రవరి 10:** తుర్కియే, సిరియాలో ప్రకృతి ప్రకోపానికి ఆర్తనాదాలు ఆగడం లేదు. పేక మేడల్లా కూలిన భవనాల కింద మెలిపెట్టే కథనాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అలా కూలిన ఓ భవనం కిందే భూమ్మీదకు అడుగుపెట్టింది ఆయా. ఈ భూప్రళయంలో తల్లిదండ్రులు, తోబుట్టువుల ఆయువు గాల్లోకలిసినా, ఈ పాప కొత్త ఊపిరి పోసుకుంది. ఆ పసికందు చిత్రాలు వైరల్‌గా మారడంతో తనను దత్తత తీసుకునేందుకు వేలాది మంది ముందుకు రావడం విశేషం. తుర్కియే, సిరియాలో సోమవారం తెల్లవారుజామున వచ్చిన భూకంపం తీవ్రతకు నిద్రలోనే ఎన్నో ప్రాణాలు పోయాయి. అలా సిరియాలోని జిండిరెస్ ప్రాంతంలో ఓ నిండు గర్భిణి తన కుటుంబంతో పాటే చిక్కుకుపోయింది. అప్పటికే ఆమె కడుపులో ఉన్న బిడ్డ కోసం తీవ్ర ఆవేదన చెందింది. ఆ ఉత్కంఠపాటుతో ఆమెకు పురిటినొప్పులు మొదలయ్యాయి. చావు అంచుల్లోనూ ప్రసవ వేదన భరిస్తూ ఓ బిడ్డకు జన్మనిచ్చింది. కానీ అప్పటికే సత్తువ కోల్పోయి, ప్రాణాలు విడిచింది. భూకంపం వచ్చిన దాదాపు పది గంటల తర్వాత శిథిలాల కింద పాప ఏడుపు శబ్దం విన్న సహాయక సిబ్బంది తల్లిపక్కనే బొడ్డుతాడుతో ఉన్న పసికందును కనిపెట్టింది. తల్లిని కదిలిస్తే, అచేతనంగా ఉంది. దాంతో వారు ఒక్క ఉదుటున ఆ పసికందును రక్షించి, ఆసుపత్రికి చేర్చారు. ఏడుపు వినిపించగానే మొదట ఒక వ్యక్తి వేగంగా పరిగెత్తి మట్టిలో ఉన్న చిన్నారిని చేతుల్లోకి తీసుకున్నాడు. గడ్డకట్టేచలిలో ఇంకొకరు తనని దుప్పటిలోకి తీసుకోగా, వెంటనే ఆసుపత్రి తీసుకెళ్లేందుకు మరొకరు అంతే వేగంగా వాహనంలోకిఎక్కించుకున్నారు. శ్వాస కూడా తీసుకోలేని స్థితిలో, గాయాలతో ఆ పాప ఆసుపత్రికి చేరింది. అయితే ఇప్పుడు ఆ బిడ్డ ఆరోగ్యస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. వారే ఆ బిడ్డకు 'ఆయా' అని పేరుపెట్టారు. ఆ పేరుకు అర్థం 'అద్భుతం' అని. అవును ఆ బిడ్డ జననం చూస్తుంటే అదేఅనిపిస్తోంది మరి. ఇప్పటికే ఇల్లుకోల్పోయిన ఆమె బంధువుల కుటుంబం, ఆ చిన్నారిని చూసుకునేందుకు ముందుకువచ్చింది. వీరే కాకుండా ఇంకా ఎంతోమంది ఆ పాపను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు. చికిత్స అందిస్తోన్న ఓ వైద్యుడి భార్య ఆ శిశువుకు పాలు పట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.

# విపక్షాలకు చులకన

≫ న్నారు. దేశంలో మొత్తం 740 ఏకలవ్య మోడల్ స్కూళ్లు నిర్మిస్తామని, ఇప్పటికే 690 స్కూళ్లను మంజూరుచేసామన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే ఈస్కూళలో నియామకాలకోసం 38,500 మంది టీచర్లకు అనుమతులిచ్చిందని, దశలవారీగా మూడేళ్లలో నియామకాలు పూర్తిచేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో నిరుపేదలప్రయోజనాలపై ఆర్థిక మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో లోక్‌సభా పక్షనేత కాంగ్రెస్ ఎంపి ఆధిర్‌రంజన్‌చౌదరి నవ్వుతున్నారని అంటే పేదలపట్ల ఆయనకు బహుశా చులకన భావం ఉండవచ్చని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో పేదలకు అమలయ్యే పథకాల్లో అవకతవకలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎంఎన్‌రేగా స్కీం అమలులో అనేక ఫిర్యాదులు వచ్చాయని, రెండు ప్రగతినివేదికలను కూడా కోరినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. 2017నుంచి పరిహారం క్లెయిమ్‌లు కూడా రాలేదన్నారు. మేం నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అయితే ఒక నిర్దిష్టవిధానం అవసరమన్నారు. ఎరువులపై ఎక్సైజ్‌సుంకంపై మంత్రి వివరణ ఇస్తున్న సమయంలోనే విపక్ష సభ్యులు అడ్డుతగలి పెట్రోలుధరల పెరుగుదలపై వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. ఆమె సమాధానాలతో సంతృప్తిచెందని విపక్షసభ్యులు తీవ్రనిరసన తెలిపారు. పెట్రోలు డీజిల్‌పై వాట్ పెంచిన రాష్ట్రాల జాబితాను చదువుతూ ఈ రాష్ట్రాలు ఎందుకు తగ్గించడంలేదని ఎదురు ప్రశ్నలువేసారు. ఇక అవినీతిపై ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు స్పందించిన ఆర్థిక మంత్రి మీరు కాంగ్రెస్ ఎంపి కాబట్టి అవినీతిపై మాట్లాడే ముందు మీనోటిని డెట్టాల్‌తో శుభ్రంచేసుకోండని ఎద్దేవాచేసారు. అదేవిధంగా పిఎం ఆవాస్‌యోజన పథకంలో మొత్తంకేటాయింపులు 66శాతంపెరిగాయన్నారు. ముందస్తు పన్నువిధానాన్ని ఎంఎస్ఎంఇ, వృత్తినిపుణులకు పరిమితిని పెంచామన్నారు. వ్యవసాయ రంగ రుణపరపతిని కూడా 20 లక్షలకోట్లకు పెంచామని, సహకార చక్కెరమిల్లులకు పన్ను రాయితీలు ఇచ్చామన్నారు.



శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లో 'ఖేలో ఇండియా'లో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# కొత్త సచివాలయ డోమ్‌లు కూల్చేస్తాం

≫ అందుకు నిదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నుంచే 60 శాతం రెవెన్యూ వస్తోందని కానీ.. హైదరాబాద్ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కేంద్రం డబ్బులు ఇస్తోందని చెప్పుకొచ్చారు. సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రధాని అవాస్ యోచన కింద ఇండ్లను నిర్మిస్తోందని..కాని డబుల్ బెడ్రూం ఇండ్లను కడతామని కెసిఆర్..ఒక్క నియోజకవర్గంలోనైనా ఇండ్లు కట్టారా? అని ప్రశ్నించారు. ఫసల్ భీమా, ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నారనడం పచ్చి అబద్ధమన్నారు. రైతులు కరెంట్ అందక ఆందోళన చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సకాలంలో లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు.

**కేటిఆర్..దమ్ముంటే ఓల్డ్ సిటీలో మసీదులు కూల్చు..**

రాష్ట్రంలో రోడ్లకు అడ్డంగా ఉన్న ఆలయాలు, మసీదులు కూలుస్తామన్న మంత్రి కెటిఆర్..ముందు ఓల్డ్ సిటీలో అడ్డంగా ఉన్న మసీదులను కూల్చాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు. కూల్చివేతలు ఓల్డ్ సిటీ నుంచే ప్రారంభించాలని సూచించారు. టిఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని పేర్కొన్నారు. కానీ వేర్వేరు అన్నట్లుగా ఇరు పార్టీల నేతలు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేస్తే బిజెపి సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. తెలంగాణలో రజాకార్ల రాజ్యం పోయి..రామ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపిదే విజయమని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు సమస్యలు వినేవాళ్లు ఎవరూ లేరని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్‌ను గద్దె దించుతామని బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి నేతలపై నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. 10వ తారీఖు వచ్చినా ఉద్యోగులకు జీతాలు అందడం లేదని పేర్కొన్నారు.

# డిసిఎం - కారు ఢీ

≫ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో తుమ్మలూరు గేటు వద్ద వీరి కారును ఢీకొట్టింది. దీంతో విషయం తెలుసుకున్న మహేశ్వరం పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని కారులో ఇర్కుపోయిన క్షేతగాత్రులను సంఘటన స్థలంలో ఉన్న స్థానికులతో కలిసి బయటకు తీశారు. అనంతరం తీవ్ర గాయాలపాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని పూర్తి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. నలుగురు వ్యక్తులు ఒకే సారి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు చూపరుల కంట తడి పెట్టించాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:10/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 352346
2nd Prize Rs.7000/- 91912
3rd Prize Rs.3500/-
03813 04855 11491 28360 31337
36565 54675 55613 72850 90427
4th Prize Rs.200/-
2297 3052 3351 4156 5508 6002 6379
6615 8504 9810
5th Prize Rs.100/-
0820 3037 4671 5176 5332 5371 6457
6756 8810 9915
6th Prize Rs.50/-
0021 2085 3674 4815 6162 7811 8878
0146 2174 3900 4961 6367 7998 9037
0176 2316 3938 5022 6532 8127 9096
0186 2431 3980 5275 6684 8189 9195
0201 2514 4033 5358 6839 8345 9216
0453 2547 4168 5422 6856 8394 9343
0653 2745 4172 5461 6910 8425 9408
0728 2760 4191 5557 6950 8483 9454
0857 2814 4282 5615 7007 8550 9508
0966 3012 4305 5637 7226 8611 9703
1066 3280 4341 5726 7288 8677
1166 3296 4463 5757 7378 8679
1370 3551 4565 5867 7672 8728
1760 3602 4720 5929 7735 8730
1995 3624 4740 6117 7753 8771

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 866994
2nd Prize Rs.7000/- 76859
3rd Prize Rs.3500/-
07042 21377 21463 37927 39807
43365 47942 73522 81574 93230
4th Prize Rs.200/-
0323 1172 1234 1662 1966 4052 6404
6535 8610 9080
5th Prize Rs.100/-
0383 0736 0764 1502 2904 3641 4145
6749 7217 7532
6th Prize Rs.50/-
0022 1024 2638 4772 6177 7451 9200
0318 1104 2771 4793 6192 7757 9278
0329 1130 2853 4889 6229 7809 9299
0364 1176 3169 4938 6247 8050 9328
0418 1194 3346 4961 6315 8169 9445
0519 1233 3726 5018 6377 8191 9691
0599 1522 3760 5043 6441 8220 9763
0619 1768 4040 5139 6508 8253 9775
0671 1814 4102 5214 6512 8299 9854
0733 1998 4108 5292 6604 8314 9939
0809 2031 4149 5733 6788 8366
0865 2197 4325 5757 7029 8447
0934 2239 4384 5840 7059 8460
0963 2295 4540 6013 7302 8617
1016 2531 4736 6078 7436 8946

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:10/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 597862
2nd Prize Rs.7000/- 25422
3rd Prize Rs.3500/-
15355 17905 29312 37562 56307
84260 91203 93691 98134 99346
4th Prize Rs.200/-
0726 1036 2001 2035 2089 3411 4670
6736 7477 9600
5th Prize Rs.100/-
1361 2214 2597 5072 5769 5840 6985
7614 7910 9156
6th Prize Rs.50/-
0096 1436 2533 3602 5660 7372 8892
0141 1522 2540 4029 5770 7559 8993
0147 1548 2604 4086 6095 7637 9109
0319 1556 2726 4226 6414 7867 9379
0335 1695 2882 4277 6508 7917 9505
0350 1890 3046 4292 6514 8001 9714
0526 1894 3055 4673 6649 8016 9791
0739 2003 3157 4773 6659 8172 9815
0792 2151 3253 4830 6904 8202 9842
0818 2209 3275 4838 6994 8253 9957
1356 2230 3311 5117 7029 8309
1371 2272 3395 5239 7100 8338
1411 2285 3409 5269 7213 8374
1422 2442 3415 5287 7226 8579
1432 2479 3479 5641 7330 8807

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 739381
2nd Prize Rs.7000/- 47556
3rd Prize Rs.3500/-
04581 05619 06323 27041 29394
30469 45998 58585 65643 88791
4th Prize Rs.200/-
0152 0887 1341 1783 4482 5069 5070
5265 7525 7568
5th Prize Rs.100/-
5074 5336 5759 5882 6967 8482 8891
9354 9779 9977
6th Prize Rs.50/-
0072 1702 3474 4895 6750 8139 9246
0385 1883 3641 4912 6825 8206 9249
0480 1988 3670 5146 6946 8233 9255
0508 2119 3807 5175 7043 8307 9324
0572 2288 3976 5330 7091 8377 9349
0627 2532 4161 5337 7175 8437 9376
0707 2533 4240 5420 7275 8504 9444
0860 2546 4258 5630 7507 8557 9500
0874 2700 4278 5674 7514 8589 9614
0977 2855 4594 5751 7544 8690 9682
1003 2872 4637 6062 7592 8756
1019 3192 4725 6091 7734 8817
1040 3287 4797 6616 7778 9081
1061 3379 4808 6670 7874 9085
1673 3400 4847 6721 7932 9095

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:10/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 251327
2nd Prize Rs.7000/- 63171
3rd Prize Rs.3500/-
00004 07433 25633 37647 49061
56835 66441 71010 85229 92224
4th Prize Rs.200/-
0017 0646 4093 4751 7089 7172 8434
8651 9831 9905
5th Prize Rs.100/-
1896 3164 3554 5208 5245 5282 6295
6809 8046 9344
6th Prize Rs.50/-
0059 2058 3270 4291 5441 7373 8679
0413 2291 3347 4378 5561 7378 8746
0513 2403 3369 4401 5831 7386 8798
0630 2421 3397 4441 6074 7471 9037
0746 2481 3601 4562 6217 7484 9362
0778 2525 3638 4563 6541 7587 9413
0950 2541 3725 4586 6594 7644 9487
1061 2704 3755 4601 6635 7699 9769
1455 2856 3757 4914 6670 7749 9939
1470 2885 3771 5050 6820 7991 9960
1531 3006 3865 5054 6964 8071
1538 3054 3906 5121 7022 8440
1727 3059 4050 5147 7052 8526
2028 3084 4117 5249 7107 8533
2032 3105 4197 5386 7174 8669

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 624713
2nd Prize Rs.7000/- 13177
3rd Prize Rs.3500/-
04251 18506 25150 35586 40795
45754 49395 70477 88687 89910
4th Prize Rs.200/-
0305 0362 0425 0450 0688 0928 3016
3119 6207 7481
5th Prize Rs.100/-
1131 1456 2419 3978 4410 4582 4590
7900 9624 9737
6th Prize Rs.50/-
0000 1495 2957 5289 6721 7956 9114
0140 1497 3546 5291 6882 7966 9153
0158 1550 3572 5550 6894 7969 9191
0298 1557 3741 5711 6959 7986 9367
0454 1616 3814 5803 6993 8009 9399
0486 1778 3863 5861 7008 8166 9433
0718 1788 4027 5885 7030 8217 9613
0755 1905 4086 5959 7057 8484 9826
0855 1983 4236 6206 7202 8554 9856
0877 2325 4262 6297 7300 8568 9924
0953 2354 4427 6323 7501 8593
0995 2410 4619 6543 7537 8710
1109 2440 4642 6549 7821 8765
1362 2689 4692 6641 7910 9020
1480 2938 4833 6674 7944 9094

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:10/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 791291
2nd Prize Rs.7000/- 52279
3rd Prize Rs.3500/-
16915 26550 34304 44919 49648
51403 62699 70040 73430 80049
4th Prize Rs.200/-
0247 0314 1855 2930 3438 5736 7218
8934 9841 9845
5th Prize Rs.100/-
0164 1441 1792 1833 1916 2345 4080
5004 6661 7138
6th Prize Rs.50/-
0524 1757 3017 4876 6647 8215 9221
0579 1760 3179 5016 6927 8246 9375
0690 1873 3312 5027 6968 8248 9394
0726 1876 4129 5059 7047 8290 9402
0748 2180 4186 5131 7052 8364 9499
0955 2198 4356 5169 7159 8376 9621
0976 2342 4395 5323 7182 8532 9701
1070 2379 4413 5565 7207 8575 9758
1095 2492 4428 5951 7342 8855 9791
1150 2550 4507 5995 7489 8956 9895
1312 2621 4585 6042 7522 8958
1431 2894 4622 6253 7566 8978
1669 2923 4734 6294 7802 9085
1680 2978 4835 6295 7806 9090
1744 3010 4855 6496 7934 9149

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 948884
2nd Prize Rs.7000/- 62370
3rd Prize Rs.3500/-
03493 20220 21393 22690 49451
59803 68875 73687 77480 89205
4th Prize Rs.200/-
0570 1606 3640 4775 4979 5664 6736
7322 8545 9199
5th Prize Rs.100/-
0457 0931 1525 1688 2071 2977 4396
5757 7482 8421
6th Prize Rs.50/-
0157 1720 3773 5280 6607 7602 8925
0347 1777 3939 5292 6709 7655 9218
0480 1841 3989 5443 6710 7773 9318
0486 1943 4068 5480 6750 7802 9515
0526 2035 4140 5610 6770 8026 9530
0803 2251 4211 5647 6771 8086 9699
0862 2376 4275 5672 6894 8117 9767
0920 2433 4284 5716 6915 8167 9796
0924 2502 4468 5760 7068 8177 9854
1172 2901 4548 5955 7145 8180 9941
1432 3162 4636 5972 7205 8394
1467 3336 4666 6150 7434 8474
1504 3598 4874 6265 7529 8507
1615 3655 5201 6280 7558 8761
1684 3760 5249 6433 7589 8827

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:10/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 427334
2nd Prize Rs.7000/- 48649
3rd Prize Rs.3500/-
00626 07111 13182 29590 39940
46168 67863 77529 85223 88208
4th Prize Rs.200/-
1571 3004 3904 4398 4533 4597 4932
5789 7514 9655
5th Prize Rs.100/-
0479 3339 3949 4083 4177 6811 7326
8161 9128 9134
6th Prize Rs.50/-
0006 1092 2164 3768 4942 6858 9249
0070 1225 2435 3850 4952 6995 9308
0156 1266 2506 3867 5449 7081 9356
0284 1648 2589 3872 5688 7288 9442
0336 1652 2702 3930 5787 7484 9534
0352 1725 2725 4325 5872 7495 9640
0420 1738 2746 4394 5949 7711 9760
0537 1774 2801 4408 6083 7843 9768
0541 1795 2812 4451 6270 7890 9859
0618 1814 2857 4457 6337 8286 9907
0678 1892 3214 4523 6486 8311
0726 1922 3266 4546 6672 8349
0872 1997 3556 4812 6682 8593
0941 2133 3610 4859 6694 8671
1039 2156 3739 4910 6845 9112

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 536413
2nd Prize Rs.7000/- 67465
3rd Prize Rs.3500/-
04114 05439 15325 18784 26295
28910 45234 77030 93253 98653
4th Prize Rs.200/-
0855 4021 4178 4222 4750 5078 5630
8055 8783 9012
5th Prize Rs.100/-
0230 0770 3941 4464 5698 7291 7561
9093 9105 9152
6th Prize Rs.50/-
0080 1836 3305 5455 6676 7785 8773
0111 1990 3731 5463 6715 7871 9098
0121 1995 3735 5603 6803 7903 9119
0163 2057 3878 5641 6813 7909 9127
0194 2107 4265 5855 6824 7966 9167
0489 2170 4444 5882 6852 8017 9569
0730 2323 4642 5898 6933 8107 9775
0866 2398 4781 6014 7124 8263 9817
0896 2433 4784 6137 7225 8376 9858
0924 2492 5136 6185 7260 8382 9872
0989 2659 5258 6339 7315 8562
1070 2705 5276 6346 7334 8600
1491 2727 5319 6475 7350 8644
1713 3114 5390 6517 7452 8662
1755 3275 5410 6624 7536 8689

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:10/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 831828
2nd Prize Rs.7000/- 86819
3rd Prize Rs.3500/-
18496 29287 31236 42439 53248
53642 64706 75733 86339 97839
4th Prize Rs.200/-
0386 4452 4680 5077 5944 5950 6165
7649 8179 9090
5th Prize Rs.100/-
0635 1149 3960 4944 5343 7204 7269
7301 8081 9937
6th Prize Rs.50/-
0007 1951 3750 4927 6377 7674 9279
0031 1953 4032 5011 6387 7683 9319
0044 2114 4093 5058 6703 7883 9414
0079 2398 4101 5138 6998 7899 9435
0170 2405 4105 5437 7129 7963 9503
0203 2642 4183 5460 7153 8028 9508
0330 2910 4201 5555 7171 8093 9628
0362 2913 4268 5628 7323 8232 9675
0371 3295 4392 5664 7327 8261 9720
0981 3415 4500 5668 7348 8284 9809
1184 3600 4642 5734 7350 8557
1192 3653 4672 5932 7413 8757
1272 3654 4785 5991 7479 8781
1278 3713 4803 6114 7502 8907
1469 3729 4837 6300 7546 9032

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 139403
2nd Prize Rs.7000/- 63443
3rd Prize Rs.3500/-
17770 28564 39215 39983 41793
52700 63849 74450 85530 96331
4th Prize Rs.200/-
0730 1802 2168 2913 3265 3756 5240
5439 7939 9948
5th Prize Rs.100/-
0113 0182 0885 1466 3465 3797 6752
7912 8659 9084
6th Prize Rs.50/-
0025 1424 2925 4368 6002 7818 9427
0077 1428 2926 4413 6046 7826 9466
0103 1681 3056 4437 6215 7929 9497
0114 1732 3175 4600 6288 8113 9515
0198 1835 3218 4721 6485 8133 9563
0536 1967 3385 4757 6494 8366 9747
0702 2215 3440 4806 6516 8376 9778
0800 2307 3460 5079 6554 8677 9821
0840 2327 3467 5327 6655 8742 9923
0995 2391 3488 5507 6757 8917 9982
1069 2502 3617 5678 6862 9037
1196 2577 3666 5734 7045 9065
1213 2578 3885 5786 7104 9133
1279 2597 4187 5850 7679 9398
1309 2789 4252 5988 7814 9419

# పోడు పంపిణీకి రెడీ

≫ చేయొద్దని తెలిపారు. ఇదే సమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులను సహించబోమని, ఇకపై అటవీ ప్రాంతాల్లో ఒక్క చెట్టూ కొట్టనివ్వమని కెసిఆర్ పేర్కొన్నారు.

పోడుభూములపై ప్రతిసారి రాజకీయం చేయడం సరికాదని ముఖ్యమంత్రి సూచించారు. పోడు భూములు అనేవి హక్కు కాదు, దురాక్రమణ అని స్పష్టం చేశారు. విచక్షణా రహితంగా అడవులను నరికేయడం సరికాదన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. పోడు,అటవీ భూములు పలువురికి ఆట వస్తువులా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులపై దౌర్జన్యం జరగకుండా చూడాలని సూచించారు. కొందరు అగ్ర కులస్తులు గిరిజన యువతులను పెండ్లి చేసుకుంటున్నారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పలువురు ఉన్నత కులాలవారు అటవీ భూములను కబ్జా చేశారన్నారు. 10,20 ఎకరాల పోడు భూములు ఎవరికైనా ఉంటాయా అని ప్రశ్నించారు.

**గిరిజనుల హక్కులు కాపాడాల్సిందే..**

గిరిజనుల హక్కులు కాపాడాల్సిందేనని,అందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. పోడు భూముల దురాక్రమణ జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా,కనుమరుగు కావాలా అని ప్రశ్నించారు.నర్సాపూర్ అడవి ఎలా ఎడారైందో మనమంతా చూశామన్నారు. అడవుల పునరజ్జీవనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో 7.8శాతం గ్రీన్ కవర్ పెరిగిందని ప్రశంసలు వస్తున్నాయని చెప్పారు. పోడు భూముల విషయంలో తమకు స్పష్టత ఉందని, పోడు భూముల సర్వే పూర్తయిందని వెల్లడించారు. పోడు భూములు పంపిణీ చేశాక రైతుబంధు,విద్యుత్,సాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఇప్పుడు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని వెల్లడించారు. చెట్లు నరకబోమని సంతకాలు పెడితేనే భూములు పంచుతామని చెప్పారు. తీర్మానానికి ముందుకు రాని గ్రామాలకు పట్టాలిచ్చేది లేదన్నారు. భూమిలేని గిరిజన బిడ్డలకు గిరిజన బంధు ఇచ్చి సాయం చేస్తామన్నారు. భూముల పంపిణీ పూర్తయ్యాక అటవీ ప్రాంతాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని,పట్టాలను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

**సాయుధ దళాలతో పహారా**

గిరిజనులపై పోలీసులు,అటవీ అధికారులు దాడి చేయవద్దని సూచించారు. అదే సమయంలో అధికారులపైనా గిరిజనుల దాడులు సహించబోమని తెలిపారు. గుత్తికోయల గుండాగిరి మంచిది కాదని చెప్పారు. అడవిని నరికేసి భూములు ఇవ్వండని అడగడం సబబు కాదని వెల్లడించారు. ఇక నుంచి అటవీ ప్రాంతంలోని ఒక్క చెట్టును కూడా కొట్టినివ్వమని చెప్పారు.అడవుల నరికివేతకు ఎక్కడో చోట ఫుల్‌స్టాప్ పడాలన్నారు. గజం అటవీ భూమి కూడా ఆక్రమణకు గురికావొద్దని,అక్రమణను సర్కార్ సహించదని తెలిపారు. అటవీ సరిహద్దులు పెట్టి సాయుధ దళాలతో పహారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గిరిజనుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు. అడవులు రక్షణ అనేది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

# ప్రజాకోర్టులో ఉరితీయాలి

≫ ప్రజలకు ద్రోహం చేసి పక్క పార్టీకి వెళ్లటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో ఆమెను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలను మోసగించిన 12మంది ఎమ్మెల్యేల శవయాత్రలను కూడా నిర్వహించాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్‌పార్టీలు కుమ్మక్కు రాజకీయాలను అడుగడుగునా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2024 జనవరి 1న అధికారంలోకి రాష్ట్రంలో వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే ఉచిత విద్యుత్‌ను పటిష్టంగా అమలు చేస్తామని, విద్యుత్ కోతలను, ఎసిడి చార్జీలను ఎత్తివేస్తామన్నారు. రైతు రుణాలు మాఫీ చేస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని, ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీతో పాటు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామన్నారు. పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. సాగదారులందరికి పట్టాలు అందజేస్తామన్నారు. 4దశాబ్దాల పాటు ఏజన్సీ ప్రాంతంలో పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రామ్‌రెడ్డి కుటుంబానికి రాజకీయంగా గొప్ప గౌరవాన్ని ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, చరణ్‌రెడ్డిల సేవలను ఎన్నటికి మరువమని అన్నారు. రామ్‌రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండటంతో పాటు రాజకీయంగా గొప్ప గౌరవాన్ని అందించి దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి అంకితం చేస్తామన్నారు. ఈ సభలో జిల్లా కాంగ్రెష్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ మల్లు రవి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, డా॥ భూక్యా రామచంద్రనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా లచ్చతండా నుండి కొత్త లింగాల వరకు రేవంత్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్రకు శ్రేణులతో పాటు అభిమానులు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. రేవంత్ పొన్నెకల్లు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి విద్యుత్ సమస్యల పరిష్కారానికై గంటన్నర సేపు దర్నా నిర్వహించారు. గత కార్మికులు, మంచి కార్మికులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్‌కు కంచుకోట అయిన కామేపల్లి మండలంలో పార్టీ శ్రేణులు, అభిమానుల్లో ఉత్సాహం, ఉత్తేజం రెట్టింపు దశలో నెలకొంది.

# బంగారం జప్తు

**చెన్నై, ఫిబ్రవరి 10:** రామేశ్వరం వద్ద సముద్రంలో విసిరేసిన 17.74 కిలోల బంగారాన్ని భారత తీర రక్షణదళం (ఐసిజి), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10.5 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బంగారాన్ని శ్రీలంక నుంచి తమిళనాడుకు తరలిస్తుండగా అధికారులు జప్తు చేశారు.

## వారం - వర్జ్యం

**11-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
షష్ఠి తె.05-47; చిత్ర రా.10-22
శేష వర్జ్యం ఉ.07-32
తిరిగి వర్జ్యం తె.04-00 ల 05-36
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**వృషభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు బాధ్యతలధికం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. దేవాలయాలు సందర్శిస్తారు.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు పోటీ అధికం. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వ్యవసాయ భూమి కొనుగోలు.

**కన్య:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. శుభ వార్తలు వింటారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శుభ యోగం. ఆకస్మిక ధన లాభాలున్నాయి.

**ధనుస్సు:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వివాదాలు తీరుతాయి. అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**కుంభం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచనలు.

**మీనం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# గిరిజనులను అవమానించేలా సిఎం కెసిఆర్ వ్యాఖ్యలు

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పోడుభూముల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు గిరిజనులను అవమానించే విధంగా ఉన్నాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డా రు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అడవులు ఎవరి వల్ల నాశనం అయ్యాయని, ముఖ్యమంత్రి అనడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆమె



మండిపడ్డారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి బిఆర్ఎస్ నాయకులు, ముఖ్య మంత్రి కుటుంబం అటవి సంపదను రియల్టర్లకు అప్పగించి, ఇప్పుడు గిరిజనులపై నింద మోపడం సిగ్గు చేటన్నారు. పూట కోమాట మాట్లాడటం బిఆర్ఎస్ నాయకులకు అటవాటు అయిందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తప్పుడు హామిలు ఇస్తున్నారంటూ మండిపడ్డారు. పోడు భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నిలబెట్లుకోవాలని లేదంటూ వారి పార్టీని గిరజనులు త్వరలో బొందపెట్టడం ఖాయమన్నారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..

# నిందితులు చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులుగా వున్న ముగ్గురిని సిబిఐ అధికారులు భద్రత మధ్య కడప జైలు నుంచి నగరంలోని చంచల్‌గూడ జైలుకు శుక్రవారం నాడు తరలించారు. వై.ఎస్ వివేకా హత్య కేసును హైదరా బాద్ సిబిఐ విభాగం విచారిస్తుండడంతో పాటు ఇప్పటి వరకు ఎపిలో కొనసాగిన ఈ కేసు విచారణ కూడా ఇక్కడి సిబిఐ కోర్టుకు బదిలీ అవడం తెలిసిందే. ఈ కేసు విచారణ ఇటీవలే హైదరాబాద్‌లో మొదలవడం విదితమే. ఈ నేపథ్యంలో వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న శివశంకర్ రెడ్డి, ఉమాశంకర్ రెడ్డి, సునీల్ యాదవ్‌లు ప్రస్తుతం కడప జైల్లో వుండగా వీరిని సిబిఐ అధికారులు నాలుగు వాహనాల్లో రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి సిబిఐ కోర్టులో హాజరు పరి చారు. అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించాలని ఆదేశించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షల అనంతరం నేరుగా జైలుకు తరలించారు. దీని తరువాత ఈ కేసును మార్చి నెల 10వ తేదీకి వాయిదా పడింది. ఇదే సమయంలో ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ఎర్ర గంగిరెడ్డి, అప్రూవర్‌గా మారి బెయిలుపై వున్న దస్తగిరిని కూడా సిబిఐ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. వీరందరిని వచ్చే నెల పదో తేదీన విచారణకు రావాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## 20నుండి హైదరాబాద్ జూబ్లీహిల్స్ వెంకన్న బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 20వతేదీ నుండి 28వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు 19వతేదీ ఆదివారం రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 20వతేదీ సోమవారం ధ్వజారోహణం, 24న శుక్రవారం గరుడసేవ, 27న సోమవారం రథోత్సవం, 28న మంగళవారం చివరగా చక్రస్నానం జరుగుతాయి. మార్చి 1వతేదీ బుధవారం సాయంత్రం స్వామివారికి పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ వాహనసేవలు ప్రతిరోజూ ఆలయంలో ఉదయం 8గంటలనుండి 9వరకు, తిరిగి రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.

# ప్రత్యేక తరగతులకు వచ్చే టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

## 1,89,791 మందికి ఇవ్వనున్న ప్రభుత్వం

## రూ. 9.67 కోట్లు మంజూరు చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ఈ ఏడాది ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా స్పెషల్ క్లాసు లను నిర్వహించనున్నారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1 వరకు విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ క్లాసులను నిర్వహించనున్నారు. అయితే విద్యార్థులు ఉదయం వచ్చిన తరువాత సాయంత్రం వరకు ఉండాలంటే వారు ఆకలికి తట్టుకోలేరు కాబట్టి వారికి సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా పౌష్టికాహార స్నాక్స్‌ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4785 ప్రభుత్వ, జిల్లాపరిషత్, మోడల్ స్కూల్స్‌లో 10వ తరగతి చదువుతున్న 1,89,791 మంది విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అంశాలను పేర్కొంటూ పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాయంత్రం స్పెషల్ క్లాసులకు హాజరవుతున్న టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్నాక్స్‌ను అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని 33 జిల్లాల డీఈవోలను డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి విద్యార్థికి రోజుకు రూ. 15 చొప్పున కేటాయించారు. ప్రస్తుతం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న ఏజెన్సీల ద్వారానే ఈ స్నాక్స్‌ను కూడా అందించాలని ఆదేశించారు. ప్రత్యేక క్లాసులకు సంబంధించిన నిధులను డీఈవోలు.. సంబంధిత ఎస్ఎంసీలకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 4785 ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్‌లో కలిపి 10వ తరగతి చదువుతున్న 1,89,791 మందికి రోజుకు 15 రూపాయల చొప్పున రూ. 28,46,865 చొప్పున మొత్తం 34 రోజులకు కలిపి రూ. 9,67,93,410 ఖర్చు కానుం దని డైరక్టర్ శ్రీదేవసేన తెలిపారు. ఇందుకు సంబంధించిన నిధులను మంజూరు చేశామని వాటిని డీఈవోలు ఖర్చు చేయాలని ఆదేశించారు.

### హార్షం ప్రకటించిన టిఎస్ యుటిఎఫ్

10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కోసం విద్యా శాఖ రోజుకు ఒక్కో విద్యార్థికి రూ. 15 చొప్పున కేటాయించి, నిధులు విడుదల చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) స్వాగతిస్తున్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించాలని తమ సంఘం ప్రాతి నిధ్యం చేసిందని వారు గుర్తు చేశారు. ఆ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందుకు హార్షం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.

# రయ్.. రయ్.. రయ్

- సాగర తీరాన ఫార్ములా ఇ రేస్ షురూ
- తొలిరోజు ప్రాక్టీస్ చేసిన రేసర్లు
- ఒక్కసారిగా ట్రాక్‌పైకి వచ్చిన ప్రైవేట్ వాహనాలు
- గందరగోళానికి గుర్యైన నిర్వాహకులు
- ప్రాక్టీస్ రేస్‌లో సందడి చేసిన పలువురు సెలబ్రిటీలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ వాసుల తోపాటు దేశమంతా ఎప్పుడె ప్పుడా అని ఎదురుచూస్తున్న సమ యం రానేవచ్చింది. నగరం లోని సాగరతీరాన ఈరేస్ ప్రారం భమైంది. ఇప్పటికే విదేశాల్లో మాత్రమే జరిగిన ఈరేసింగ్ తొలిసారిగా భారత్‌లో అందులోని హైదరాబాద్‌లో జరుగు తుంది. ఈమేరకు శుక్రవారం మొదటివిడత ప్రాకీస్ సెషన్‌ను నిర్వహించారు. కాగా ఫార్ములా ఈప్రాక్టీస్ రేస్‌లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. రేసింగ్ ట్రాక్‌పైకి ఒక్కసారిగా సాధారణ వాహనాలు దూసుకురావడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో ప్రాక్టీస్ రేస్ ఆలస్యంగా జరిగింది. సాయంత్రం 4.30 గంటలకు రేస్ జరగాల్సి ఉండగా.. ఇంతలోనే ఒక్కసారిగా సాధారణ వాహనాలు ట్రాక్‌పైకి దూసుకొచ్చాయి. ఊహించని ఘటనతో అప్రమత్తమైన నిర్వాహకులు రేస్‌ను 45 నిమిషాలపాటు నిలుపుదల చేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా వల్లే ఇలా జరిగినట్లు గుర్తించారు. ట్రాక్‌మొత్తం కలియతిరిగి తనిఖీ నిర్వహించి వాహనాలు ఏమీ లేవని నిర్ధారించుకున్నాక రేస్‌ను ప్రారంభించారు. శనివారం ఉదయం 8.10గంటలకు రెండో ప్రాక్టీస్‌రేస్ జరగనుంది.

### ప్రాక్టీస్ ఇ రేస్‌లో ప్రమాదం ..

హుస్సేన్‌సాగర్ తీరాన జరుగుతున్న ఫార్ములా ప్రాక్టీస్ ఈరేస్‌లో శుక్రవారం ప్రమాదం చోటు చేసుకుంది. టర్నింగ్ పాయింట్ వద్ద ఓవెహికల్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో నిర్వాహకులు రేసును కొద్దిసేపు నిలిపివేశారు. ఆతర్వాత యథావిధిగా ప్రాక్టీస్ రేసు జరిగింది. మొత్తం 11జట్ల నుంచి 22మంది డ్రైవర్లు ఈ ప్రీరేస్‌లో పాల్గొన్నారు. శుక్ర వారం నిర్వహించిన ప్రాక్టీస్‌రేస్‌తో రేసర్లకు ట్రాక్‌పై అవగాహన వచ్చింది. 18మలుపులతో కూడిన ఈట్రాక్‌పై ఎలా స్పందిస్తుంది.. కార్లను ఎలా అదుపుచేసుకోవాలి. ఎక్కడ వేగం పెంచాలి ..వంటి విషయాలపై వారికి స్పష్టమైన అవగాహన కలిగేందుకు ఈప్రీ రేసును నిర్వహించారు.

### ఇ రేస్‌లో సెలబ్రిటీల సందడి..

హుస్సేన్‌సాగర్ తీరాన ప్రారం భమైన ఫార్ములా ప్రాక్టీస్‌రేస్‌ను చూడటానికి శుక్రవారం పలువురు సెలబ్రిటీలు, వారి కుటుంబసభ్యులు వచ్చారు. మహేశ్ బాబు భార్య నమ్రతా శిరోద్కర్, నారా లోకేష్ భార్య బ్రాహ్మణి, జూనియర్ ఎన్టీఆర్ భార్య లక్ష్మీప్రణతి, బ్యాడ్మింటన్ స్టార్ పివి సింధు సందడి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నమ్రత ఫార్ములా రేసింగ్ హైదరాబాద్‌లో జరగడం ఆనందంగా ఉందన్నారు.



ప్రమాదానికి గురైన కారు

# డిసిఎం, కారు ఢీ.. నలుగురు దుర్మరణం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గేటు సమీపంలో డీసీఎం-కారు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటనలో నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పోతేపల్లికి చెందిన బైకాని యాదయ్య (34), కేశవులు (35), ముత్త శ్రీనివాసులు (30), లింగారెడ్డిపల్లికి చెందిన రామస్వామి (32)లు మృతి చెందారు. మృతులు హైదరాబాద్‌లోని ఓ శుభకార్యంలో వంటలు చేసి తిరుగుప్రయాణంలో వస్తుండగా ఈ సంఘటన జరిగింది. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.



# 'కౌ హగ్ డే' పిలుపు ఉపసంహారణ

## కేంద్ర జంతు సంరక్షణ బోర్డు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 :** ప్రపంచ ప్రేమికుల దినోత్సవమైన ఫిబ్రవరి 14ను 'కౌ హగ్ డే'గా జరుపుకోవాలన్న పిలుపును ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర పశుసంవర్ధకశాఖలోని యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తమ పిలుపును వెనక్కి తీసుకుంటున్నామని భారత జంతు సంరక్షణ బోర్డు కార్యదర్శి ఎస్‌కె దత్తా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోని గోవులను ప్రేమించేవారు ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలంటూ ఇచ్చిన పిలుపు చర్చనీయాంశమైంది. పాశ్చాత్య సంస్కృతి పెరిగిపోతుండటంతో మన పురాతన సంప్రదాయాలు అంతరించి పోతున్నాయని చెబుతూ ఫిబ్రవరి 14న గోవులను ఆలింగనం చేసుకోవాలంటూ జంతు సంరక్షణ బోర్డు ఇటీవల తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలంటూ జంతు సంరక్షణ బోర్డు ఇచ్చిన పిలుపుపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. 'కౌ హగ్ డే' పిలుపు హాస్యాస్పదమని శివసేన(ఉద్ధవ్ వర్గం) విమర్శించింది. ప్రధాని మోడీకి గౌతమ్ అదానీ ఓ పవిత్ర గోవు అంటూ ఎద్దేవా చేసింది. దేశంలోని సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి పిలుపులు ఇస్తున్నారని టిఎంసి ఎంపి శాంతన్ సేన్ విమర్శించారు. 'కౌ హగ్ డే' జరుపు కోవాలనడం హాస్యా స్పదం, దేశానికి సిగ్గు చేటని సిపిఐ(ఎం) నేత కరీమ్ వ్యాఖ్యానించారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII
నాగర్‌కర్నూల్ జిల్లా గజిట్
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

G2/717/2022 తేది: 20.01.2023.
గజిట్ నం.4/2023

నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలోని రాకొండ గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4 ఎల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.17 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4ఎల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.17 గుం॥ భూమి డిస్ట్రిబ్యూటరి-17 ఎల్ సబ్ మైనర్-1 యొక్క మైనర్ 4ఎల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

గ్రామము : రాకొండ మండలం : తెల్కపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./ సబ్ డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ ఆయకట్/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 78 | పట్టా | మెట్ట | 0.17 | మన్నె లక్ష్మమ్మ భర్త: పుల్లయ్య (0.06) మన్నె బక్కయ్య తండ్రి:రాములు (0.11) | VB | 79 | VB | 77 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.17 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.NO:1211/LA/PP/Advt/Pub/2022-23


# శివయ్య పండుగకు రండి

## అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## ఎపి ముఖ్యమంత్రికి ఎంఎల్‌ఏ, చైర్మన్ వినతులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఒక్కసారి రావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి, శ్రీకాళహ స్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థిం చారు.శుక్రవారం తాడేపల్లిగూడెంలోని ముఖ్యమంత్రి నివాసంలో కలసి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందించి శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు రావాలని కోరారు.ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధ నరెడ్డి సారధ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రస న్నవదనంతో శివయ్య ప్రసాదాలను స్వీకరించారు. ఆయనకు దేవస్థానం వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

**శివం టు శివం రోడ్డుకు నిధులివ్వండి: ఎంఎల్‌ఏ:** శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధితో పాటు ఇక్కడకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పనులకు సంబంధించి నిబంధనల ఉచ్చు బిగించుకకుంటుందని పుణ్యక్షేత్రంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా అధికారుల సహాకారం అందించాలని సూచించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.ఈ నేపథ్యంలో ఆలయం వద్ద నుంచి స్వర్ణముః ఒడ్డునే బైపాస్ వరకు సుమారు నాలుగు కిలో మీటర్ల మేరకు శివం టు శివం రోడ్డును రూ.34కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని అయితే నిధుల కొరత ఉందని ముఖ్యమంత్రి దయదలచాలని కోరారు.స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడే ఉన్న వ్యక్తిగత సహాయకులకు ఆదేశాలిస్తూ పనిపూర్తి చేయటానికి తగిన చర్యలుతీసుకోవాలనిఆదేశించినట్లు ఎంఎల్‌ఏ వివరించారు.



ముఖ్యమంత్రికి శివరాత్రి ఆహ్వాన పత్రికలను అందిస్తున్న ఎంఎల్‌ఏ, చైర్మెన్,ఇఓ

**మాస్టర్ ప్లాన్ మందగమనం: చైర్మెన్:** ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విన్న వించుకుంటూ మీ సహాకారంతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవ, సూచనలతో పురాతనమైన ఆలయాల జీర్ణోద్ధారణ చేపట్టామని 14 ఆలయాలకు కుంబాభిషేకాలు చేపట్టామని వివరించారు. అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి పనులు ముందుకు సాగటంలేదని పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీచేయాలని అభ్యర్థించగా ముఖ్యమంత్రి వెంటనే వ్యకి ్తగత సహాయకులను పిలిచి సదరు పనికూడా వెంటనే చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని అడ్డంకులను తొలగింపుకు ఆదేశాలు జారీ చేయాలని సిఎం ఆదేశించారు. వారితో పాటు దేవస్థానం పౌరోహితులు అర్ధగిరి శర్మ, వైసిపి నాయకులు నరసింహులు(నంద)మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

# వారంరోజుల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు

## 13న ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల, ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు కూడా కోరిన రోజు, సాఫీగా సంతృప్తికరంగా దర్శించుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానం 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లువిడుదల చేస్తుంది. ఈ నెల 22వతేదీ నుంచి 28వరకు వారంరోజులకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు విడుదల చేయనున్నారు.ఈ టిక్కెట్లు రోజువారీగా 25వేల వరకు జారీ చేస్తారు. ఈనెల 22వతేదీ నుంచి ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయించడంతో వారంరోజులు టిక్కెట్లను గతనెలలో విడుదల చేయలేదు. ప్రస్తుతం ఈ ఆగమోక్త కార్యక్రమం వాయిదాపడటంతో వారంరోజుల దర్శనాలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లను తాజాగా విడుదల చేస్తోంది. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను 13వతేదీ సోమవారం ఉదయం 9గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండటంతో మరింతమంది భక్తులు బుక్‌చేసుకుని వెంకన్న దర్శనానికి రావడానికి సులభమైంది.

# ఏప్రిల్ 12 నుంచి సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు


- 20 వరకు కొనసాగింపు.. 21న ఫలితాల వెల్లడి
- షెడ్యూల్ జారీ చేసిన పాఠశాల విద్యా శాఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 12 నుంచి సమ్మేటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఏ)-2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 20 వరకు పరీక్షలు కొనసాగుతాయి.21న ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎస్‌సీఈఆర్‌టీ ప్రాతిపాదించగా.. పాఠశాల విద్య డైరక్టర్ ఆమోదించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను కొనసాగిస్తారు. 6, 7 తరగతుల వారికి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలుంటాయి. ఇక 9వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ-1 పరీక్షలను 11 పేపర్లకు నిర్వహించగా.. ఇప్పుడు ఎస్ఏ-2 పరీక్షలను మాత్రం 6 పేపర్లకు నిర్వహిస్తున్నారు.

9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. 13వ తేదిన నిర్వహించే పరీక్షలో ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఫిజికల్ సైన్స్ పరీక్షను.. 11.20 గంటల నుంచి 12.50 వరకు బయాలాజికల్ పరీక్షను నిర్వహిస్తారు. ఏప్రిల్ 12 నుంచి 20 వరకు ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. 21న పరీక్షల ఫలితాలను విద్యార్థులకు వెల్లడిస్తారు. ఏప్రిల్ 24న పేరెంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి వారి పిల్లల యొక్క ఫలితాలపై చర్చించి వారితో సంతకాలను స్వీకరిస్తారు.

# అన్నింటా పూర్తిగా విఫలమైన మోడీ

- కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిందే
- చెన్నై సదస్సులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** హామీలు అమలు చేయడంలో విఫలమై, భారతదేశం పేరు అంతర్జాతీయ స్థాయిలో మసకబారేందుకు కారణమైన బిజెపి 2024లో గెలిచే అవకాశాలు ఏమాత్రం లేవని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. శుక్రవారం చెన్నైలో ఒక ప్రముఖ ఆంగ్ల పత్రిక నిర్వహించిన 2024 ఎన్నికలు- ఎవరు విజయం సాధిస్తారు' అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. పారదర్శకత, నిబద్ధతతో అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ, రెండు సార్లు అధికారంలో ఉండి చెప్పన వాటిని పాటించలేదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కావున మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి కొత్తవారికి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత పదేళ్లలో ప్రధానిగా మోదీ ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారి దేశ వ్యాప్తంగా భావ సారూప్యత ఉన్న ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆమె తెలిపారు. 2014లో 11 కోట్ల 47లక్షల మందికి సిఎం కిసాన్ పథకం ఇస్తామని ప్రారంభించి ఈ ఏడాది కేవలం రూ.3కోట్ల 80లక్షల రైతులకు మాత్రమే ఇచ్చారని, కానీ ఈ ఏడాది కూడా 11 కోట్ల మంది రైతులకు పథకం అమలు చేసామని ప్రధాని మోడీ పార్లమెంట్‌లో అబద్దాలు చెప్పారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్‌లోనే 50వేలకు పైగా రైతులను కేంద్ర కిసాన్ పథకం నుంచి తొలగించారన్నారు. దేశ వ్యాప్తంగా 8 కోట్ల కుటుంబాలు త్రాగునీరు ఇస్తున్నామని చెప్పిన మోడీ,రాజ్యసభలో మాత్రం 11 కోట్ల కుటుంబాలక ఇస్తున్నామని అసత్యాలు చెప్పారన్నారు. పార్లమెంట్‌లో గంటన్నరసేపు మాట్లాడిన ప్రధాని మోడీ, ఆదానీ కుంభకోణంపై ఎందుకు మాట్లాడలేదని ఆమె ప్రశ్నించారు. బిజెపి పార్టీ,బిజెపి ప్రభుత్వం ఎలాంటి అవినీతికి,అక్రమాలకు పాల్పడకపోతే, అదానీ కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎందుకు వేయడం లేదని, అక్రమాలకు పాల్పడ్డ కంపెనీని ఎందుకు రక్షిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారుల సంఖ్యను పెంచుతుంటే బిజెపి ప్రభుత్వం మాత్రం తగ్గిస్తుందన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీ అసత్యాలను చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. యువత ప్రధాని మోదీ ప్రసంగాన్ని విని ఎన్ని అబద్దాలు ఉన్నాయో చూడాలని కవిత కోరారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం, ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ప్రధాని మోడీ కోరిన మేరకు తనతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంపీలు, ఐదుగురు మంత్రులు,పలువురు ఎమ్మెల్యేల ఇండ్లకు సిబిఐ,ఈడీ వచ్చాయన్నారు. తాను ఏ తప్పు చేయలేదని మెజారిటీ ప్రతిపక్ష నాయకులు సైతం ఎలాంటి తప్పు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాల్లో మోడీ వచ్చే ముందు సిబిఐ,ఈడీ వస్తాయని ఆమె ఎద్దేవా చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ అసత్యాలను ప్రధాని మోడీ వైఫల్యాలను ఎత్తి చూపుతూ చేసిన ప్రసంగానికి, సభకు హాజరైన సభ్యులు హర్ష ద్వానాలతో అభినందించారు.

వార్త

నువ్వు చూసినదాంట్లో సగం నమ్ము, విన్న దానిని దేనినీ నమ్మవద్దు.


-లా ఎస్ట్రేంజ్

-దీనా ములాక్ క్రాక్

# 'అదృశ్యా'లకు అంతం లేదా?


దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసులు పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం మరోకారణంగా చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని వివిధ హైకోర్టులు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇలా ఎన్నో కేసుల్లో న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైనా ఫలితం ఉంటుందనే విశ్వాసం రానురాను పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఏమీ జరగదని నమ్మకం మరొకపక్క పెరుగుతున్నది. అదృశ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు దేశంలో లక్షలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో లేక ఇతర కారణాలతోనో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతి చెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమర వేసుకుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం.ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో?తిరిగివస్తారా? రారా?తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవిస్తున్న మానసిక వేదన క్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా చిన్నారులు పెద్దసంఖ్యలో మిస్ అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.2020లో దేశవ్యాప్తంగా లక్షమందికిపైగా చిన్నారులు తప్పిపోయారు. తెలంగాణ రాష్ట్రం 3వేల 775 మంది,ఆంధ్రప్రదేశ్‌లో 3వేల294 మంది తప్పిపోయినట్లు ఎన్‌సిఆర్‌డీ గణాంకాలు వెల్లడి స్తున్నాయి. చిన్నారులు తప్పిపోవడానికి అనేక కారణా లున్నాయి. క్లిష్టమైన కుటుంబ పరిస్థితుల్లో ఇల్లువిడిచి వెళ్లేవారు కొందరు అయితే అక్రమ రవాణాదారుల ప్రభావం కొంత, బాల కార్మికుల అపహరణలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక కుటుంబ పెద్దలు కూడా అదృశ్యమవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.దశాబ్దాలు దాటిపోతున్న ఆచూకీ దొరకక పోతున్నది. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు.కన్పించిన ప్రతిస్వామికి మొక్కు తున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని ఆశ్రయిస్తున్నారు. ఆబాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు.ఇందుకు ఎంతోడబ్బు ఖర్చు చేస్తున్నారు. ఎన్నో అదృశ్యాలు పోలీసుల దృష్టికి కూడా రావడం లేదు.వచ్చిన కేసుల్లోకూడా పోలీసులు పెద్దగాశ్రద్ధ తీసుకోలేకపోతున్నారు. వారికి ఉన్న పనుల ఒత్తిడి, ప్రాధాన్యత దృష్ట్యా వీటిపైదృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసువిభాగానికి నేరాలతో పాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి విఐపి భద్రత లాంటికార్యక్రమాలు పెరగడంతో ఇటువైపు దృష్టి పెట్టలేక పోతున్నారు. ఎవరైనా విఐపిలో,వారి కుటుంబ సభ్యులో అదృశ్యమైతే కొద్దిగా శ్రద్ధచూపి దర్యాప్తు చేస్తున్నట్లు కన్పించినా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.వెంకటస్వామి మనువడు వికాస్ చాలా ఏళ్ల క్రితం అదృశ్యమైన కేసులో పోలీసులు శక్తి వంచన లేకుండా కృషిచేసినా ఫలితం లేకుండాపోయింది. తర్వాత ఆ కేసును సిబిఐకి అప్పగించినా ప్రయోజనం కలగలేదు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి అదృశ్యమైపోయారు. ఆయన కుటుంబ సభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకీ లేదు. అంతకు ముందు కరీంనగర్‌జిల్లాలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆయన కుమారుడితోసహా కన్పించకుండా పోయాడు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతం.బతికిఉన్నాడో లేదో చెప్పలేరు. అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన వారసత్వహక్కుల ధృవీకరణ పత్రంరాదు.పింఛన్‌లాంటి అవకాశాలు అంత సులభం కాదు.చట్టప్రకారం ఏడు సంవత్సరాలు ఎదురు చూడా ల్సిందే. ఏడేళ్ల తర్వాత ఆచూకీ దొరక్కపోతే అప్పుడు మరణించినట్లుగా భావించి పింఛన్, ఇతర సౌకర్యాలను ఆ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తుంది. మాయమాట లతో నమ్మించి, మోసంచేసి తీసుకు వెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చుననే నమ్మకం రోజురోజుకు నేరస్తుల్లో పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరనమోదు అవుతుంది. దొరకకుండా చేయ గలిగితే ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసులకే పరిమితమై ఎఫ్ఐఆర్ మాత్రమే ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధ చూపాలి. చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికొక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా పాలకులపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మనల్ని గురించిన మన అభిప్రాయాలకన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రోష్ ఫోకాల్డ్

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

**ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం.ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏదిఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజాస్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు.**

దామెర్ల సాయిబాబ

పేదరికం, వ్యాధులు వస్తుంటాయి,పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం వస్తే పోవు. అలాగే కాలం,పరువు పోతేరావు. ఇక పాపం,పుణ్యం నీడలా వెంటాడుతూనే ఉంటాయని పెద్దలంటారు. ఇలాంటివి ఎన్నో దృష్టిలో పెట్టుకొని ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక,క్రమశిక్షణే కాదు వేషభాషల పట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతి నిత్యం వేయికళ్ల గమనిస్తూనే ఉంటాయనే జంకు,భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లోకి ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి,ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించి ప్రవర్తనపట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు.గ్రామ సర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా సమితి అధ్యక్షులుగా (మండల అధ్యక్షుడు), శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. నేరారోపణలు ఎదుర్కొంటున్న వేలాది మంది ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజాప్రతినిధుల్లో నలభైశాతం మందికిపైగా వివిధ రకాల కేసులను ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ వెల్లడించాయి. అందులో ఇరవైశాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నట్లు ఆ నివేదిక బయటపెట్టింది. గత రెండుమూడు దశాబ్దాలుగా పరిశీలించినా రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుందనేదానికి అధికారిక గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. సమాజంలో వస్తున్న మార్పులు కూడా ఇందుకు దోహదపడుతున్నాయి. గతంలో తమ ప్రాంత అభివృద్ధికి ఏంచేశారు? మళ్లీ ఓటు వేస్తే ఏంచేస్తారని అడిగే ప్రజలు ఇప్పుడు మాకేమిస్తారు? ఆ పార్టీవారు ఇంత ఇచ్చారు అంటూ పోటీ పడుతున్న అన్ని పార్టీల అభ్యర్థులను బహిరంగంగానే డిమాండ్ చేసి డబ్బులు తీసుకొనే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఓటర్లందరూ అలా వ్యవహరిస్తున్నారని చెప్పడంలేదు కానీ అధికశాతం ఆ బాటలో పయనిస్తున్నారని చెప్పొచ్చు. అందుకే రాజకీయాల్లో డబ్బుప్రాముఖ్యత బాగా పెరిగి వ్యాపారంగా రూపాంతరం చెందింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గతచరిత్ర లాంటివి పక్కనపెట్టి ఎంత ఖర్చు పెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నా తమ పార్టీ అభ్యర్థులను ఏమిచేసి అయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకునే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలిస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులు కూడా చేస్తున్నారు.రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలడం సాధ్యంకాదనే విషయం అందరికీ తెలుసు. రాజకీయ పార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగుచేసుకుంటున్నాయి. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బును వెదజల్లుతున్నాయి. చట్టంలోని లొసుగులను అడ్డంపెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పాల్పడుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిందికాదు. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో నల్లధనాన్ని మార్చుకునేందుకు కాగితాల మీదనే ఉద్భవించాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. గ్రామ స్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ ఒకటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింపచేసే పరిస్థితులు దాపురించాయి.అయితే వీటిని నియంత్రించేందుకు ఏనాటి నుంచో చట్టాలు ఉన్నాయి.మరెన్నో నిబంధనలు ఉన్నాయి.వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీలవ్యయంపై గరిష్టపరిమితి లేకపోయినా అభ్యర్థుల ఖర్చులో మాత్రం ఎన్నికల సంఘం కొన్ని స్పష్టమైన నిబంధనలు విధించింది.భారతదేశంలో లోక్‌సభ నియోజకవర్గాలకు, శాసన సభలకు పోటీపడుతున్న అభ్యర్థులకు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో పటిష్టమైన చట్టం ఉంది. ఇది ఎంతవరకు అమలవుతుందో అందరికి తెలుసు. కొన్నిరాష్ట్రాల్లో డబ్బులు, చీరలు, ముక్కుపుడకలు ఒక్కటేమిటి ఏమి ఇస్తే వారు తమకు ఓటువేస్తారనే

ఒక్క మాట

విషయంలో సర్వేలు చేయించి, తర్జనభర్జనలు చేసి ముందుగా నిల్వ చేసుకుంటున్నారు. ఇలాంటివి ప్రతి సాధారణ ఎన్నికల్లో పెద్దఎత్తున పోలీసులకు పట్టుబడుతున్నాయి.ఇవి కేవలం సమాచారం ద్వారానో, లేక ఆకస్మిక తనిఖీల్లోనూ అందులోనూ ప్రత్యర్థి పార్టీలకు సంబంధించినవి మాత్రమే పట్టుబడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీలజోలికి అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితులు కూడా లేవు. పట్టుబడుతున్నవి ఒక్కశాతం కూడా ఉండకపోవచ్చు. మొన్న తెలంగాణలో మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి ఐదారువందల కోట్లు ఖర్చుపెట్టి ఉండవచ్చునని అంచనా. లోక్‌సభ స్థానాలకు వందల కోట్లు ఖర్చు అవుతున్నాయి.ఎన్నికల సంస్కరణలకోసం ఏర్పాటుచేసిన కమిటీల ప్రతిపాదనలు కూడా పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. 1990లో ఏర్పాటు చేసిన గోస్వామి కమిటీ, 1993లో ఓరా కమిటీ,1998లో ఇంద్రజిత్‌గుప్తా లాంటి కమిటీలు ఎన్నో అధ్యయనం చేసి నివేదికలు ఇచ్చాయి. 1999 నాటి న్యాయకమిషన్ రాజ్యాంగ పనితీరును అధ్యయనం చేసినా 2001నాటికి జాతీయ కమిషన్,2004నాటి ఎన్నికల కమిషన్,2008 నాటి పరిపాలనా కమిషన్ అంటూ అనేక కమిటీలు, కమిషన్‌లు నేరరాజకీయాలను కట్టడి చేయడానికి అనేక మార్గాలు చూపాయి. 2015 మార్చిలో న్యాయకమిషన్ ఇచ్చిన 255వ నివేదికలోని డబ్బు నేరగాళ్ల ప్రభావాన్ని అరికట్టేందుకు అనేక మార్గాలను, పరిష్కారాలను చూపించారు. కానీ ఆ సూచనలు కానీ సిఫార్సులు కానీ అమలుకు నోచుకోలేదు.ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం నేరచరితులను రాజకీయాలకు దూరంగా ఉంచాలనే డిమాండ్‌కు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదముద్రవేస్తున్నాయి. 1960దశకంలో నేరచరితులు పక్కన కూర్చోడానికి భయపడుతూ ప్రజలు ఏమనుకుంటారని జంకేవారు. కాలంతోపాటు పరిస్థితులకు అనుగుణంగా ఇవి కూడా మారిపోయాయి. నేరచరితులు నేరుగా రాజకీయాల్లోనే చేరుతున్నారు. అధికారాలను అనుభవిస్తున్నారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయి. కొన్ని స్వచ్ఛందసంస్థలు నేరచరితుల పేర్లను బయటకూడా పెట్టాయి. అయితే వారికి ఆయా పార్టీలు టిక్కెట్లు ఇవ్వలేకుండా ఉండలేకపోయాయి.ఈ విషయంలో గతంలో ఆనాటిముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్ ఎన్నికల సభల పాల్గొంటూ నేరచరితులకు, సారా రాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమ పార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆ తర్వాత ఆదిలాబాద్‌జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో 'మీరు సారా రాజులకు, నేరచరితులకు ఎందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ఎన్టీఆర్‌నే సూటిగా ప్రశ్నించాడు. ఏమి చేయమంటావ్ బ్రదర్ వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితోనే కొట్టాలని లకీమని సమాధానం ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులో లేదోకానీ తమ పార్టీతరపున అక్కడ పోటీ చేసే వారు దుష్టులు అనేది తేల్చేశారు. ఇది ఆయన పక్కన వేదికపై కూర్చున్న కొందరికి చాలాఇబ్బంది కలిగించింది. కానీఇదివాస్తవం. ఇలా ఒకరిని చూసి ఒకరు నేరచరితులను రంగంలోకి దించుతున్నారు.మరోపక్క నేరచరితుల నినాదం కేవలం తమప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుందే తప్ప రాజకీయాల్లో వారిని రానీయకుండా నిలువరించలేకపోతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా అంతసమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నది. రాజకీయ ఒత్తిడికి లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆనాటి ఎన్నికల కమిషనర్ టి.ఎన్ శేషన్ చేతల్లో చేసి చూపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఇదే అధికారులు ఆనాడు ఏమాత్రం వెనుకంజవేయలేదు. కానీ ఆ తర్వాత ఎందుకోఏమోకానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత తగ్గిపోయింది. ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా, అమలులోనే ఉంది అసలు విషయం. ఒక కానిస్టేబుల్ పోస్టుకు అన్ని అర్హతలు సాధించినా కేవలం ఒక్క క్రిమినల్ కేసు పెండింగ్ ఉంటే ఆ అభ్యర్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి అనర్హుడని ప్రకటించే భారతావనిలో హత్యానేరాలు, అత్యాచారాలు, కోట్లాది రూపాయలు ప్రజాసొమ్మును భోంచేశారనే తీవ్ర ఆరోపణలతో కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా శాసన నిర్మాణాల్లోనూ, పరిపాలనలో భాగస్వాములు కావడం దురదృష్టకరం. ఏది ఏమైనా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ప్రజా స్వామ్య ఉనికికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. బడితగలవాడిదే బర్రె అన్నట్లుగా పరిస్థితి తయారవుతున్నది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం క్షేమంకాదు. ●

# ఉన్నత విద్యలో మహిళా చైతన్యం

ఎం. చిరంజీవి

ఒకప్పుడు మహిళలను పాఠశాలకు, కళాశాలకు పంపాలంటే భయపడేవారు. ఇంటి నుండి గడప కూడా దాటనిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు పాఠశాలలకు, కళాశాలకు పంపిస్తూ, వారి ఉన్నత భవితవ్యం కోసం పాటుపడుతున్నారు తల్లిదండ్రులు. తన కూతురు ఉన్నత విద్యను అభ్యసిస్తేచాలు మానసికంగా ఎంతోఎదుగుతుందని అనుకుంటున్నారు. అందుకే మహిళలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో అడ్మిషన్లు తీసుకొని మరీ, చదివించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.సమైక్య రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యతకొరవడింది. రాష్ట్రంలో మహిళా ప్రాధాన్యత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది తెలంగాణ రాష్ట్రప్రభుత్వం.అందులో ఉన్నత విద్యకోసం అనేక పాఠశాలలో కళాశాలలో అధికసంఖ్యలో మహిళలే అడ్మిషన్ పొంది, మంచి మార్కులతో విజయాలు నమోదు చేస్తున్నారు. అమ్మాయిలకు ఉన్నత విద్య, దాని ద్వారా లభించే ప్రయోజనాలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలి. దీనికి ఉపాధ్యాయులు కీలకంగా వ్యవహరించాలి. గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రుల్లో నిరక్షరాస్యులసంఖ్య ఎక్కువ.ఆడపిల్లలకు అంత చదువులు ఎందుకు. ఎంత చదివినా పెళ్లి చేసి పంపడమే కదా అనే అభిప్రాయం నేటికీ కొంతమందిలో ఉంది. ఇలాంటి అభిప్రాయం పోగొట్టాలి. ఆడపిల్లలకు విద్యతో లభించే ప్రయోజనాలు తెలియచేయాలి. ప్రస్తుతం పలు రంగాల్లో ఉన్నతస్థానాల్లో రాణిస్తున్న మహిళల్లో చాలా మంది మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే. వీరినే స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందడుగు వేయాలి. రాష్ట్రంలో ఉన్నతవిద్య అడ్మిషన్లలో మహిళలే పొందారు. డిగ్రీ, పిజి వంటి వృత్తివిద్యాకోర్సుల్లో 2019-20విద్యాసంవత్సరానికి పిజి కోర్సుల్లో 81,042 మంది పురుషులు, 1,03,478 మంది మహిళలు ప్రవేశాలుపొందారు.డిగ్రీకోర్సుల్లో 5,19,501 మంది పురుషులు, 5,59,280 మంది మహిళలు. సర్టిఫికెట్ కోర్సుల్లో 923 మంది పురుషులు, 1,290 మంది మహిళలు చేరారు.ఇప్పుడు2020-21లో మహిళల అడ్మిసన్ల సంఖ్య 4.5 శాతం పెరిగింది. 2013-14 నుంచి పురుషుల ఎన్‌రోల్‌మెంట్ క్రమంగా తగ్గుతుండగా మహిళల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతున్నది. తాజాగా ఏఐఎస్‌హెచ్‌ఈ సర్వే గణాంకాల ప్రకారం ఉన్నత విద్యలో మహిళల సంఖ్య దాదాపు యాభై శాతానికి చేరింది. ఈ గణాంకాలను పరిశీలిస్తే అధిక శాతం మంది సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లోనే చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. కాబట్టి ఇంజినీరింగ్, టెక్నికల్, మేనేజ్‌మెంట్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ అమ్మాయిల సంఖ్య మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలి. సొంతఊర్లో కాలేజీ లేకపోవడంతో దూర ప్రాంతంలోని కళాశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు తమ ఆడపిల్లలను కో-ఎడ్యుకేషన్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చేర్పించే విషయంలో ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి ఆందోళన పోగొట్టే విధంగా అన్ని వర్గాలు కృషి చేయాలి. నేటికీ మన సామాజిక పరిస్థితుల్లో అమ్మాయిలకు వివాహం చేయడమే తమ తొలి ప్రాధాన్యంగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాలు చేస్తున్న మహిళలు కూడా పెళ్లి చేసుకున్న తర్వాత పలు కారణాల వల్ల కొలువులకు స్వస్తి పలుకుతున్నారు. ఇది సరికాదు. ●

# ప్రజావాక్కు

## మళ్లీ పెరిగిన వడ్డీ రేటు

**భారత** రిజర్వ్‌బ్యాంకు మళ్లీ అంటే సంవత్సరం తిరక్కుండానే ఆరోసారి రెపోరేట్ పెంచింది. ప్రస్తుతం 25 బేస్ పాయింట్స్ పెరిగి వడ్డీ 6.5 శాతానికి చేరుకుంది. దీనివల్ల బ్యాంకులు రిజర్వ్‌బ్యాంకు దగ్గర తీసుకునే అప్పులకు కట్టాల్సిన వడ్డీలు పెరుగుతాయి.ఆ వడ్డీల్ని రుణంతీసుకునే ఖాతాదారుల జేబు నుండి కక్కిస్తాయి. వెరసి ఇంటిరుణం వాయిదాలతో సహాకొత్త రుణాలూ, పాతవీ అన్నీ ప్రియమవుతాయి. తద్వారా నగదు చెలామణి కట్టడి జరిగి ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని ఆశ. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఇది శాస్త్రీయ మార్గమే అయినప్పటికీ, ప్రజల్ని బాధకు ఈ మార్గమే ఏకైక మార్గంగా కనబడడంబాధాకరం.రిజర్వ్‌బ్యాంకు దానిలెక్కల్లో అది ఉన్నా ప్రజలకు ఉపశమనం కలిగించడానికి అందుబాటులో ఉన్న మిగతా మార్గాల్ని ప్రభుత్వం చూడాలి. ప్రజల కొనుగోలుశక్తి పెంచడానికి, ఉపాధి పెంచడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ప్రజారోగ్యానికి పెనుసవాల్

ప్రపంచవ్యాప్తంగా అనేకదేశాలలో పెరుగుతున్నయాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రజారోగ్యానికి పెనుసవాలు విసురుతోంది అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికల పట్ల మన ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇష్టారాజ్యంగా యాంటీ బయాటిక్స్ వాడకంతో శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా తగ్గి అంటు వ్యాధుల నిర్వహణలో అనేక సమస్యలకు దారి తీసి, పేషెంట్లను తీవ్ర అనారోగ్యం పాలు చేస్తుంది. యాంటీ బయోటిక్స్ అధికంగా వాడితే అది మరణానికి కూడా దారి తీయవచ్చునని సదరు నివేదిక హెచ్చరించింది. దీంతోపాటు రోగుల వైద్య వ్యయాన్నిజీవితకాలాన్ని కూడా ప్రభావితంచేస్తోంది. ఎఎంఆర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా యేటా మృత్యువాతపడుతున్న వారి సంఖ్య ఏడు లక్షలకుపైగా ఉంటుంది. ఈ సమస్యను ఎదుర్కొనేందుకుప్రభుత్వాలు పటిష్టమైనచర్యల్ని తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## ఆలోచించి ఎన్నుకోండి!

**రాజకీయాలు** ప్రజాస్వామ్యంలో చాలా కీలకమైనవి. డెమొక్రసీగురించి అందరికీతెలియాలి.రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపన చేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశంముందుంది.ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజాసమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

## కర్నూలుకు హైకోర్టు తరలింపు సరికాదు!

**చట్టపరమైన** అంశాలు పక్కనబెడితే, కర్నూలుకు హైకోర్టు తరలించాలని, తరలించుకోవచ్చని కొంతమంది చేస్తున్న వాదన రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా చాలా ఇబ్బందికరమైనది. కోస్తా ప్రాంతం వారికే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగం అంతా అమరావతిలోనో విశాఖపట్నంలోనో ఉంటే కోర్టు వాయిదాలకు కర్నూలు వెళ్లిరావడం సామాన్యమైన విషయంకాదు. అలాగే మౌలిక వసతుల కల్పన, నిర్వహణ తలకు మించిన భారం అవుతుంది. రాష్ట్రహైకోర్టు కర్నూల్‌లో ఏర్పాటు చేయడంవలన కర్నూలుప్రజలకు పెద్దగా ఒనగూడే ప్రయోజనం కూడాలేదు.రాయలసీకు కావల్సింది సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన. రాష్ట్ర రాజధానితో అనుసంధానానికి కోస్త ప్రాంతంతో రవాణా సదుపాయాలను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరచాలి.పాలకులు రాజకీయ పార్టీలు, మేధావులు ప్రజలు సమస్యల పరిష్కారానికి వాస్తవ దృక్పథంతో ముందుకు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## క్రికెట్ జట్టులోకి తెలుగు కుర్రాడు

**తెలుగు కుర్రాడు**, ఆంధ్ర రంజి ప్లేయర్ కోనశ్రీకర భరత్ భారత టెస్టుక్రికెట్లో ఆరంగేట్రం చేయడం తెలుగువారందరికీ గర్వకారణం. ఈ నెల9న నాగపూర్ వేదికగా ప్రారంభమైన ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫి 2023 తొలి టెస్ట్‌లో భరత్‌కు చోటు దక్కడం జరిగింది. ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో 86 మ్యాచులు ఆడి 9 సెంచరీలు సాధించిన భరత్ వికెట్ కీపింగ్ నైపుణ్యాలు తిరుగులేనివి.ఐపిఎల్‌లో గతంలో రాయల్ ఛాలెంజర్స్‌కు ఆడిన భరత్ ప్రస్తుతం ఢిల్లీక్యాపిటల్స్‌కు ఆడనున్నారు. క్రికెట్ కెరీర్‌గా ఎన్నుకున్న క్రీడాకారులు భరత్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి. కష్టపడేతత్వం, ఆటలో నిలకడ ఉంటే భారత జట్టులో స్థానం సంపాదించడం తమ కలను నెరవేర్చుకోవడం ప్రతి క్రీడాకారుడికి సాధ్యమేనని నిరూపించారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఇది ప్రజాస్వామ్యమా?


**ఇటీవల** కాలంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ప్రతిపక్షాల గొంతులునొక్కుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య బద్ధంగా పాదయాత్రలు, బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరి ఇప్పుడు ఈ నియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు. ఎన్నో రాజ్యాంగ హక్కులు ఇచ్చారు. వాటిని కాలరాయాకూడదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

# మోసపోతున్న మదుపుదారులను ఆదుకునేదెవరు?

బి. లలితానంద ప్రసాద్

అదానీ ఎఫ్‌పిఓ (ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్) ఎపిసోడ్ ముగిసినట్లు కనిపిస్తుంది. కానీ దీనివలన రేకెత్తిన ప్రశ్నలకు మాత్రం ముగింపు ఉన్నట్లు కనిపించడం లేదు.అన్ని రంగాల్లో లాగానే కార్పొరేట్ రంగంలో తెరవెనుక జరిగే రకరకాల తంతులకు ఇది తాజా తార్కాణం. అనేక కంపెనీలు ఆయా నిబంధనలకు నియమాలకు లోబడి ఎఫ్‌పిఓల ద్వారా పబ్లిక్ ఆఫరిస్తాయి. ఇది అన్నివిధాలా తొలి పబ్లిక్ ఆఫర్ లాంటిదే. అయితే అప్పటికి కంపెనీ వాటాలు స్టాక్‌ఎక్స్ఛేంజిలో లిస్ట్ అయి ఉండవు. ఈ తొలి, మలి మూలధన పెంపుని కంపెనీలు పలు విధాలుగా ఉపయోగించుకుంటాయి. అది నూతన సాంకేతిక కొనుగోలుకు లేక ఉత్పత్తి సామర్థ్యం పెంపునకు లేక నూతన ఉత్పత్తుల విస్తరణకు లేక నూతన ప్రాజెక్టులకు లాంటి వాటికి ఉపయోగిస్తారు. ఈమూలధనం పెంపుద్వారా వారికి అదనపు రుణం ఆయా బ్యాంకుల ఆర్థిక సంస్థల నుండి పొందే సదుపాయం ఉంటుంది. ఈ సదుపాయం ద్వారా ఆయా కంపెనీలు పొందేదంతాపరోక్షంగా ప్రజల సొమ్ము. సాధారణంగా వీటి గురించి ఆయా లావాదేవీలు చేసేవారు తప్ప ఇతరులు ఎవరు అంతగా పట్టించుకోరు. కానీ అదానీ ఈ ఎఫ్‌పిఓని వెనక్కితీసుకోవడంతో అందరి దృష్టి దీనిపై మరలింది.అందుకు తగిన నేపథ్యం అప్పటికే ఏర్పడి ఉంది. అది అన్నివిధాలా ప్రేరితమైన, వారి గ్రూపుషేర్లు మార్కెట్లో కుప్పకూలడానికి కారణమైన హిండెన్‌బర్గ్ రిపోర్టు పలు రూపాల విశ్వవ్యాప్త ప్రకంపనలు సృష్టించింది.ఈ ఉదంత అనంతరం తిరిగి మార్కెట్లో వారి షేర్లు క్రమంగా కోలుకుంటున్నా, మన ఆర్థికమంత్రి దీని ప్రభావం ఆర్థిక రంగంపై ఏమాత్రం లేదన్నా, అంతర్జాతీయంగా విలువ కోల్పోయిన వారి బాండ్లు తిరిగి పుంజుకుంటున్నట్లు కనిపిస్తున్నా, దేశ ప్రతిష్ట ఆ గ్రూపు సంస్థలప్రతిష్టతోపాటు మసకబారించిందనేది కాదనలేని వాస్తవం. కోల్పోయిన ప్రతిష్ట, విశ్వసనీయత పునరుద్ధరణకు, మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందేందుకు, ఇప్పటికే తమ గ్రూపు సంస్థలలో వివిధ రూపాలలో ఆర్థిక లావాదేవీలు గల ప్రభుత్వ సంస్థలలో తమ పరపతి తగ్గకుండా ఉండేందుకు, పబ్లిక్ నుండి పెట్టుబడులు రాబట్టేందుకు లాంటివి ఈ ఉపసంహారణకు తెరవెనుక కారణాలు. ఒకసారి కోల్పోయిన మదుపుదారుల విశ్వాసం తిరిగి పొందడం అంత సులువు కాదని వారికి తెలియనిది కాదు. ఇంతేకాక ఈ ప్రయత్నంలో భాగంగా వారు తాము తాకట్టు పెట్టి రుణాలు పొందిన షేర్ల దాదాపు తొమ్మిది వేలకోట్ల రూపాయలు చెల్లింపునకు గడువు మార్చి చివరి వరకు ఉన్నా ముందుగానే చెల్లించడానికి సంసిద్ధులు అవ్వడం గమనార్హం. దీనిబట్టి వారు ఎంతపటిష్టంగా ఉన్నది ప్రపంచానికి చెప్పదలిచారు.అయితే రిటైల్ ఇన్వెస్టర్లలో 12శాతం, సంస్థ ఉద్యోగులలో 55 శాతం మాత్రమే కేటాయించిన షేర్లని వినియోగించుకోవడంలో వారి సంస్థ పట్ల వారికి నమ్మకం ఏ రీతిలో ఉందో తెలుస్తుంది. పైగా ఈ ఇష్యూ గడువులోపు పూర్తి కాగలిగిందంటే





అది కృత్రిమంగా చేసిందనేది విమర్శలకు మాటల్ని ఈ పరిణామాలు ధ్రువపరుస్తున్నాయి. ఇందులో కీలకపాత్రధారులుగా వీరికే చెందిన ఎలారా కేపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మోనార్క్ నెట్‌వర్క్ కేపిటల్ అనే సెల్ కంపెనీలను వారి నిర్వాహకాలను ప్రస్తావిస్తున్నారు.అన్నింటిని మించి అదానీ 418 పేజీల సమాధానాలు ఇచ్చినా ఇంకా 63 ప్రశ్నలకు ఎలాంటి బదులు లేదంటున్నారు రీసెర్చ్‌వారు. ఇక అదానీ, ప్రధానుల అన్యోన్యత జగద్వితం. కొన్నిదేశాలు సైతం అధికారికంగానే దీన్ని ధృవీకరించడం బహిరంగ రహస్యం. ఎవరి వెనుక ఎవరెవరు ఉన్నది ఎవరికి ఎవరు చెప్పనవసరం లేదు. ఒకే సంస్థ గొడుగు కింద ఉండే వివిధ కంపెనీలు ఆ గ్రూపుకు చెందిన హోల్డింగ్ కంపెనీకి చెందుతాయి. అవి అంతర్గతంగా పరస్పరం సహకరించుకుంటాయి. అవసరమైనప్పుడు ఆపత్కాలంలో కావాల్సిన నిధులు సమకూర్చుకుంటాయి. సర్దుబాటు చేసుకుంటాయి. వాటి అంతర్గత లావాదేవీలు ఎన్ని నియంత్రణలు ఉన్నా లోపాయికారీగా జరగకూడనివి అన్నీ జరుగుతూనే ఉంటాయి. ఇక ఇవన్నీ ఒకే కుటుంబానికి చెందినవి అయితే వారి పోకడలు ఇకచెప్పనక్కర్లేదు. కార్పొరేట్ రంగంలో ఈ అనారోగ్య దుష్పరిణామాల కారణంగా పెద్దలంతా బాగానే ఉంటారు. ఈ పరిణామాలు కారణంగా విపరీతంగా నష్టపోయిన అమాయక మదుపుదారులంతాఏమైపోవాలి? వారి గోడు ఎవరికి పడుతుంది? అందులో వీరు గత రెండు సంవత్సరాలలో ఐదారు దశాబ్దాలలో ఎన్నడూలేనంతగా రెట్టింపునకు మించి దాదాపు ఏడుకోట్లకుపైగా ఉన్నారు.గతంలో హర్షద్ మెహతా, కేతన్ పరేక్ కారణంగా ఎందరో బలయ్యారు. అనేక కుటుంబాలు బజారుపాలయ్యాయి. మరి ఇప్పుడు ఎందరెందరు ఏయే రూపాల్లో మౌనరోధనలో కకావికలమయ్యారో తెలియదు. ఎంతకాలం ఇవి ఇలా కొనసాగాలి? అసలు ఎఫ్‌పిఓకి వెళ్లాల్సిన అవసరం ఎందుకు వచ్చింది?దానికి సంబంధించిన సమస్త అనుమతులు నియంత్రించే సంస్థలనుండి వారి నియంత్రణనిబంధనల ప్రకారమే పొంది ఉండాలి. రాబోవుకాలంలో ఎలా వినియోగించ దలచినది కాలప్రణాళిక ప్రకారం సవివరంగా పొందుపరిచి ఉంటారు.దీని సమర్థనకు,సద్వినియోగాల హామీకి ప్రాతిపదికగా గతంలో వారి పనితీరును, సామర్థ్యాన్ని, ఫలితాలు, పురోగతి లాంటి గత వాస్తవిక వివరాలతో సంబంధితులని సంతృప్తి పరుస్తారు. ఇవన్నీ సహజంగా ఎవరి విషయంలోనైనా జరిగేవి.జరగాల్సినవి. జరుగుతున్నవి కూడా.వీటిసమగ్ర సమాచారం మీడియాలోనూవిస్తృతంగా వస్తుంటుంది. అన్ని స్థాయిలలో మదుపుదారులు వాటిని పూర్తిగా విశ్వసించి తమ కష్టార్జితాన్ని వీటిలో పెట్టుబడిగా పూర్తి నమ్మకంతో పెడుతుంటారు. సత్ఫలితాలు ఆశిస్తారు. వారు చదివింది, చూసింది,విన్నది సంపూర్ణ సత్యంగాభావించి నిశితంగా ఉంటారు. ఇలాంటి అనూహ్య ఉపద్రవాలప్పుడు తలకిందులు అయిపోతారు. తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతింటారు.ఒకవేళ ఎఫ్‌పిఓను రద్దు చేయడం ద్వారా వీరందరికీ, సభ్యసమాజానికి ఎలాంటి సందేశం అందుతుంది? ఈమొత్తాన్ని వెనక్కి ఇవ్వడం ద్వారా వారికి సేకరించిన సొమ్ము అవసరం లేదనేకదా! దీని ప్రమేయం లేకుండా నేతమ వ్యాపారవిస్తరణ కార్యక్రమాలు జరుపుకోగలమని తెలపటమే కదా! తెలివైనవారి దగాలకు మోసాలకు అమాయకులు ఇంకెంతకాలం బలికావాలి? వీటికి ముగింపు ఎప్పటికో. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మరో ఇద్దరు సుప్రీం న్యాయమూర్తుల నియామకం..
## పూర్తిస్థాయికి చేరిన న్యాయమూర్తుల సంఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో జడ్జిల నియామకానికి కొలీజియం చేసిన రెండు సిఫార్సులకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్ కుమార్ సుప్రీం కోర్టు న్యాయ మూర్తు లుగా నియ మితులైనట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. రాజ్యాంగంలోని నిబంధన ప్రకారం రాష్ట్రపతి అలహా బాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్ కుమార్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించారు. వారికి శుభాకాంక్షలు అని రిజిజు వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 31న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం ఈ ఇద్దరు జడ్జిల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదనలను అంగీకరించిన కేంద్రం రాష్ట్రపతికి సిఫార్సు చేయగా ప్రథమ పౌరురాలు ఆమోదం తెలిపారు. త్వరలోనే వీరిద్దరు ప్రమాణస్వీకారం చేయనున్నారు. వీరి నియామకంతో సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయ మూర్తుల సంఖ్య పూర్తిస్థాయికి చేరింది. అయితే ఈ ఏడాది మే నుంచి జులై మధ్య ఆరుగురు న్యాయ మూర్తులు పదవీ విరమణ చేయనున్నారు. హైకోర్టు జడ్జిల పదోన్నతుల విషయంలో జరుగుతున్న జాప్యంపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల పలుమార్లు కేంద్రంపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గతేడాది డిసెంబరులో చేసిన కొలీజియం సిఫార్సులను ఇటీవల కేంద్రం ఆమోదించింది. దాదాపు రెండు నెలల తర్వాత ఆ అయిదుగురు న్యాయ మూర్తులను సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమిస్తూ ఫిబ్రవరి 4న నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవలే వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో తెలుగు రాష్ట్రానికి చెందిన జస్టిస్ పులిగోరు వెంకట సంజయ్‌కుమార్ కూడా ఉన్నారు.



# ఐదు ఖండాల్లోని 40 దేశాలపై
# చైనా నిఘానేత్రం!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** అయిదు ఖండాల్లోని సుమారు 40 దేశాలపై నిఘా పెట్టేందుకు చైనా సైన్యం తలపెట్టిన బెలూన్ ప్రాజెక్టును అడ్డుకుని, కఠిన చర్యలు తీసుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్లు ఆ దేశ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఆయా దేశాలతో బైడెన్ ప్రభుత్వం ఇప్పటికే చర్చలు ప్రారంభించిందని, వారి అనుమానాలు నివృత్తి చేసేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు. ఈ బెలూన్‌లను చైనా ఖచ్చితంగా నిఘా కోసమే ఉపయోగించిందని ఇప్పటికే రుజువైందని ఆయన స్పష్టం చేశారు. బెలూన్‌ను రూపొం దించిన సంస్థతో చైనా సైన్యానికి పూర్తి సంబంధాలున్నాయని తెలిపారు. అమెరికాతో పాటు ఇతర దేశాలపై ఎగిరిన తమ బెలూన్‌ల వీడియోలను ఆ సంస్థ తమ సైట్‌లో కూడా పెట్టు కుంటుం దన్నారు. మరోవైపు భారత్, జపాన్ తదితర దేశాలపై నిఘా వేసేందుకు చైనా పెద్ద బెలూన్ పటాలాన్ని నిర్వహిస్తోందని భద్రతా నిపుణులు వెల్లడించినట్లు వాషింగ్టన్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. తాజా ఘటనలో అమెరికా కూల్చేసిన చైనా బెలూన్ పొడవు 60 మీటర్లు ఉండగా, దాని పేలోడ్ ఏకంగా విమానం పరి మాణంలో ఉందని విశ్వస నీయ వర్గాలు వెల్లడించాయి. సమాచార సేకరణకు యాంటెన్నాలు, విద్యుదు త్పత్తికి సౌర పలకలు భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. చైనాకు చెందిన నిఘా బెలూన్‌లు అమెరికా గగనతలంలోకి వచ్చిన ఘటనలు గతంలోనూ నాలుగు నమోదయ్యాయని పెంటగాన్ వెల్లడించింది. అమెరికా ఆరోపణలను చైనా మరోసారి ఖండించింది. తమపై జరుగుతున్న సమాచార యుద్ధంలో భాగంగానే ఈ విమర్శలు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఒక్కరితోనూ ఘర్షణ పడే దేశంగా చైనా తయారయిందని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి ఆరోపించారు. ఇది ఆ దేశ ప్రజలకు మంచిది కాదని హితవు పలికారు. దేశ వాణిజ్య అవసరాలను పరిరక్షించుకునే క్రమంలో పాశ్చాత్య దేశాలతో ఘర్షణ పడేందుకు ఉన్న పరిమితులను చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గుర్తించారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. తాజా బెలూన్ ఘటన నేపథ్యంలో ఇరు దేశాల సంబంధాలపై ఆయన ఓ ముఖాముఖిలో తన అభిప్రాయాలను పంచు కున్నారు. ఈ బెలూన్ ఘటన ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతుందా? అని ప్రశ్నించగా అలాంటిదేమీ ఉండదన్నారు. జిన్‌పింగ్ చాలా క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని తట్టుకునే సామర్థ్యం ఆయనకుందని తెలిపారు.



# అసెంబ్లీలో పాత బడ్జెట్ చదివిన రాజస్థాన్ సిఎం!

**జైపూర్, ఫిబ్రవరి10:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అసెంబ్లీలో గందరగోళానికి దారి తీసింది. ఆయన గతేడాది పద్దులోని విషయాలనే ఈసారి కూడా చదవడంతో ఈ పరిస్థితి ఎదురైంది. దాదాపు ఎనిమిది నిమిషాల పాటు ఆయన గత ఆర్థిక సంవత్సరానికి చెందిన గణాంకాలనే చదివారు. కాంగ్రెస్ మంత్రి ఒకరు ఈ తప్పిదాన్ని గుర్తించి ప్రసంగాన్ని ఆపించారు. సిఎం అశోక్ గెహ్లాట్ వద్దే ఆ ఆర్థిక శాఖ కూడా ఉంది. ఈ క్రమంలో ఆయనే అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ ప్రతులను చదవడం ప్రారంభించిన ఆయన పాత పథకాలను, గత ఏడాది అమలు చేసిన పట్టణాభివృద్ధిప్రణాళికలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మంత్రి మహేశ్ జోషి ఈ విషయాన్ని గుర్తించి సిఎంకు తెలియజేశారు. ఈ పరిణామంతో బిజెపి సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొత్త పద్దులోని విషయాలు లీక్ అయ్యాయా? అని నిలదీశారు. దీంతో సభా కార్యకలాపాలను అంతరాయం కలిగింది. ఎనిమిది నిమిషాల పాటు సిఎం పాత బడ్జెట్‌ను చదివారు. ఇలా జరగడం చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చు. నేను సిఎంగా ఉన్నప్పుడు ఒకటికి రెండు సార్లు ప్రతులను పరిశీలించుకునేదాన్ని. ఇలా పాత బడ్జెట్‌ను చదివేవారి చేతిలో రాష్ట్రం ఎంత సురక్షితంగా ఉంటుందో మీరే ఊహించుకోగలరు అని మాజీ సిఎం వసుంధరారాజే విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అవుతుందని, గెహ్లాట్ క్షమాపణలు చెప్పాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. దీనిపై ఆయన ట్విటర్ వేదికగా స్పందించారు. నేను చదువుతున్న ప్రతులకు, మీ చేతిలో ఉన్న ప్రతుల్లోని అంశాలకు తేడా ఉంటే మీరు లేవనెత్తాలి. ఆ పాత పత్రాలను చూసుకునేందుకు తెచ్చాను. ఇక్కడ ఎలాంటి లీక్ జరగలేదు. బిజెపి తన చెత్త రాజకీయాలకు బడ్జెట్‌ను కూడా వదిలిపెట్టడని దీన్ని బట్టి తెలుస్తోంది. రాజస్థాన్ అభివృద్ధికి ఒకే ఒక్క అవాంతరం బిజెపి మాత్రమే అని తన పైన వచ్చిన విమర్శలను తిప్పికొట్టారు. నిరసనల కార్యకలాపాలు తిరిగి ప్రారంభ మయ్యాయి.

# 21 వేలు దాటిన భూకంప మృతులు
## టర్కీలో 17,674..సిరియాలో 3,377మంది మృతి
## ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సాయం
## సిరియాకు డబ్ల్యూహెచ్‌ఒ చీఫ్ టెడ్రోస్ అధానమ్

**అంకారా, ఫిబ్రవరి 10:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య 21 వేలు దాటింది. వరుస ప్రకంపనల వల్ల ఈ రెండు దేశాల్లో వేలాది భవనాలు నేలమట్టమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం శిథిలాల కింద చిక్కుకున్నవారిని బయటకు తీసేందుకు ఉన్నవారిని 90 శాతంమేర సజీవంగా బయటకు తీసే వీలుంటుంది. మూడు రోజుల తర్వాత శిథిలాల కింద ఉన్నవారికి తాగునీరు, ఆహారం అందించాలి. లేదంటే వారు బతికే అవకాశాలు చాలా తక్కువేనని అంటున్నారు. మరోవైపు భూకంపం తీవ్రత ఉన్న ప్రాంతాల్లో ఇంకా ప్రకంపనలు



సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. భారత్‌సహా 20కి పైగా దేశాల నుంచి సహాయక బృందాలు ఆ రెండు దేశాలకు చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. శిథిలాలను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. దాంతో, మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. భూకంపం సంభవించి మూడు రోజులు గడవడంతో శిథిలాల కింద చిక్కుకున్నవారిలో ఇంకా ఎంతమంది బతికి బయటపడ్డారనేది అనుమానాస్పదమే. భూకంపం సంభవించి గురువారం ఉదయానికి 72 గంటలు(మూడు రోజులు) గడిచిపోయాయి. భూకంపం సంభవించినప్పుడు మూడు రోజుల వ్యవధిలో శిథిలాల కింద చిక్కుకొని బతికి వస్తున్నాయని, మంచు కురుస్తోంది..దాంతో, సహాయక చర్యలకు ఒకింత ఆటంకం కలుగుతోందని పరిశీలకులు తెలియజేస్తున్నారు. శుక్రవారానికి టర్కీలో మృతుల సంఖ్య 17,674కు, సిరియాలో 3,377కు చేరుకుంది. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తంమీద 21,051మంది చనిపోయారు. శిథిలాల తొలగింపు పూర్తయితేగానీ మృతుల సంఖ్యపై స్పష్టత వస్తుంది. అయితే, రోజులు గడిచేకొద్దీ సజీవంగా బయటపడేవారు తక్కువే ఉంటారని భావిస్తున్నారు. దాంతో,వీలైనంత వేగంగా సహాయక చర్యలు కొనసాగించేందుకు నిపుణులైన సిబ్బందిని భూకంప ప్రాంతాలకు పంపిస్తున్నారు. గాయపడిన వారి సంఖ్య ఇంకా అధికంగానే ఉంది. ఒక్క టర్కీలోనే వీరి సంఖ్య 70 వేలు దాటింది. శిథిలాల కింద చిక్కుకున్న ఓ 20 యేళ్ల విద్యార్థిని వాట్సాప్ సందేశం కాపాడింది. తూర్పు టర్కీలోని ఓ అపార్ట్‌మెంట్ కూలిపోగా..దాని శిథిలాల కింద చిక్కుకున్న ఆ విద్యార్థి సమయస్ఫూర్తితో సోషల్ మీడియా ద్వారా తన స్నేహితులకు వీడియో సందేశం పంపాడు. అందులో తాను ఏ ప్రాంతంలో ఉన్నది తెలియజేశాడు. ఆ సమాచారాన్ని సహాయక సిబ్బందికి అతని స్నేహితులు చేరవేశారు. దాంతో, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని శిథిలాల నుంచి అతడిని కాపాడింది. కాగా, తన బంధువులు ఇంకా శిథిలాల కిందే ఉన్నారని ఆ విద్యార్థి తెలిపాడు. భూకంపంతో తీవ్రంగా నష్టపోయిన ఈ రెండు దేశాలకు పలు దేశాలు, సంస్థలు సహాయాన్ని ప్రకటించాయి. ప్రపంచ బ్యాంక్ 178 కోట్ల డాలర్ల సహాయాన్ని ప్రకటించింది. అత్యవసర మానవతా సహాయం కింద అమెరికా 85 మిలియన్ డాలర్లను ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానమ్ సిరియాకు వెళ్లారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించనున్నారు. భూకంపం ధాటికి టర్కీ దేశం భౌగోళికంగా 5 నుంచి 6 మీటర్లు పక్కకు జరిగి ఉంటుందని భూగర్భ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. భూమి పొరల్లోని టెక్టానిక్ ప్లేట్స్ (ఫలకలు) తీవ్ర రాపిడికి గురి కావడం వల్ల అలాంటిది సంభవిస్తుందని వారు వివరించారు. సిరియాతో పోలిస్తే టర్కీ భూభాగంలోని ఫలకాలు అధిక ఒత్తిడికి గురయ్యాయని, ఫలితంగా ఆ దేశం కాస్త పక్కకు జరిగిందని ఇటలీకి చెందిన సెస్మాలజిస్ట్ ప్రొఫెసర్ కార్లో డొగ్లోని తెలిపారు.



# అసోంకు రావాలని హాలీవుడ్ నటుడు లియోనార్డోకు సిఎం ఆహ్వానం

**గువహటి, ఫిబ్రవరి 10:** టైటానిక్ స్టార్ లియోనార్డో డికాప్రియోకు అస్సాం నుంచి ఆహ్వానం అందింది. తమ రాష్ట్రానికి రావాలని, కజిరంగా పార్కును సందర్శించాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆహ్వానించారు. అయితే ఈ హాలీవుడ్ నటుడికి, హిమంతకు మధ్య సంభాషణకు కారణం ఒంటికొమ్ము ఖడ్గమృగాలు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సంబంధిత అంశాలపై డికాప్రియో తరచూ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుంటారు. దాని పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తున్నారు. తాజాగా ఆయన అంతరించే దశలో ఉన్న ఒంటికొమ్ము ఖడ్గమృగాల గురించి ప్రస్తావించారు. వాటి పరిరక్షణ కోసం అస్సాం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కొనియాడారు. 2000 నుంచి 2021 మధ్య కాలంలో 190 ఖడ్గమృగాలను చంపివేశారు. కొమ్ముల కోసం వీటిని హత్య చేశారు. కజిరంగా నేషనల్ పార్కులో వాటిని వేటాడకుండా చూసేందుకు 2021లో అస్సాం ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ క్రమంలో 2022లో ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని చేరింది, 1977 తర్వాత ఆ ప్రాంతంలో మొదటిసారి ఒక్క ఖడ్గమృగాన్ని కూడా వేటాడలేదని డికాప్రియో పేర్కొన్నారు. దీనిపై హిమంత స్పందించారు. నటుడి పోస్టును షేర్ చేస్తూ వన్యప్రాణులను రక్షించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగం. మన వారసత్వాన్ని కొనసాగించడంకు మేం అంకితభావంతో ఉన్నాం. మీ మాటలు సంతోషాన్నిచ్చాయి. అస్సాంను ఇక్కడి కజిరంగా పార్కును సందర్శించాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం అని సిఎం ట్వీట్ చేశారు. ఒంటికొమ్ము ఖడ్గమృగాలను ప్రపంచంలోనే అత్యధికంగా అస్సాంలో ఉన్నాయి. చైనీయులు తమ సంప్రదాయ ఔషధాల తయారీలో ఖడ్గమృగాల కొమ్ములను ఉపయోగిస్తుండగా, వియత్నాంలో ఈ కొమ్ము కలిగి ఉండటం ఒక హోదాగా భావిస్తారు. ఈ కొమ్ములపై మూఢనమ్మకాలు పెరగడంతో అంతర్జాతీయ వీటికి డిమాండ్ పెరిగింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 114, మృతులు ఇద్దరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,862

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 114 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,862 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,315మంది కోలుకోగా 1797 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,750కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతం ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌లు 81,37,253కి చేరారు.



# ఇమ్రాన్‌పై అనర్హత వేటుకు పిటిషన్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తనకు ఓ కుమార్తె ఉన్న విషయాన్ని దాచిపెట్టిన దృష్ట్యా ఆయనపై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలా, వద్దా అనే విషయాన్ని ఇస్లామాబాద్ హైకోర్టు పరిశీలించింది. 2018 ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో ఇద్దరు కుమారులైన సులేమాన్, ఖాసింఖాన్‌ల పేర్లను వెల్లడించిన ఇమ్రాన్ కుమార్తె గురించి మాత్రం చెప్పలేదని పిటిషనర్ ఆక్షేపణ తెలిపారు. ప్రాథమిక వాదన తర్వాత ఇమ్రాన్ తరఫు న్యాయవాది వినతి మేరకు విచారణను మార్చి ఒకటో తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆమెర్ ఫరూఖ్ ప్రకటించారు. 1995లో జెమీమాఖాన్‌తో ఇమ్రాన్‌కు జరిగిన వివాహం అనంతరం కుమారులు సులేమాన్, ఖాసిం పుట్టారు. ఆ తర్వాత ఈ జంట విడిపోగా జెమీమాకు పుట్టిన టైరియన్‌ను మటుకు తన కుమార్తెగా ఇమ్రాన్ అంగీకరించకపోవడంపై గతంలోనూ వివాదం నడిచింది. ఈ వ్యవహారంలో డిఎన్ఏ పరీక్షకు ఇమ్రాన్ తిరస్కరించడంతో 1997లో కాలిఫోర్నియా కోర్టు టైరియన్‌ను ఇమ్రాన్ కుమార్తెగా ప్రకటిస్తూ డిఫాల్ట్ జడ్జిమెంట్ ఇచ్చింది.

# నవభారత్ రూపకల్పనకు యుపి గ్రోత్ ఇంజిన్!
## గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో ప్రధానిమోడీ



**లక్నో, ఫిబ్రవరి 10:** నవీనభారతావని రూపకల్పనకు ఉత్తరప్రదేశ్ అభివృద్ధిఇంజన్‌లా పనిచేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. శుక్రవారం మూడురోజులపాటు లక్నోలోజరిగే గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సును ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌తోపాటు మరికొన్ని ఉత్తరాది రాష్ట్రాలను బీమారూ ప్రకటించేవారని ఇపుడు ఉత్తరప్రదేశ్ సుస్థిర అభివృద్ధిపథంలో మరింత ముందుకు శరవేగంగా కదులుతున్నదన్నారు. బీమారు రాష్ట్రాల్లో బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లను బీమారు రాష్ట్రాలుగాపిలిచేవారు. గతంలో ఈరాష్ట్రాల్లోకుంభకోణాలు వెల్లువలా పోటెత్తుతుండేవని, దీనితోప్రజల్లో నిరాశావాదంపెరిగిపోయిందని, ఇపుడు అదే రాష్ట్రంలో అభివృద్ధినిచూసి ప్రజలు సైతం సంతోషిస్తున్నారన్నారు. సంస్కరణలపరంగా యుపి ఎంతో ముందంజలో ఉందన్నారు. పెట్టుబడులకు ప్రపంచంలో భారత్ ఒకటే ఒక మంచి కేంద్రంగా మారిందని, దేశం శరవేగంగా అభివృద్ధిచెందడంలో యుపి పాత్ర కీలకంగా ఉందని, విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆలోచనా విధానం, అనుసరణ వైఖరి, పాలకుల తీరును బట్టి ప్రజలు సానుకూలదృక్పథంతో ఉన్నారని, అలాగే పారిశ్రామిక వేత్తలుసైతం ముందుకువస్తున్నారన్నారు. గడచిన ఐదారేళ్లలో ఉత్తరప్రదేశ్ ఎంతో ముందంజలో ఉందన్నారు. అంతకుముందు యుపిలో పెట్టుబడులు వృధా అని భావించేవారని, ఇపుడు ఇదే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం మంచిదన్న భావనకు ఇన్వెస్టర్లు పారిశ్రామికవేత్తలు వచ్చారన్నారు. సులభతర వాణిజ్య విధానంలో ఉత్తరప్రదేశ్ ఎంతోఅనువైన వాతావరణాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించిందన్నారు. సుపరిపాలనకు పెట్టింది పేరుగా యుపి నిలిచిందని, శాంతిభద్రతలు, శాంతియుత వాతావరణం, రాష్ట్రం సుస్థిరతకు యుపి మారుపేరుగా నిలిచిందన్నారు. ఇటీవలికాలంలోనే మౌలికవనరులను అభివృద్ధిచేసామని, విద్యుత్‌నుంచి కనెక్టివిటీవరకూ యుపిలో అన్ని రంగాల్లోను అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. దేశంలో ఒక్క యుపిలోనే ఐదు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులున్నాయని గుర్తుచేశారు. భారత్ అభివృద్ధికి ఆరోగ్యం, విద్య, హరిత వృద్ధి, సామాజిక మౌలికవనరులు వంటివి కీలకమని, ఇన్వెస్టర్లకు ఇక్కడ పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని, ఉత్తరప్రదేశ్‌లోపెట్టుబడులు పెడితే పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లకు ఎంతో లబ్దిచేకూరుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సామాజిక, ఇతర మౌలికరంగాల అభివృద్ధి, డిజిటల్ ఇన్‌ఫ్రా వంటివి యుపికి ఎంతోమేలుచేసాయన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయం, రవాణా, ఉత్పత్తిరంగం, డిజిటల్ క్లస్టర్లు తోపాటు డైరీ, ఆహారవృద్ధి, మత్స్యపరిశ్రమల్లో పెట్టుబడులకు ఎన్నో అవకాశాలున్నాయని యుపి అభివృద్ధి కథనానికి ఇన్వెస్టర్లు భాగస్వాములు కావాలని మోడీ పిలుపునిచ్చారు. అంతకుముందు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితి ఎంతో మెరుగుపడిందని, యుపిలో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించిందన్నారు. 18వేల ఎంఒయులు ఇప్పటివరకు జరిగితే వాటిలో 32 లక్షలకోట్ల పెట్టుబడులకు ఒడంబడికలున్నాయన్నారు. ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలకోసం నివేశ్‌మిత్ర కొత్తపోర్టల్‌ప్రారంభించామని, 406 సేవలు, 33 విభాగాలకు సంబంధించి ఆన్‌లైన్ విధానాలు వంటివాటిని మొత్తం పొందుపరిచినట్లు తెలిపారు. 25 విభిన్నరంగాల విధానాలను కూడా పొందుపరిచామన్నారు. రాష్ట్రంనుంచి ఎగుమతులు గడచిన ఐదేళ్లలో రెట్టింపు అయ్యాయన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికి అత్యధికప్రాధాన్యత నిచ్చి నందు వల్ల, వ్యాపార వాణిజ్యరంగాలకు విభిన్న సదలింపులు తెచ్చిందన్నారు. దేశంలో కొనసాగిన అసమర్థ లౌకికతత్వం వల్లనే ఇప్పటివరకూ రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు రాలేదని, ఇన్వెస్టర్లను ప్రోత్సాహించలేకపోయారని విమర్శించారు. గతంలో పాత, అసమర్థ, కాలంచెల్లిన నిబంధనలు పారిశ్రామికరంగానికి చేటుతెచ్చాయని, ప్రస్తుత ఆమేమీ లేవని రెడ్‌టేపిజంనుంచి పరిశ్రమలను రెడ్‌కార్పెట్‌వేస్తున్నట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు.


## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు
### 67.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 10:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా ఎదురుతున్నాయి. వ్యాక్సిన్‌గురించి దాదాపుగా మరిచిపోయిన రోజుల్లో వైరస్ మళ్లీ తన ఉనికిని చాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.79 లక్షలమంది చనిపోయారు. మరో 41,349 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం వ్వు తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.52 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6461మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.08 కోట్లు కుపైగా నమోదుకాగా మరో 23.11 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.39 కోట్లకు పైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.04 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 8313 కేసులు తీవ్రస్థాయిలో ఉన్నట్లు తెలిపింది. రికవరీలు 11.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.66 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.34కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు.

**67.79 లక్షలకు చేరుకున్న మృతులు**

# బడ్జెట్ సమావేశాల నుంచి కాంగ్రెస్ మహిళా ఎంపి సస్పెన్షన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ పార్లమెంటుసభ్యురాలు రజని అశోక్‌రావ్‌పాటిల్‌ను బడ్జెట్ సమావేశాలు ముగిసేంత వరకూ రాజ్యసభనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు సభాధ్యక్షుడు జగదీప్‌ధంకర్ ప్రకటించారు. సభా కార్యకలాపాలను, రాజ్యసభలో ప్రధాని ప్రసంగాన్ని వీడియోచిత్రీకరించి నందుకుగాను ఆమెను సస్పెండ్‌చేస్తున్నట్లు ధంకర్ వెల్లడించారు. అంతకుముందురోజే ధంకర్‌సభలో మాట్లాడుతూ ఎవరైనా సభా కార్యక్రమాలను చిత్రీకరిస్తే వారిపై పార్లమెంటునిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా సభ్యులు తమతమ అభిప్రాయాలను చెప్పుకోవచ్చని అన్నారు. ఆ తర్వాత రజనిపాటిల్‌ను బడ్జెట్‌సమావేశాలు ముగిసేంతవరకూ సస్పెండ్‌చేసేవిధంగా తీర్మానం ఆమోదించారు. ఈలోపు పార్లమెంటరీ హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణ నివేదిక ఇస్తుందని ధంకర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన సభా కార్యక్రమాలను వీడియో తీయడం అంటే చట్టాన్ని అతిక్రమించడమేనని, ఎంపి సభా హక్కులను ఉల్లంఘించి వ్యవహరించారని అనైతిక చర్యలకు పాల్పడినట్లు ధంకర్ పేర్కొన్నారు. అందువల్లనే సభ చట్టాలప్రకారం ఆమెపై చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. సభా హక్కుల కమిటీ ఈ అంశంపై విచారణచేస్తుందని, అప్పటివరకూపాటిల్‌ను సస్పెన్షన్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని ఎలాంటి బయటి ఏజెన్సీలకు అప్పగించడంలేదని, పార్లమెంటు పవిత్రతను కాపాడే చర్యల్లోభాగంగానే హక్కుల కమిటీ దర్యాప్తునకు ఆదేశించినట్లు జగదీప్‌ధంకర్ వెల్లడించారు.



# ఆరుదేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్ సడలింపులు
## ఎయిర్‌సువిధ పోర్టల్‌లో స్వీయధ్రువీకరణ తప్పనిసరి
## కేంద్ర ఆరోగ్యశాఖ తాజా మార్గదర్శకాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కరోనా వైరస్ కేసులు దేశంలో స్వల్పంగా నమోదవుతున్నప్పటికీ జాగ్రత్తలను మాత్రం విస్మరించకూడదని కేంద్రం హెచ్చరికలుచేస్తోంది. అయితే కొన్ని దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు కోవిడ్ ఆర్టీపీసిఆర్ పరీక్షలు తప్పనిసరి అన్న నిబంధనలను సడలించింది. ఎయిర్‌సువిధ పోర్టల్‌లో వారు స్వీయ ఆరోగ్యధ్రువీకరణను పొందుపరచాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టంచేసింది. ఈనెల 13వ తేదీనుంచి ఈ సడలింపులు అమలులోకి వస్తాయి. చైనా, హాంకాంగ్, జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, థాయిలాండ్ దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులు ఇకపై ఎయిర్‌సువిధ పోర్టల్‌లో ఆరోగ్యధ్రువీకరణను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని కేంద్రం తాజా నిర్ణయాన్ని ప్రకటించింది. ఈదేశాల్లో కరోనా కేసులు గణనీయంగా తగ్గుతున్నట్లు నివేదికలున్నందున విదేశీ ప్రయాణీకులకుసైతం కొంతమేర సడలింపులు ఇస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ తెలిపారు. గడచిన 28 రోజులుగా ఈ దేశాలనుంచి వస్తున్న వారి నివేదికలను పరిశీలించిన కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. రోజుకు వందకేసులకంటేతక్కువ నమోదవుతున్న దేశాలనుంచి వచ్చే ప్రయాణీకులకు మాత్రమే ఈ సడలింపు వర్తిస్తాయని తెలిపింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజా స్థితిగతుల నివేదికల ఆధారంగానూ ప్రపంచవ్యాప్తంగా 89శాతం కొత్తకేసులు తగ్గుముఖం పట్టాయని, గడచిన 28 రోజులుగా ఇదే కనిపించినట్లు డబ్ల్యూహెచ్‌ఒ స్పష్టంచేసిందన్నారు. కేసులు తగ్గుముఖం పడుతున్నందున కొన్ని దేశాల ప్రయాణీకులకు ఆర్టీపీసిఆర్‌ను తప్పనిసరి నిబంధనలను సడలింపులు ఇస్తున్నట్లు రాజేష్‌భూషణ్ తెలిపారు.




మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న మధ్యప్రదేశ్ యువతి ఆషా మాలవియకు జ్ఞాపికను అందజేస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో శిక్షణా విభాగం ఐజి తరుణ్‌జోషి వున్నారు

### మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా

## మధ్యప్రదేశ్ యువతి దేశవ్యాప్త సైకిల్‌యాత్ర

### డిజిపి అంజనీకుమార్ అభినందన

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహిళా భద్రత, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్‌కు చెందిన ఆషా మాలవియ అనే యువతి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 45 వేల కిలోమీటర్ల దూరం మేరకు చేబట్టిన సైకిల్‌యాత్ర శుక్రవారం తెలంగాణలో ప్రవేశించింది. ఈ సందర్భంగా ఆషామాలవియను డిజిపి అంజనీకుమార్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభి నందించారు. ఈ సందర్భంగా ఆషామాలవియ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు ఎనిమిది రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర పూర్తి చేశానని, తొమ్మిదో రాష్ట్రం తెలంగాణగా ఆమె తెలిపారు. తన యాత్ర కేవలం మహిళల భద్రత గురించి సమాజానికి తెలియచెప్పడం, మాదకద్రవ్యాలకు యువతను దూరం చేయడమని ఆమె తెలిపారు. ఒక మంచి ఆశయంతో సైకిల్‌యాత్ర చేబట్టిన ఆషాను డిజిపి అంజనీకుమార్ అభినందించి మెమొంటో అందించారు. ఆమె యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ పోలీసు శిక్షణ విభాగం ఐజి డాక్టర్ తరుణ్ జోషి కూడా పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

### రైతు బలవన్మరణం కేసు విచారణలో

## జాప్యం ఎందుకు?

### సూసైడ్ నోట్ ఆధారంగా నిందితులను అరెస్టు చేయాలి

### జలపతిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు

### ఎక్స్‌గ్రేషియా అందజేయాలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కుటుంబంలో ముగ్గురు మృతి చెందినా ప్రభుత్వం గాని, పోలీసులు గానీ, ఆధారాలు ఉన్నప్పటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు జలపతిరెడ్డి అతని ఇద్దరి కూతుర్ల బలవన్మరణం రాష్ట్రాన్ని కుదిపివేసిన జగిత్యాల జిల్లా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వేదిస్తున్నారని పేర్కొన్నారు. ఒక న్యాయవాది వృత్తిలో ఉండి న్యాయం చేయలేక రైతు ఆర్థికంగా కృంగి కృశించి పోవడం వల్లనే తనతో పాటు ఇద్దరు కూతుర్ల బలవన్మరణానికి కారణం అయినా నిందితుల్ని ఇంతవరకు పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు విచారణలో జరిపించడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్‌ను మరణ వాగ్మూలం కింద తీసుకొని నిందితుల్ని అరెస్టు చేయాలని పేర్కొన్నారు. సూసైడ్ నోట్, వీడియో రికార్డు క్లిప్పింగ్ ఉన్నా కూడా నింద ఆరోపించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. పోలీసులను అడిగితే పరిశీలన చేస్తున్నామని నిర్లక్ష్య సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. తక్షణమే నిందితుల్ని అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబంలోని ముగ్గురు మృతి చెందినందుకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పలాస నందయ్య, రాజేంధర్, రాధా కిషన్, మామిడిపల్లి మైపాల్, గుండా మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా పోరాడుతాం

### ఆత్మాభిమానంతోనే శ్రావణి రాజీనామా చేశారు

### నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా బిఆర్ఎస్ నాయకుల అహంకారాన్ని త్వరలోనే పాతాళానికి తొక్కి పెడతామని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొ న్నారు. జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్‌ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం పరామర్శించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ భోగ శ్రావణి తన ఆత్మాభిమానం కోసమే పదవికి రాజీనామా చేసిందని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించినందుకు శ్రావణిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కించపరిచాడని మండిపడ్డారు. గతంలో రాయికల్ మాజీ ఎంపి పడాల తిరుపతిపై కూడా వ్యక్తిగత ఆరోపణలు చేసిండని అర్వింద్ గుర్తు చేశారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు సైకియాట్రిక్ ట్రీట్మెంట్ అవసరమని, శ్రావణి బిజెపి పార్టీ కానప్పటికీ తమ పార్లమెంట్ బిడ్డ కాబట్టి పరామర్శించామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నేతల అహంకారాన్ని పాతాళానికి తొక్కే సమయం ముందుందన్నారు.

తమ పూర్తి మద్దతు ఇస్తామని, రాజకీయాలకు అతీతంగా పోరాడుతామని శ్రావణికి భరోసా ఇచ్చారు. తన ఎన్నికల్లో టీఆర్ఎస్ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు కూడా పని చేశారని అందుకే ఒక సోదరుడిగా శ్రావణిని కలిశానని వెల్లడించారు.

# విద్యుత్ సబ్సిడీ బకాయిలు చెల్లించాలి

### ● బిజెపి ఎమ్మెల్యే ఈటల



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** విద్యుత్ రాయితీల కింద ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను డిస్కంలకు విడుదల చేయాలని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఒక్క కాళేశ్వరానికి సంబంధించి 3,500 కోట్ల రూపాయల మేర బకాయలు ఉన్నాయని చెప్పారు. శాసనసభలో వివిధ పద్దులపై శుక్రవారం జరిగిన చర్చలో మాట్లాడుతూ 24 గంటల పాటు వ్యవసాయానికి 3ఫేస్ విద్యుత్ ఇస్తున్నామంటున్నా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేని, ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పంటలు ఎండిపోకుండా వ్యవసాయానికి 3 ఫేస్ విద్యుత్‌ను సరఫరా చేసి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. తీవ్ర దుర్భర పరిస్థితుల్లో ఉన్న చేనేత కార్మికులను అదుకోవాలన్నారు. పరిశ్రమలకు రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి వాటని నిలదొక్కుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, ఇళ్ల స్థలాలు, చిన్న పత్రికలకు ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, తొలగించిన 700 మందిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇందువల్ల మత్స్య కారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందో ళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మోజార్టీ మండలాల్లో మండల విద్యా అధికారులు లేరని, ఇన్‌చార్జీలే ఉంటున్నరని తెలిపారు. మన ఊరు, మన బడి కింద విద్యా సంస్థలను పటిష్టం చేయాలని, కాంట్రాక్టు లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పేద ప్రజలు చదువుకునే విద్యాలయాలల్లో సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. సింగరేణి కాలరీస్‌కు బొగ్గు గనుల కేటాయింపు అవసరం లేదని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ ఇచ్చిందని అభ్యతరం వ్యక్తం చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. సింగరేణికి ప్రభుత్వం ఉన్న 25 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వంతో సహకరిస్తాం

### ● కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగణ రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్ట చేశారు. శాసనసభలో వివిధ పద్దులపై శుక్రవారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ ఐటీ రంగం అభివృద్ధిలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషి సత్‌ఫలితాలను ఇచ్చి, ఈ రోజు బెంగుళూరును అధికమించే స్థాయికి హైదరాబాద్ చేరిందన్నారు. సూక్ష్మ, చిన్న పరిశ్రమల పునరుద్ధరణకు 10 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించిందని తద్వారా రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలకు సాయం అందిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలు, ఎంత పెట్టుబడి వచ్చాయనేదానిపై శ్వేపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎడిసి చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికే పెరిగిన చార్జీలతో సతమతమవుతున్న సామాన్యునిపై ఎడిసి చార్జీల పేరిట 2 నుండి 4 వేల రూపాయల వరకూ భారం మోపుతున్నారని అభ్యతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా త్వరలో మరో 16 వేల కోట్ల రూపాయల మేర విద్యుత్ వినియోగదారులపై భారం వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం ఉందని, వీటన్నింటిని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూపడిన పరిశ్రమలకు 3 వేల కోట్ల రూపాయల మేర సాయం చేసి, వాటిని పునరుద్ధరింప చేయాలని సూచించారు. మున్సిపాల్టీల్లో శాస్త్రీబద్ధంగా లేకపోవడంతో పన్నుల భారం పడుతోందని చెప్పారు. మన ఊరు మన బడి కింద ఎంత మేర నిధులు కేటాయిస్తున్నారు, ఎవిన్న బాగుచేస్తారో తెలపాలని కోరారు. సింరేణి నిర్వాసితులకు అర్ అర్ ప్యాకేజీ అమలు చేయాలని తెలిపారు. స్కూలు ఫీజుల విషయంలో మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

### రాష్ట్రానికే దిక్కులేదు..

# దేశానికి ఇస్తాడట ఉచిత కరెంటు!

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న వైఎస్ షర్మిల

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రఘునాథపల్లి సబ్‌స్టేషన్ ముందు వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ధర్నాకు దిగారు. ప్రజాప్రస్తానం పాదయాత్రలో భాగంగా శుక్రవారం 232వ రోజు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా షర్మిళ మాట్లాడుతూ వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. కరెంట్ కోతలు లేకుండా పాలన అని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెపుతున్నారని అన్నారు. రైతులకు 24గంటలు కరెంటు ఇస్తున్నాం కాబట్టే మేము పవర్‌లో ఉంటామని కేసీఆర్ దొంగల ముఠా చెపుతుందని అన్నారు. ఇందులో వాస్తవం ఉందో లేదో తెలంగాణ రైతాంగానికి అంతా తెలుసునని, అసలు విద్యుత్‌శాఖ అధికారులకు ఎప్పుడు కరెంటో వస్తుందో తెలియదని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల ఎకరాల్లో వ్యవసాయం సాగు అవుతుందని, పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులు ధర్నాలు చేస్తుంటే కేసీఆర్‌కు మాత్రం కనపడటం లేదా, అసెంబ్లీ వేదికగా పిచ్చి పిచ్చి ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ కంటికి రైతుల ఆందోళనలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ దిక్కులేదు కానీ దేశం మొత్తం 24గంటల కరెంటు వ్యవసాయానికి ఇస్తాడట, ఆబ్‌కి బార్ కిసాన్ సర్కార్ అని పిచ్చిమాటలు చెబుతు పిట్టల దొర లెక్క టోపీ పెట్టుకుని విమానాల్లో తిరిగి పిట్టల దొర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.

ఇప్పటివరకు రాష్ట్రంలో ఎనిమిదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే 24గంటల కరెంటు ఇవ్వాలని కేసీఆర్‌ను డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌరవ బోయిన సమ్మయ్య, నియోజకవర్గం ఇన్‌చార్జి సంఘాల ఇర్మియ, జిల్లా అధ్యక్షుడు ఊరటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ముసిపట్ల నరేష్, జిల్లా నాయకుడు బక్క జంపన్న పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆసరా పెన్షన్లు: మంత్రి ఎర్రబెల్లి



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగాణలో అర్హులైన లబ్ధిగిరులకు ఆసరా పెన్షన్లు ఇస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడిం చారు. శుక్రవారం ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సభ్యులు గువ్వలబాలరాజు, పద్మాదేవందర్‌రెడ్డి, జాజుల సురేందర్, జాఫర్ హుస్సేన్, దానం నాగేందర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. సాఫ్ట్‌వేర్ సమస్యల వల్ల పెన్షన్లు ఇబ్బంది వస్తున్న చోట సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. ఎక్కడా కూడా ట్రాక్టర్, కారు చూసి పెన్షన్లు ఆపడం లేదన్నారు. వారి ఆర్థిక పరిస్థితిని బట్టే పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. దివ్యాంగులకు నెలనెల మరిన్ని సదరం క్యాంపులను పెట్టే ప్రయత్నంచేస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,08,498 మందికి కొత్తగా పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సంవత్సరానికి పెన్షన్ల కోసం రూ.861 కోట్లు ఇవ్వగా ప్రస్తుతం తెలంగాణాలో రూ.12వేల కోట్లు కేటాయించామన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో గ్రామాల్లో వెయ్యిమంది ఉంటే 60,70 మందికి మాత్రమే పెన్షన్లు అందుతున్నాయన్నారు. తెలంగాణలో వెయ్యిమందికి గ్రామంలో ఆరువందల నుంచి ఏడు వందల మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వస్తే మూడు వేలు ఇస్తామని బిజెపి నాయకులు మాటమాటలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రూ.మూడువేలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో రూ.200 నుంచి రూ.500, అస్సాంలో రూ.250 నుంచి రూ.550, నాగాలాండ్‌లో రూ.200, మిజోరాంలో రూ.300 మాత్రమే ఇస్తున్నారన్నారు. గొప్పలు చెప్పుకునే ఉత్తర్‌ప్రదేవ్‌లో పెన్షన్ రూ.1000, వెయ్యి మోడి, అమిత్ షా సొంత రాష్ట్రాలైన గుజరాత్‌లో వెయ్యి నుంచి రూ.1250 వరకు మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని గుర్తు చేశారు.

### రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదు..

# సిఎం కెసిఆర్ కుటుంబమే పసిడిమయం

### ● బిజెపి నాయకురాలు జీవితారాజశేఖర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అన్నివర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేసేది బిజెపియేనని..రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి బిజెపిని గెలిపించాలని సినీనటి బిజెపి నేత జీవితరాజశేఖర్ కోరారు. జిల్లా కేంద్రంలోని కోటిలింగాల దేవాలయం సమీపంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. బిజెపికి మద్దతుగా 6359199199 నెంబర్‌కు మిస్ కాల్ చేయాలని అమె సూచించారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని కెసిఆర్ కుటుంబం మాత్రం బంగారు కుటుంబంగా మారిం దన్నారు. విదేశాలల్లో బిఆర్ఎస్ నాయకుల పెట్టుబడులను నిరూపించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిద్దిపేటలో జరుగుతున్న అరాచకాలు చూస్తుంటే సినిమా విలన్లు గుర్తుకువస్తున్నారని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి బిఆర్ఎస్ నాయకులు ఫాం హౌస్‌లో దాక్కుంటున్నారని తెలిపారు. కేంద్ర ఇచ్చే నిధులతో డబుల్ బెడ్ ఇండ్లు, రైల్వేలైన్ నిర్మాణం పనులు చేస్తూ తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంలో అవినీతి చోటు చేసుకుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకురాలు జీవితారాజశేఖర్

సిద్దిపేటలో జరుగు తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత తక్కువ అవినీతి ఎక్కువ అన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే కోనో కార్పస్ మొక్కలు తీసివేయించాలన్న అలోచన మంత్రి హరీష్‌రావుకు ఎందుకు రావడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలన్నారు. అనంతరం జీవితరాజశేఖర్ ఇంటింటికి తిరుగుతూ బిజెపికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, వంగ రాంచంద్రారెడ్డి, సొప్పదండి విద్యాసాగర్, ఉడుత మల్లేశం యాదవ్, నరేష్, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# 1,696 గ్రామాల్లో ముగిసిన కంటి వెలుగు

### 33.60 లక్షల మందికి కంటిపరీక్షలు పూర్తి

### 1500 క్యాంపులతో కొనసాగింపు

### 6.76 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 1696 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 1696 గ్రామాల్లో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 33,60,301 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 15,73,809 మంది పురుషులు ఉండగా.. మహిళలు 17,82,633 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనం తరం రాష్ట్ర వ్యాప్తంగా 6,76,732 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 4,60,775 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తిం చారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 22,22,669 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# వైద్యరంగాన్ని సిఎం కెసిఆర్ బలోపేతం చేశారు

### మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** వైద్యం విషయంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ అరవై సంవత్సరాలలో చేయని పనిని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరు సంవత్సరాలలో చేసి చూపించారన్నారు. వైద్య రంగాన్ని బలోపేతం చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణలో మూడు మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవన్నారు. తాము ఒక్క యేడాదిలోనే ఎనిమిది వైద్య కళాశాలలు ప్రారంభించామన్నారు. నాడు 850 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే తెలంగాణ ఏర్పాటు తరువాత 2790కి పెంచుకున్నామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో మెడికల్ కాలేజీలకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి హరీష్‌రావు సమాధానం ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు. వరంగల్ జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిపక్ష సభ్యులున్న సంగారెడ్డి, ములుగులోనూ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు.

కేంద్ర ప్రభుత్వ దేశ వ్యాప్తంగా 150 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తుందన్నారు. కానీ రాష్ట్రానికి మాత్రం ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేశారు. అక్కడ వసతులు లేవని విమర్శించారు. ఐపి లేదు, ఓపి లేదు, ఆపరేషన్లు చేయరన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భువనగిరి జిల్లా దావఖానాలో ప్రాక్టికల్స్ చేసే అవకాశం కల్పించామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మెడికల్ కాలేజీల్లో సీట్లు మూడింతలు పెరిగాయన్నారు. జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారన్నారు. ప్రతి జిల్లాలో నర్సింగ్ కాలేజీ, పారామెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారామెడికల్ కాలేజీల్లో అనే కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. అన్ని దవాఖానలో సిసి కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల రోజుల్లో 1457 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి, మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ లేకుండాచూస్తామన్నారు. ఈ యేడాదిలోనే మెదక్‌కు మెడికల్ కాలేజీ మంజూరు చేయనున్నామన్నారు. అవసరమైన ప్రతి చోట పల్లె, బస్తీ దవాఖానలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## పోడు హక్కు పత్రాల ప్రకటన హర్షణీయం

### ప్రకటించిన హామీని నిలబెట్టుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 11.50 లక్షల ఎకరాలకు పోడు హక్కు పత్రాలు ఇస్తామని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అసెంబ్లీలో ప్రకటించడం పట్ల సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హర్షం ప్రకటించారు. పోడు పట్టాలతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం సంతోషమన్నారు. గత కొంతకాలంగా సీపీఎంతోపాటు కమ్యూనిస్టులు, గిరిజనులు, ప్రజాసంఘాలు చేస్తున్న ఉద్యమ పోరాట ఫలితమేనని అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో సీఎం ఇచ్చిన హామీని ఖచ్చితంగా నిలబెట్టుకోవాలని .. వెంటనే పోడు హక్కు పత్రాల పంపిణీ అమలు జరిగేలా చూడాలన్నారు. గిరిజనులు అడవులను ఆక్రమిస్తే పోడు పట్టాలను రద్దు చేస్తామని సీఎం హెచ్చరించారని.. వాస్తవానికి అడవులను స్మగ్లర్లు, అవినీతి అటవీ అధికారులు, రాజకీయ నాయకుల అండతో నాశనం చేస్తున్నారని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల వల్ల అటవీ భూములు నాశనం కావడం లేదన్నారు. ఒకపక్క తెలంగాణలో గ్రీన్ కవర్‌పెరిగిందని.. అడవి పెరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చెబుతున్నదానికి విరుద్ధంగా గిరిజనులే అడవులను నాశనం చేస్తున్నారని మాట్లాడటం సరైంది కాదన్నారు.



## సుచిత్ర సర్కిల్ వద్ద మానేపల్లి జ్యూయెలరీ స్టోర్

### ప్రారంభించిన నటి స్నేహాశెట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే అభరణాల బ్రాండ్‌గా గుర్తింపు పొందిన మానేపల్లి జ్యూయలర్స్ ఇప్పుడు తమ 6వ ప్రత్యేక అభరణాల షోరూంను హైదరాబాద్ సుచిత్ర సర్కిల్ వద్ద ప్రారంభించింది. ఈ ప్రత్యేక అభరణాల షోరూంను మానేపల్లి జ్యూయలరీస్ సిఎండి మానేపల్లి రామారావు నటి స్నేహా శెట్టితో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా తమ ప్రత్యేక వివాహ, వధువుల అభరణాలను సైతం మానేపల్లి జ్యూయలరీస్ విడుదల చేసింది. ఈ అభరణాలను నటి స్నేహా శెట్టి ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మానేపల్లి జ్యూయలరీస్ డైరక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపీకృష్ణ మాట్లాడుతూ సుచిత్ర సర్కిల్ వద్ద అభరణాల షోరూంను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివాహ అభరణాలతో పాటు, ఈ షోరూంలో ప్రత్యేకగా వజ్రాల అభరణాలు, లైట్ వెయిట్ గోల్డ్ జ్యూయలరీ, సంప్రదాయ అభరణాలు కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.

అసెంబ్లీ మీడియా పాయింట్ ..

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలి

### మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ,ఎస్టీ జాబితాల్లో చేర్చాయని పేర్కొన్నారు. ఎస్టీజాబితాల్లో చేర్చాలని 1956 నుంచి పోరాటాలు చేస్తున్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన చెల్లప్ప కమిషన్ రిపోర్టు ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని వెల్లడించారు. తదుపరి ప్రక్రియ కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బోయలను న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీజాబితాలో చేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### అసెంబ్లీ ప్రాంగణంలో కన్నీరు పెట్టుకున్న

## స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తన పుట్టిన రోజున అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బోరున ఏడ్చారు. పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మొక్క నాటారు. మొక్క నాటుతుండగా తన చిన్న నాటి స్నేహితుడు మరణించినట్లు సమాచారం వచ్చింది. దీంతో అక్కడే బోరున ఏడ్చారు. తన స్నేహితుడు మృతి కారణంగా పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ముందుగానే ఏర్పాటు చేసిన కార్యక్రమం చేయడంతో స్పీకర్ మొక్క నాటారు. అంతకు ముందు అమ్మవారి ఆలయంలో స్పీకర్ పూజలు నిర్వహించారు. తన స్నేహితుడు చనిపోవడంతో ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజకవర్గంలో జన్మదిన వేడుకలు రద్దు చేసినట్లు తెలిపారు. అంతకు ముందు స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రులు,సభ్యులు మాట్లాడారు. అంతకు ముందు స్పీకర్ ఛాంబర్‌కు సిఎం కెసిఆర్‌తో పాటు పలువురు మంత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిలర్

### నాకు హైదరాబాద్‌లో సెంటుభూమి ఉందని నిరూపించినా రాజకీయ సన్యాసం: మాజీమంత్రి రెడ్యానాయక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి రెడ్యా నాయక్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు. హైదరాబాద్‌లో భూముల కోసం పార్టీ మారారని రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్దిసుదర్శన్‌రెడ్డి, హరిప్రియ, శంకర్‌నాయక్‌లతో కలసి మాట్లాడారు. తనకు గానీ, తనకూతురుకు గానీ హైదరాబాద్‌లో సెంట్ భూమి కూడా లేదన్నారు. గతంలో కొంత భూమి ఉండగా దానిని విక్రయించామని స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే భూమిపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారని అన్నారు. హైదరాబాద్‌లో భూమి ఉన్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి నిరూపించకుంటే పది చెప్పు దెబ్బలు తింటాడా అని అన్నారు. డోర్నకల్ ప్రజలకు తన నీతి నిజాయితీ ఏమిటో తెలుసని పేర్కొన్నారు. పిసిసి పదవిని డబ్బుతో కొనుకుని కాంగ్రెస్‌ను భ్రష్టు పట్టించాడని విమర్శించారు. రేవంత్ పిసిసి అయ్యాక వచ్చిన రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయిందని ఆరోపించారు. గోడలకు రంగు లేసుకునే రేవంత్‌రెడ్డి వేలకోట్ల శ్రీమంతుడు ఎలా అయ్యాడని ప్రశ్నించారు.

## వైశాలి కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డిపై పిడి యాక్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** బిడిఎస్ విద్యార్థి వైశాలి కిడ్నాప్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న నవీన్‌రెడ్డిపై పోలీసులు పీడీయాక్ట్ కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు నవీన్‌రెడ్డిపై ఆదిబట్ల పిఎస్‌లో 5కేసులు నమోదు అయినట్లు రాచకొండ సిపి చౌహాన్ పేర్కొన్నారు. అతడిపై పీడీయాక్ట్ నమోదు చేసినట్లు చెప్పారు. బిడిఎస్ విద్యార్థిని అయిన వైశాలిని నవీన్‌రెడ్డి గతేడాది డిసెంబర్‌లో కిడ్నాప్ చేశాడు. తనని పెళ్లి చేసుకోవాలని ఆమెను ఇబ్బందులకు గురిచేశాడు. నవీన్‌రెడ్డితో పాటు మరో 40మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నవీన్‌రెడ్డిని గోవాలో అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత హైదరాబాద్‌కు తరలించారు. వైశాలి ఫొటోలు మార్ఫింగ్ చేసి నకిలీ ఖాతాలతో వాటిని షేర్ చేసినట్లు పేర్కొన్నారు.

# ఇక రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు



### గగన్‌యాన్‌కు ముందస్తుగా విభిన్న ప్రయోగాలు
### షార్ నుంచి త్వరలో ఎల్‌వీఎం-3 ప్రయోగంతో 36 విదేశీ ఉపగ్రహాలు
### ఎస్ఎస్ఎల్‌వి-డి2 విజయం తర్వాత ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడి



శుక్రవారం షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, రాకెట్ ప్రయోగాన్ని వీక్షిస్తున్న జనం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ ఇకపై రీయూజబుల్ రాకెట్ల పరిశోధనలు కొనసాగిస్తుందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం శ్రీహరికోటలో ఎస్ఎస్ఎల్‌వి డి-2 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఆయన ప్రసంగించారు. ఎస్ఎస్ఎల్‌వి డి2 ప్రయోగ విజయం ఇస్రోకు ఒక సరికొత్త మలుపుగా అభివర్ణించారు. ఈ ప్రయోగ విజయంలో పాలుపంచుకున్న ఇస్రో బృందంతో పాటు ఎన్ఎస్ఐఎల్, స్పేస్ కిడ్స్, విద్యార్థినులను ఆయన అభినందనలతో ముంచెత్తారు. భవిష్యత్ ప్రయోగాల గురించి ఛైర్మన్ మాట్లాడుతూ త్వరలోనే రీయూజబుల్ రాకెట్ల తయారీపై దృష్టి పెడుతున్నామన్నారు. బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గలో ఆర్ఎల్‌వి ప్రయోగంతో రీయూజబుల్ టెక్నాలజీకి మరింత దగ్గరవుతామన్నారు. ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టుకు ముందు మరిన్ని పరీక్షలు, ప్రయోగాలు ఉంటాయని సోమనాథ్ చెప్పారు. 2023 ప్రారంభంలోనే శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాలు జరిపే అవకాశాన్ని సోమనాథ్ స్పష్టం చేశారు. మార్చి నెల మధ్యలో ఎల్‌వీఎం-3 భారీ రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం ఉంటుందని, అనంతరం పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తామన్నారు. ఈ రాకెట్ ప్రయోగం షార్‌లో నూతనంగా నిర్మించిన పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని అందుబాటులోకి తీసుకొస్తామని సోమనాథ్ వెల్లడించారు. జిఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా నావిక్ ఉపగ్రహాల ప్రయోగాలు ఉంటాయని, నావిక్‌లో మరో సిరీస్ మొదలవుతుందన్నారు. వచ్చే రోజుల్లో ఇస్రో ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారా ఎన్నో వాణిజ్య ఉపగ్రహాలనుప్రయోగించుకునే అవకాశం శుక్ర వారం ప్రయోగంద్వారా తమకు లభించినట్లు చెప్పారు.

**ఎస్ఎస్ఎల్‌వి-డి2 ఒక స్మార్ట్ కిడ్: షార్ డైరెక్టర్**

ఎస్ఎస్ఎల్‌వి-డి2 రాకెట్ తమకు ఒక స్మార్ట్ కిడ్ లాంటిదని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. షార్‌లో శుక్రవారం చక్కటి వాతావరణం మధ్య రాకెట్ ప్రయోగాన్ని కన్నులపండువగా చేపట్టినట్లు ఆయన వివరించారు. వెహికల్ డైరెక్టర్ ఎస్.ఎస్.వినోద్ మాట్లాడుతూ 2018లో మొదలుపెట్టిన ఎస్ఎస్ఎల్‌వి సిరీస్ ఇప్పటికి ఒక గమ్యానికి చేరుకుందని, గత ఏడాది ఎదురైన తప్పులను సరిదిద్దుకొని కొవిడ్ అవాంతరాలను అధిగమించి ఎల్‌పిఎస్‌సిడి2ను విజయవంతంగా ప్రయోగించగలిగామన్నారు. ఇస్రోకుటుంబతో పాటు తన కుటుంబం, ప్రత్యేకించి తన భార్య సహకారం ఇందులో ఉందని, తాను మూడు వారాల పాటు అనారోగ్యం పాలైతే కంటికి రెప్పలా ఆమె చూసుకుందన్నారు. శాటిలైట్ డైరెక్టర్ రవి చంద్రబాబు తన ప్రసంగంలో ఖచ్చితమైన ఆర్బిట్‌లో మూడు ఉపగ్రహాలను చేర్చగలిగామని, ఈ ఉపగ్రహాలు ఉత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. భవిష్యత్‌లో ఈ రాకెట్ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ వి.నారాయణన్ మాట్లాడుతూ 6వ తరహా రాకెట్‌ను అభివృద్ధి చేశామని, దాని పని తనం ఎంతో అద్భుతంగా ఉందని చెప్పారు. విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్‌నాయర్ మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ఉపగ్రహాలు అంతరిక్షంలోకి పంపించడానికి త్వరగా రూ పొందించుకునే అవకాశం ఉన్న ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ల ద్వారానే సాధ్యమవుతుందనిచెప్పారు. యూఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం. శంకరన్ తన ప్రసంగంలో 2023 ఆరంభంలోనే ఈ మూడు పేలోడ్ల పనితీరు తమకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ఎస్‌పిసి డైరెక్టర్ నితేష్ ఎన్. దేశాయ్ తన ప్రసంగంలో డిమాండ్‌ను బట్టి వాణిజ్య ప్రయోజనాలకోసం ఎన్నో ఉపగ్రహాలను ప్రయోగించుకోవడానికి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు ఉపయోగపడతాయని, ఎన్నో వాణిజ్య అవకాశాలు లభిస్తాయని ఆకాంక్షించారు. ఐఐఎస్‌యు శ్యామ్‌దయాళ్‌దేవ్ తన ప్రసంగంలో పక్కాగా ఎస్ఎస్ఎల్‌డిడి2ను లాంచ్ చేశామని, ఆర్బిట్‌లో ఖచ్చితమైన పనితీరును కనబరుస్తుందని వివరించారు.

## పలు సామాజికవర్గాలను ఎస్టీల్లో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం

### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యేలు, ఆయా సంఘాల నేతల ధన్యావాదాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** రాష్ట్రంలోని పలు సామాజిక వర్గాలను ఎస్టీల్లో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. వాల్మీకి బోయలు,పెద్ద బోయలు,ఖాయితీ లంబాడాలు,మాలి సహ బేదర్,కిరాతక,నిషాది,భాట్ మధురాలు,చమర్ మధురాలు,చుండువాళ్ల, తలయారీ కులాలను ఎస్టీల్లో చేరుస్తూ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు, ఆయా కుల సంఘాల నేతలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును అసెంబ్లీలోని సిఎం ఛాంబర్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీలో చేర్చుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని పంపించామని మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు సభల్లో వెల్లడించారు.



వాల్మీకి బోయలను కొన్ని రాష్ట్రాలు ఎస్సీలుగా, ఎస్టీలుగా చేర్చారని గుర్తు చేశారు. 1956 నుంచి తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయలు పోరాటం చేస్తున్నారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో వారిని ఎస్టీలో చేర్చాలని ఉద్యమాలు కూడా జరిగాయని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత చెల్లప్ప కమిషన్ ఏర్పాటు చేశామని మంత్రులు తెలిపారు. ఈ జాతి గురించి సమగ్రంగా ఆలోచించిన సిఎం కెసిఆర్ ఎస్టీలోకి చేర్చుతూ... అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువగా ఈ సమస్య ఉందని... కెసిఆర్ మాత్రమే వారికి న్యాయం చేశారని పేర్కొన్నారు.ఇదే విషయంపై కేంద్రం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఎంను కలిసి ధన్యవాదాలు తెలిపిన వారిలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు గద్వాల కృష్ణ మోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.అబ్రహాం, దేవకద్ర ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సహ ఇతర ప్రాంతాల నేతలు, ఆయా నియోజకవర్గాలకు చెందిన నేతలు ఉన్నారు.

## అంతా నష్టమే..

>> కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని, కానీ ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రం కత్తికట్టినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏ ప్రధాని చేయని విధంగా మోడీ నేత కార్మికుల పొట్ట కొట్టారని, నేత ఉత్పత్తులపై 5 శాతం పన్ను వేశారని మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా, లక్షల ఉత్తరాలు రాసినా ఫలితం లేదని చెప్పారు. అంతేకాకుండా 5 శాతం పన్నును 12 శాతం వేసి నేత కార్మికులను చావగొట్టాలనే ఆలోచన చేస్తోందన్నారు. ఇకనైనా 5 శాతం పన్నును విరమించుకోవాలని ఉద్బోదించారు. కేంద్రం ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న హ్యాండీ క్రాఫ్ట్స్ బోర్డు రద్దు, ఆల్ ఇండియా పవర్ లూమ్ బోర్డు, జాతీయ హ్యాండ్ లూమ్ బోర్డులను రద్దు చేసిందన్నారు. జూట్ బోర్డు హైదరాబాద్‌లో ఉండగా దానికి సంబంధించిన కార్యాలయాన్ని తొలగించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన లాంబార్డ్ హెల్త్ ఇన్స్యూరెన్స్, భూంకార్ బీమా యోజన, హౌస్ కంషెడ్ పథకాలు రద్దు చేసిందని తెలిపారు. నేతన్నల పిల్లల భవిష్యత్ కోసం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని పదిసార్లు కోరినా, ముఖ్యమంత్రి కెసిఆర్ విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యమన్నారు. నేషనల్ టెక్స్‌టైల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కావాలని కోరినా స్పందన లేదని తెలిపారు. సిరిసిల్లాకు మెగా పవర్ లూం క్లస్టర్‌ను మంజూరు చేయాలని, జమ్మికుంట, కమలాపూర్‌కు హ్యాండ్‌లూం క్లస్టర్లు ఏర్పాలు చేయాలని మొరపెట్టుకున్నా కేంద్రం స్పందించ లేదని విమర్శించారు. ఈ విధంగా కేంద్రం నేతన్నలకు వాతలు పెడుతూ పోతుంటే, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు తీసుకువస్తోందని వివరించారు. ఇందులో భాగంగా చేనేత మిత్ర కింద నూలు, రసాయనాలపై 50 శాతం సబ్సిడీ ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అలాగే చేనేతకు చేయూత పథకంతో కార్మికునికి సామాజిక భద్రత, వపర్‌లూం కార్మికుల కోసం థ్రిఫ్ట్ పథకం తెచ్చి 100 కోట్ల రూపాయలు కేటాయించి, కరోనా సమయంలో 25 వేల కార్మికులకు లాభం చేకూర్చామని తెలియచేశారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా 39 కోట్ల రూపాల మేర రుణాలు మాఫీ చేశామని పేర్కొన్నారు. బీమా కింద 5 లక్షల పరిహారం, అవార్డు సైతం ఇస్తున్నామన్నారు. ఇందువల్లే సూరత్, గుజరాత్ వంటి ప్రాంతలకు వలస పోయిన నేత కార్మికులు తాము తీసుకున్న చర్యల కారణంగా ఇప్పుడు ఒనర్లుగా తిరిగి వచ్చారని చెప్పారు.

**సింగరేణిపై నిలదీయాలి**

సింగరేణికి గనులు ఎందుకు ఇవ్వరో కేంద్రాన్ని నిలదీయాలని బిజెపి నేతలకు సూచించారు. సింగరేణి విషయంలో కేంద్రం విధానం ఏమిటన్నారు. కేంద్రం రాష్ట్రాలు, డిస్కంలకు ఉత్తరాలు రాసి దేశీయ బొగ్గును కొనవద్దని,25 శాతం ఖర్చయినా విదేశాల నుండి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రెట్లు విలువైన బొగ్గును దిగుమతి చేసుకోవాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం ఎవరి కోసం, ఎవరి ప్రయోజనాల కోసం చేసిందో చెప్పాలని నిలదీశారు. ప్రధాని మోదీ ఆస్ట్రేలియాకు పోగానే ఆయన దోస్తుకు పెద్ద బొగ్గు గని రెండు నెలల్లో వస్తుందని, ఇండోనేషియాకు వెళితే నెల రోజుల్లోనే మళ్లీ దోస్తుకు బొగ్గు గనులు వస్తాయని పేర్కొన్నారు. ఇవాళ దేశంలో ఒకరి కోసం పనిచే ప్రభుత్వం ఉందని, ప్రజల కోసం కాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కోల్ ఇండియా కంటే సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. సింగరేణి అధ్వర్యంలో పనిచేస్తున్న జెన్‌కో, బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6 శాతం పీఎల్‌ఎఫ్‌తో దేశంలో అన్ని సంస్థల కంటే అత్యధిక పీఎల్‌ఎఫ్ సాధిస్తోందని చెప్పారు. కేంద్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి పెద్ద వారికి 13 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ రోజు విశాఖ ఉక్కును తుక్కుకు అమ్మివేస్తోందని మండిపడ్డారు. లాభాల్లో ఉనన సంస్థను నష్టాల్లోకి తెచ్చి వాటిని అమ్మివేస్తోందని, ఈ విధంగానే సింగరేణినికూడా ప్రైవేటు పరం చేసే ప్రయత్నాలు చేస్తోందని అరోపించారు. గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు గనులు నామినేషన్ బేసిస్‌న ఇచ్చి, తెలంగాణకు మాత్రం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.

**ఐటీలో తెలంగాణలో 4.50 లక్షల ఉద్యోగాలు**

దేశ వ్యాప్తంగా గత ఏడాది ఐటీ రంగంలో 4.50 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలిగితే ఒక్క తెలంగాణలోనే 4.50 లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఐటీలో కొత్త ఉద్యోగాల్లో హైదరాబాద్ బెంగుళూరునే దాటిపోయిందని తెలిపారు. తెలంగాణలో ఐటీ పరిశ్రమ ఉజ్వలంగా వెలిగిపోతోందన్నారు. సూల్తాన్‌పూర్‌లో మెడికల్‌కు సంబంధించి అతి పెద్ద స్టంట్ పరిశ్రమ వచ్చిందని చెప్పారు. గూగుల్ మ్యాప్‌ల సాయంతో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన వివిధ పరిశ్రమల ఫొటోలను అసెంబ్లీలో ప్రదర్శించారు. ఐటీ రంగంలో హైదరాబాద్ బెంగుళూరుకు గట్టి పోటీ ఇస్తోందన్నారు. 2014లో తెలంగాణ ఐటీ రంగంలో 3.23 లక్షల ఉద్యోగులు ఉంటే, ఇప్పుడు 8.70 లక్షల మందికి చేరుకుందని తెలిపారు. ఐటీఐఆర్‌ను మంజూరు చేయాలని కేంద్రాన్ని పదేపదే అడిగితే మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం దేశంలోని 5 ప్రాంతాల్లో ఐటీఐఆర్‌ను ప్రతిపాదించగా, తెలంగాణ, కర్నాటకు మంజూరు చేసిందని అయితే, తదుపరి బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత తెలంగాణపై కక్షకట్టి, కత్తి కట్టి వాటిని రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ నిర్ణయంతో తెలంగాణ యువత నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఒక్క హైదరాబాదులోనే కాకుండా తెలంగాణ మొత్తం ఐటీ రంగాన్ని విస్తరింప చేశామని తెలిపారు. కరీంనగర్‌లో ఐటీ టవర్, ఖమ్మంలో, నిజామాబాద్,సిద్ధిపేట్, నల్లగొండ తదితర ప్రాంతాల్లో ఐటీ హబ్‌లను ఏర్పాలు చేస్తున్నామని తెలిపారు. అమెజాన్ క్యాంప్ ప్రపంచంలోనే అతి పెద్దది తెలంగాణలో వచ్చిందిన, అలాగే ఎనోన ప్రముఖ కంపెనీలు హైదరాబాద్, చుట్ట పక్కల ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇందుల్లే 55 వేల కోట్ల రూపాయల మేర జరిగే ఎగుమతులు ఇప్పుడు 1.83 కోట్ల రూపాయలకు పెరిగాయని వివరించారు. అలాగే ఐటీ రంగంలో దేశవృద్ధి రేటు 19శాతం ఉండగా, తెలంగాణ వృద్ధిరేటు 26 శాతంగా ఉందని తెలిపారు.

### ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే: వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై వెచ్చిస్తూ ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని, ఈ విషయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు,కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో పార్లమెంట్ సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణపై కొన్ని రాష్ట్రాలు గాడితప్పి వ్యవహరి స్తున్నా యని, ఉచితాల ప్రకటనలు చేస్తున్నా యని, ఇది ప్రమాదకరమని,పక్క దేశాల ఆర్థిక దుస్థితిని గమనించాలని చేసిన వ్యాఖ్యలపై వినోద్ స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం మాత్రం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తోందని, చేసిన చేస్తున్న అప్పులను భవిష్యత్ తరాల కోసం ఆస్తులుగా తయారు చేస్తోం దని ఆయన స్పష్టం చేశారు. అప్పులను కేవలం క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై వెచ్చిస్తోందని, రానున్న రోజుల్లో పదింతలు రెట్టింపు విలువను చేయనుందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 14,169 మెగావాట్లకు చేరిన పీక్ డిమాండ్

### వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ కొనసాగింపు తథ్యం
### అసెంబ్లీలో విద్యుత్ శాఖ పద్దును ప్రవేశపెట్టిన జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 10:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నంత వరకు వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని రాష్ట్ర విద్యుత్ సరఫరా శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందించడంలో ఎటువంటి రాజీ ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను తొమ్మిదివేల నాలుగు వందల ఎనభై ఆరు కోట్ల తొంబయి రెండు లక్షల పదమూడు వేల రూపాయలతో ఇంధన శాఖ పద్దును శుక్రవారం సాయంత్రం సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ మరో నెల రోజులకు చేరాల్సిన పీక్ డిమాండ్ నెల రోజుల ముందుకు అంటే ఈ పద్దు ప్రవేశ పెట్టె సమయానికి 14,169 మేగావాట్లకు చేరిందని ఆయన ప్రకటించారు. పీక్ డిమాండ్ 18,000 మేగావాట్లకు



చేరుకున్నా సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన తెలిపారు.పీక్ డిమాండ్ 14,169 మెగావాట్లకు చేరింది అంటేనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో ఎటువంటి అద్భుతమైన విజయాలు నమోదు చేసుకుందనేది ఇట్టే తేలిపోతుందన్నారు. సిఎం కెసిఆర్ దార్శనికతకు విద్యుత్ రంగంలో విజయాలే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యుత్ రంగంలో విజయాల వెనుక ఆయా సంస్థల యాజమాన్యాల,సిబ్బంది,శ్రమ ఉందంటూ ఆయన ప్రశంశించారు. అటువంటి సంస్థలకు సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం 10,600 కోట్లు అందించి ప్రోత్సహిస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలంగాణను చీకట్లోకి నెట్టేందుకు కేంద్రం కుట్రలకు తెర లేపిందని ఆయన ఆరోపించారు.

# నరకయాతనకు 'ఫార్ములా'!

>> పోలీసులు ఇదే సమయంలో దీనికి అనుబంధంగా వుండే ఇతర మార్గాలలో మంత్రులు, విఐపిల రాకపోకలను పురస్కరించుకుని ప్రతీ గంటకు ఓ సారి పది నిమిషాల పాటు ట్రాఫిక్‌ను ఎక్కడపడితే అక్కడ ఆపివేస్తుండడం ట్రాఫిక్ జాంను మరింత పెరిగి ఆఖరుకు అంబులెన్స్‌లు కూడా వెళ్లేందుకు వీల్లేకుండా మా రింది. ఫార్ములా 3 కార్ రేస్ ఆదివారం వరకు కొనసాగనుండడంతో ట్రాఫిక్ వెతలు మరో రెండు రోజులు తప్పేలాలేవు. సర్కారు చర్యల కారణంగా ఏర్పడ్డ ఈ ట్రాఫిక్ జాంపై వాహనదారులు మండిపడుతున్నారు. ప్రభుత్వం కార్ రేస్ నిర్వహించాలనుకుంటే శివార్లలో ఎక్కడైనా సర్కారు స్థలంలో ట్రాక్ ఏర్పాటు చేసి అక్కడ రేసింగ్ నిర్వహించివుంటే నగర వాసులకు ఈ నరకయాతన వుండేది కాదని వారంటున్నారు.

హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల విస్తీర్ణం, వైశాల్యం, వాహనాల రద్దీ గురించి అందరికి తెలిసిందే. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా ఆ ప్రాంతంతో పాటు దా నికి అనుబంధంగా వుండే రోడ్లపై గంటల తరబడి ట్రాఫిక్ జాంలు తప్పవనేది విదితమే. నగరంలో జరిగే ధర్నాలు, ర్యాలీలు, ఎన్నికల నామినేషన్లు, ఆందోళనలు, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ జాంలు తలెత్తుతుండడం చూస్తూనే వున్నాం. వీటి కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు ఇక్కడి రహదా రులపై ప్రయాణించే వాహనదారుల కష్టాలు జగమెరిగినదే. కానీ వీటన్నింటికంటే భిన్నంగా నగరంలోని నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్క్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో 2.8 కిలోమీటర్ల మార్గంలో గత ఏడాది నవంబర్ నెల నుంచి ఇప్పటి వరకు వరుసగా రెండుసార్లు ఫార్ములా 3 కార్ రేస్ పోటీలను సర్కారు అట్టహాసంగా నిర్వహించింది. ప్రస్తుతం మూడవ రేసింగ్ జరుగుతుండగా ఆదివారంతో ఇది ముగియనుంది. ఈ రేసింగ్ వల్ల సర్కారుకు పేరు ప్రతిష్టలు వచ్చే విషయం ఎలా వున్నా నగరం నడిబొడ్డు న, హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల మధ్య రాకపోకలు సాగేంచేందుకు వున్న ఏకైక ప్రధాన మార్గం వున్న ప్రాంతంలో రోజుల తరబడి ముఖ్యమైన రహదారులను మూసి వేయడంవల్ల తలెత్తే పరిస్థితులను ముందుగా అంచనా వేయడంలో పోలీసులు విఫలమయ్యారని చెప్పాలి. ఈ నేపథ్యంలోనే నగరంలోని ఐదు ప్రధాన మార్గాలలో మొదటిదైన మోజంజాహీ మార్కెట్, లక్డికాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట మార్గంలో నాలుగు రోజులుగా ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. ఈ మార్గం లో ఒక గంట పాటు ట్రాఫిక్ జాం అయితేనే కనాకతిగా వుంటుండగా అటువంటిది నాలుగు రోజులుగా గంటల తరబడి ట్రాఫిక్ జాంలు అవుతున్నా అధికారులు చోద్యం చూస్తుండడంపై ఆయా ప్రాంతాల ప్రజలతో పాటు వాహనదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ మార్గానికి అనుబంధంగా అసెంబ్లీ, రవీంద్ర భారతి, లక్డికాపూల్ చౌర స్తా, ఇదే ప్రాంతంలోని గంగా జమున చౌరస్తా, ఖైరతాబాద్ చౌరస్తా, ఎర్రమంజిల్ చౌరస్తాలు వున్నాయి. ప్రధాన మార్గానికి అనుబంధంగా వున్న ఖైరతాబాద్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మార్గ్‌ను ఇప్పుడు మూసివేశారు. ఇదే సమయంలో అక్కడి నుంచి వచ్చే మార్గాన్ని మూసివేశారు. వీటి పక్కనే వున్న సంజీవయ్య పార్క్, నెక్లెస్‌రోడ్‌ను మూసివేశారు. వీటితో పాటు ఇక్బాల్ మినార్ నుంచి లిబర్టి వెళ్లే మార్గాన్ని మూసివేశారు. ఫార్ములా 3 కార్ రేస్ పుణ్యమాని ఒక ప్రధాన మార్గానికి అనుబంధంగా వున్న ఇతర రహదారులను రోజుల తరబడి మూసివేయడంతో ఆ రహదారులపై వెళ్లే వాహనాల రద్దీ అంతా మోజం జాహీ మార్కెట్, పంజాగుట్ట ప్రధాన మార్గంపై ఒ క్కసారిగా పడడంతో ఈ మార్గం వాహనాల రద్దీతో క్రిక్కిరిసి పోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే మోజం జాహీ మార్కెట్, పంజాగుట్ట మార్గంలో ఫార్ములా 3 కార్ రేస్ మొదలయ్యాక ఆంక్షల సమయంలో ట్రాఫిక్ జాంలు లేని రోజంటే అతిశయోక్తి కాదు. ఇక ఫార్ములా 3 రేస్ జోరుగానే సాగుతుండడం, ఈ రేస్ సాఫీగా సాగేందుకు పోలీసు, పౌర విభాగాలు భారీగానే ఏర్పాట్లు చేసినా దీని కారణంగా సచివాలయంతో పాటు దాని పరిసరాలలోనాలుగు రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఫార్ములా 3 రేస్ కారణంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ ఫ్లై ఓవర్ మార్గాలతో పాటు తెలుగుతల్లి జంక్షన్ మార్గాన్ని కూడా మూసివేయడంతో వాహన దారులు నానా అవస్థలు పడ్డారు. దీని ప్రభావంగా నగరంలోని ప్రధాన మార్గాలలో ఒకటైన మోజంజాహీ మార్కెట్, పంజాగుట్ట మార్గంతో పాటు ట్యాంక్‌బండ్ మార్గం, బేగంపేట్, పంజాగుట్ట మార్గం, మాసాబ్ ట్యాంక్ నుంచి లక్డికాపూల్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మార్గం, బషీర్‌బాగ్, లిబర్టి మార్గం, పంజాగుట్ట, బంజారాహి ల్స్, మెహదీపట్నం, జూబ్లీహిల్స్ మార్గాలలోనూ భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ట్రాఫిక్ జాంల సమయంలో వాహనాలు అడుగు ముందుకు వేసేందుకు ఐదు నుంచి పది నిమిషాలు పట్టిందంటే పరిస్థితి తీవ్రతను ఊహించుకోవచ్చు. ముఖ్యంగా లక్డికాపూల్ కూడలి, రవీంద్ర భారతి, ఇక్బాల్ మినార్ కూడలి, ఖైరతాబాద్ జంక్షన్‌లలో వాహనాలు క్రిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ ఆంక్షల గురించి ముందుగా తెలిసిన వారు వేరే మార్గాలలో వెళ్లి కొంతమేర ఉపశమనం పొందగా, ఈ విషయం తెలియని వా రు, తప్పనిసరిగా ఇదే మార్గాలలోనే వెళ్లాల్సిన వారు ట్రాఫిక్ జాంలో ఇరుక్కుని నరకయాతన అనుభవించారు. కాగా కార్ల రేస్ ఆదివారం వరకు జరగనుండడంతో ట్రా ఫిక్ జాంలు మరో రెండు రోజుల పాటు వుండనుంది. కాగా శుక్రవారం నాడు కార్ల రేసింగ్ ప్రాక్టీస్ జరుగుతుండగా సచివాలయం వద్ద ట్రాఫిక్ జాంలో చిక్కుకున్న వాహనదారులు ఆగ్రహంతో బారికేడ్లను పక్కకు నెట్టేసి దూసుకుపోవడంతో రేసింగ్ కొద్దిసేపు ఆగిపోయింది. అయితే పోలీసులు వెంటనే రంగంలో దిగి పరిస్థితిని చక్కది ద్దారు.

**శివార్లలో ట్రాక్ ఏర్పాటు చేసి రేసింగ్ నిర్వహించి వుంటే బాగుండేదంటున్న ప్రజలు**

ఇదిలావుండగా నగరంలో ఫార్ములా 3 కార్ రేస్ కారణంగా నాలుగు రోజులుగా అనేక మార్గాలలో తలెత్తిన ట్రాఫిక్ జాంలతో వాహనదారులు విలవిలలాడిపోయారు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించక పోవడం వల్ల ఈ సమస్య వచ్చిందని వాహనదారులు మండి పడుతున్నారు. హైదరాబాద్ నడి మధ్యన ట్రాఫిక్ రద్దీ వుండే మార్గాలను రోజుల తరబడి మూసివేసి కార్ల రేసింగ్ నిర్వహించడం ఏమిటని వాహనదారులతో పాటు ప్రజలు కూడా సర్కారును సూటిగా ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ మధ్యన నిర్వహించే బదులు శివార్లలో ఏదైనా ఒకచోట అవుటర్ రింగు రోడ్డు సమీపంలో ప్రభుత్వ స్థలంలో ప్రత్యేకంగా ట్రాక్ ఏర్పాటు చేసి కార్ల రేసింగ్ నిర్వహించి వుంటే బాగుండేదని వారంటున్నారు. ఈ విషయంలో ఇకనైనా సర్కారు ఆలోచించాలని వారు కోరుతున్నారు.

# రాజమౌళితో స్టీవెన్ స్పీల్‌బర్గ్ లైవ్ వీడియో

ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్ అందరికీ తెలిసిందే. అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సైతం దక్కించుకుంటోంది.. ఇండియానా జోన్స్, జురాసిక్ పార్క్, వంటి భారీ సినిమాలను తెరకెక్కించిన స్టీవెన్ స్పీల్‌బర్గ్





రాజమౌళిపై ప్రశంసలు కురిపించిన సంగతి విదితమే. ఇదిలా ఉండగా తాజాగా వీరిద్దరూ కలిసి ఒక వీడియో లైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పీల్‌బర్గ్ తాజాగా తెరకెక్కించిన ది పాటెల్ మాన్స్ మూవీకి సంబంధించి జరిగిన ఈలైవ్‌లో మరోసారి రాజమౌళిని ప్రశంసించారు. వీరిద్దరి వీడియో లైవ్‌ను శుక్రవారం రాత్రి యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు. ఇందులో ఆర్ఆర్ఆర్ మూవీ అద్భుతంగా ఉందని, నేను ఎంతో ఎంజాయ్ చేశానని రాజమౌళితో స్పీల్‌బర్గ్ పేర్కొన్నారు. దీంతో రాజమౌళి స్పందిస్తూ ఈ వీడియోను ఆపేసి డ్యాన్స్ చేయాలని అన్పిస్తోందని అన్నారు. వీరిద్దరి సంభాషణల వీడియోను ప్రముఖ రిలయెన్స్ ఎంటర్‌టైనర్‌మెంట్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రిలీజై మంచి వ్యూస్‌ను దక్కించుకుంటోంది.



'అమిగోస్' మూవీ గ్రాండ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో హీరో నందమూరి కళ్యాణ్‌రామ్, తదితరులు

# 'ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు' కోసం వెయిట్ చేస్తున్నా: గోపీచంద్ మలినేని

యూత్, మెసేజ్ , ఫ్యామిలీ కథా చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలి చిన స్టార్ డైరెక్టర్ ఎస్వీకృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం ఆర్గానిక్ మామ, హైబ్రిడ్ అల్లుడు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్, ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై కోనేరు కల్పిన నిర్మిస్తున్న ఈ చిత్రంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్ మృణాళిని హీరోహీరోయిన్లుగా నటిస్తు న్నారు.. ఇతర ముఖ్యపాత్రల్లో ప్రముఖ నటీనటులు నటిస్తు న్నారు. ఈచిత్రానికి కృష్ణారెడ్డి మాటల కూడ రాయటం విశేషం.. తుది దశ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈచిత్రానికి సంబంధించిన రెండో లిరికల్ ..నమ్ము కోరా.. సాంగ్ ను విడుదల చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్ర మంలో సి.కల్యాణ్ తనయుడు వరుణ్‌కుమార్ అతిథులకు పుష్పగుచ్చం ఇచ్చి వేదిక మీదకు ఆహ్వానించారు.. ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు గోపీచంద్ మలినేని పాల్గొన్నారు.. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు.. కృష్ణారెడ్డిగారిసినిమాలు అంటే తెలుగు ప్రేక్షకుల్లో ఒక క్రేజ్ ఉందన్నారు. ఆయన సినిమాలను నేను నెల్లూరులో చదువుకునే రోజుల్లో రిపీట్‌గా చూసేవాడినని అన్నారు. దర్శకుల పేరు




చూసి సినిమాకు వెళ్లే ట్రెండ్‌ను సృష్టించిన అతికొద్ది మందిలో కృష్ణారెడ్డి గారు కూడ ఒకరు అన్నారు. ప్రేక్షకుల మాదిరిగానే నేను కూడా ఈచిత్రం కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈచిత్రంతో ఎస్వీకృష్ణారెడ్డి గారు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసినట్టే అన్నారు. ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్ర మంలో చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, చిత్ర దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు.

# విజువల్ వండర్ రిలీజ్ డేట్ ఫిక్స్

శకుంతలగా బ్యూటిఫుల్ హీరోయిన్ సమంత.. దుష్యంత మహరాజుగా దేవ్ మోహన్ నటిస్తున్న పౌరాణిక ప్రేమకథా చిత్రం శాకుంతలం.. ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈఎపిక్ లవ్‌స్టోరీ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. సినిమా అనేది లార్జర్ దేవ్ లైఫ్‌గా ఉండాలంటూ ప్రతి ఫ్రేమ్‌ను అద్భుతంగా తెరకెక్కించే డైరెక్టర్ గుణ శేఖర్ కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం



ఆధారంగా శాకుంతలంను రూపొందిస్తున్నారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, దిల్‌రాజు సమర్పణలో గుణటీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా త్రీడీ టెక్నాలజీతో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో శాకుంతలం సినిమా విడుదల కానుంది.. ఈమూవీ ప్రమోషన్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే రిలీజైన ట్రైలర్, మల్లికా మల్లికా.. సాంగ్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. సాయిమాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తున్నారు. డాక్టర్ ఎం.మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి, ఆదితి బాలన్, అనన్య నాగళ్ల, తదితరులు నటిస్తున్నారు.

# 'సిఎస్ఐ సనాతన్' ట్రైలర్



హీరో ఆది సాయికుమార్ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిఎస్ఐ సనా తన్ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. సిఎస్ఐ ఆఫీసర్‌గా ఆది కన్పించనున్నారు. మిషా నారంగ్ హీరోయిన్‌గా నటిం చింది. మర్డర్ మిస్టరీగా శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు. చాగంటి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మార్చి 10న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నా రు. ట్రైలర్ మొదలవ్వగానే విక్రమ్ చక్రవర్తి అనే కార్పొరేట్ లీడర్ ప్రసంగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను ఎత్తున నిలబెట్ట టమే తన లక్ష్యం అని చెబుతుంటాడు. ఆ వెంటనే అతను చనిపోయి కన్పిస్తాడు.. సనాతన్ ఈ మిస్టరీ మర్డర్‌ను ఇన్వెస్టిగేట్ చేస్తూ అయిదుగురు నింది తులను అరెస్టు చేసి తన శైలిలో విచారణ జరుపు తాడు.. ఒక మహిళ అతను చాలా మంచివాడని చెప్పటం, ఇంకొకరు అతను ఆడవాళ్లతో అసభ్యంగా ప్రవర్తిసాడని చెప్పటం ఇలా చిత్ర విచిత్రమైన సన్నివేశాల మధ్య ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది.. నిజాన్ని అస్సలు ఊహించలేమని హీరో అంటుండగా ఒక ప్రాణానికి ఇంకో ప్రాణం లాంటి పదాలతో ఉత్కంఠ భరితంగా ట్రైలర్ సాగుతుంది.. మార్చి 10న థియే టర్లలో ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రం విజయంపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.

# సిజు విల్సన్ హీరోగా 'పులి'

సిజు విల్సన్ ప్రధానపాత్రలో కాయాదు లోహర్ హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియడ్ డ్రామా 'పాథోన్‌పదం నూట్టండు' వినయన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం మలయాళంలో బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రముఖ సీనియర్ నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు ఈచిత్రాన్ని పులి అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కుమంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం



విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఫిబ్రవరి 24న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో అనూప్ మీనన్, పూనమ్ బజ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.జయచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'

ప్రేమకథా చిత్రాలు ఎపుడూ సక్సెస్‌ఫుల్ ఫార్ములానే, ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీలను ఆడియెన్స్ ఎపుడూ ఆదరిస్తుంటారు. ఇక కొత్త వాళ్లతో ప్రయోగాలు చేసే సమయంలో అందరూ ప్రేమ కథలనే ఎంచుకుంటారు. ఇపుడు ఇలాంటి ఓ ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీతోనే కొత్త హీరోయిన్‌ను పరిచయం చేస్తూ కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అనే సినిమాను శ్రీతేజస్ ప్రొడక్షన్స్ ప్రై.లి బ్యానర్‌పై పెట్లా



కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎస్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఎన్నో చిత్రాలకు దర్శకత్వం శాఖలో పనిచేసిన రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. రిషినంవ తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈమూవీకి సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలను యూనిట్ ప్రారంభించింది. ఈక్రమంలో సినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక్ రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. సాబు వర్గీస్ సంగీతం అందిస్తున్నారు. రఘు, స్వాతి పొలిచర్ల, సుజాత, వినయ్, మహదేవ్ తదితరులు నటిస్తున్నారు.

# విజె సన్నీ హీరోగా నూతన చిత్రం

వినోద ప్రధానమైన చిత్రాలు అందించాలన్న సంకల్పంతో, అభిరుచితో టెక్సాస్‌కు చెందిన ఫుల్ మూన్ ప్రొడక్షన్స్ అనే నూతన సంస్థ చలనచిత్ర ప్రపంచంలో సరికొత్త సంచలనాలు సృష్టించటానికి సిద్ధమైంది.. అందులో భాగంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై తొలిప్రయ



త్నంగా బిగ్‌బాస్ ఫేం ఏటిఎం వెబ్‌సిరీస్‌తో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న విజె సన్నీ హీరోగా ఓ చిత్రాన్ని ఫిబ్రవరి 9న గ్రాండ్‌గా షూటింగ్ ప్రారం భించారు. శివన్నారా యణ,శైలజ ప్రియ, సప్తగిరి లేఖ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. రైటర్ సంజయ్ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. వైవిధ్యమైన కథలను చిత్రీకరించటంలో పేరున్న వి.జయ శంకర్ దర్శకత్వ పర్యవేక్షణలో ఒక అద్భుతమైన వినోదాత్మక చిత్రంగా రూపొందనుంది.. ఈసంద ర్భంగా మేకర్స్ మాట్లాడారు.. విజె సన్నీ హీరోగా ఇవాళ మా చిత్రాన్ని ప్రారంభించటం సంతో షంగా ఉందన్నారు. కంటిన్యూ షెడ్యూల్ ఉంటుందన్నారు. సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను, కంప్లీట్ చేయటానికి ప్లాన్ చేశామని అన్నారు. త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

శ్రీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్ పలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. సహనిర్మాతగా వివేక్ కూచిభొట్ల వ్యవహరిస్తున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఈచిత్రానికి అతికొద్ది కాలంలోనే రచయితగా, దర్శకుడిగా, తనదైన ముద్ర వేసుకున్న శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తు న్నారు.. నాగశౌర్య, మాళవిక నాయర్ ఈచిత్రంలో హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాగశౌర్య , శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న మూడో సినిమా ఇది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాగశౌర్య, మాళవిక నాయర్, దర్శకుడు అవస



రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ, 2013లో అవసరాల గారిని కలిశానని, ఆయనకిది మూడో సినిమా అన్నారు. ఆయనతో నాకిది మూడో సినిమా కానీ, నాకు మాత్రం ఇది 23వ చిత్రంగా చెప్పారు. చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన ద్వారానే ప్రేక్షకులకు దగ్గరయ్యానని అననఆనరు. ఇలాంటి సినిమాను మళ్లీ నా జీవితంలో చేయలేనని అన్నారు. ఇది నేను మనస్ఫూర్తిగా చెబుతున్న మాట అని అన్నారు. మేకర్స్‌కు ధన్య వాదాలు అని అన్నారు. కళ్యాణి మాలిక్ మాట్లాడుతూ, శ్రీనివాస్ గారి సినిమా నాదాకా రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీనివాస్‌గారి సినిమాల్లో పాటలు ఏదో తెలియని మ్యాజిక్ చేస్తాయన్నారు. చిత్ర నిర్మాతలు విశ్వప్రసాద్ తనయులు ప్రణవ్ విశ్వప్రసాద్, క్రీతి విశ్వప్రసాద్, మరో నిర్మాత పద్మజ దాసరి తనయులు దాసరి శ్రీనివాస్, దాసరి శ్రీయాస్ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పాటల రచయిత భాస్కరభట్ల, లక్ష్మీభూపాల, డిఒపి సునీల్‌కుమార్ నామ తదితరులు పాల్గొన్నారు.

# 'రైటర్ పద్మభూషణ్' టీంకు కన్నడస్టార్ హీరో శివరాజ్‌కుమార్ అభినందన

రైటర్ పద్మభూషణ్ చిత్రం యూనిట్‌ను ప్రముఖ కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ అభినందించారు. సుహాస్ హీరోగా నటించిన హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్.. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ఛాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్



బ్యానర్లపై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించారు.. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. తాజాగా కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఈచిత్రం యూనిట్‌తోపాటు సుహాస్, దర్శకుడు, నిర్మాతలను అభినందించారు. ఈసినిమాకు చాలా గొప్ప స్పందన వస్తోందన్నారు. ఇంత చక్కని సెన్సిబుల్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అంత గొప్ప స్పందన రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. అతి త్వరలోనే సినిమాను చూస్తానని అన్నారు.

# వెలుగునిచ్చే చైతన్య దీపికలు..

చదువుకున్న అమ్మ తన కుటుంబానికి మాత్రమే అండగా ఉండదు. తన బిడ్డలని సమాజం మొత్తానికి వెలుగునిచ్చే చైతన్య దీపికల్లా తీర్చిదిద్దుతుంది. ఈ ముగ్గురూ అలా అమ్మలు దిద్దిన ఐపిఎస్‌లే. సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ పోలీసు ఆకాడమీ నుంచి శిక్షణ పొంది వివిధ విభాగాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారి గూర్చి తెలుసుకుందాం.



**ఎందుకొచ్చిన కష్టం అనుకున్నా... దీక్ష**

మాది రాజస్తాన్‌లోని ఖేత్రి. నాన్న భూపేష్ ప్రభుత్వ సంస్థలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్. అమ్మ సునీత ఉపాధ్యాయురాలు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని తపన పడేది. ఆ స్ఫూర్తితోనే.. ఢిల్లీ ఐఐటిలో టెక్స్‌టైల్ టెక్నాలజీలో బిటెక్ చదివేటప్పుడు సివిల్స్ రాయాలనే లక్ష్యం పెట్టుకున్నా. ఎంపికై ఇక్కడ శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టాక రోజులో 13 గంటలపాటు శ్రమించేదాన్ని. ఈత, పరుగు, ఫైరింగ్, డ్రిల్ అంటూ కఠినమైన శిక్షణ ఉండేది. తొమ్మిది కేజీల బరువుతో 40 కిలోమీటర్ల దూరం అర్ధరాత్రుళ్లు నడవాల్సి ఉంటుంది. ఎందుకీ కష్టం అనిపించేది. సాధారణ మహిళలగా ఉండే నన్ను ఓ శక్తిమంతమైన పోలీసు ఆఫీసర్‌గా తీర్చిదిద్దింది ఈ శిక్షణలో ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసంతో పాటు భావోద్వేగాలను నియంత్రించడం నేర్చుకున్నా. ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణలో ప్రథమ స్థానంతోపాటు స్వార్డ్ ఆఫ్ ఆనర్ గౌరవాన్ని అందుకున్నా. ది బెస్ట్ అవుట్‌డోర్ ప్రొబెషనర్‌గా, ప్లటూన్ కమాండర్‌గా నిలిచాక నేను పడిన కష్టమంతా మరచిపోయా. అకాడమీ చరిత్రలో ఈ స్థానాన్ని దక్కించుకున్న రెండో మహిళగా నిలవడం గర్వంగా ఉంది. క్షేత్ర పర్యటనలో భాగంగా ఒకసారి జైలుకెళ్లాం. అనుకోని తప్పిదాలతో శిక్ష అనుభవిస్తూ.. ఆ తర్వాత పశ్చాత్తాపంతో కుంగిపోతున్న వారినెందరినో చూశా. వారి కథలను మరవలేను. అనుకున్న సాధించగలిగే సత్తా మనందరిలోనూ ఉంటుంది. మనల్ని మనం నమ్మితే చాలు.

**ప్రయత్నం ఆపకూడదు...... శేషాద్రినిరెడ్డి**



మాది హైదరాబాద్. నాన్న సుధాకర్‌రెడ్డి సివిల్ కాంట్రాక్టర్. అమ్మ కవిత గృహిణి. ఒక తమ్ముడు సేవాగుణం ఉన్న నాన్నను చూసి నాకూ ప్రజాసేవ చేయాలని ఉండేది. హైదరాబాద్ ఐఐటిలో ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఆ తర్వాత సివిల్స్‌కు హాజరయ్యా. మొదటిసారి నిరాశే ఎదురయ్యింది. బాధపడ్డా. అమ్మానాన్నల ప్రోత్సాహంతో వైఫల్యం నుంచే విజయాన్ని వెతుక్కోవాలని రెండోసారి పట్టుదలగా ప్రయత్నించా. నేను కోరుకున్నట్టుగా ఐఎఎస్ దక్కలేదు కానీ ఐపిఎస్ వచ్చింది. రెండింటికీ ప్రజాసేవే లక్ష్యం కదా. అందుకే సంతోషంగా శిక్షణ తీసుకున్నా. మీకెవరు స్ఫూర్తి. అని చాలామంది అడుగుతుంటారు. నాకెదురయ్యే ప్రతి వ్యక్తి నుంచీ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటాను. అమ్మానాన్న, స్నేహితులు.. నాకు తెలియనివెన్నో నేర్పారు. ఆడవాళ్లం అనే కారణంతో భయపడి వెనుకడుగు వేయకూడదు. అనుకున్నది సాధించడానికి ప్రయత్నం ఆపకూడదు. ప్రస్తుతం సైబర్‌క్రైం ఎక్కువగా కనిపిస్తోంది. దీనిపై పనిచేయాలని ఉంది.



**ఉద్యోగం వదులుకుని.... నిత్య రాధాకృష్ణన్.**

నాలుగేళ్లపాటు ఐటిలో, రెండున్నరేళ్ల అకౌంట్స్‌లో పనిచేశా. పెళ్లై, బాబు ఉన్నాడు. ఆ తర్వాతే ఐపిఎస్ అవ్వాలనిపించింది. అమ్మయ్యాక ఐపిఎస్ కావాలన్న ఆలోచన రావడానికి కారణం మా అమ్మ అనుపమాదేవి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు పట్టుదలగా చదివి ఉపాధ్యాయిని అయ్యింది. ఆమె ఇచ్చిన స్ఫూర్తి.. మావారి ప్రోత్సాహంతో సివిల్స్ రాసి విజయం సాధించా. మాది తమిళనాడులోని తలైవాసల్. నాన్న రాధాకృష్ణన్ రైతు. పెళ్లై బాబుకు ఏడేళ్లొచ్చాక ప్రవేశపరీక్ష రాసి సివిల్స్‌కు ఎంపికయ్యా. క్రీడల్లోనూ ప్రవేశం ఉంది. అందుకే యోగా, ఫైరింగ్, గుర్రపుస్వారీ, ఈత అన్నింటినీ ఆస్వాదించా. ఇష్టపడి వచ్చినందుకేమో కష్టమనిపించలేదు. శిక్షణలో భాగంగా అర్ధరాత్రి 9కేజీల బరువుతో ఎనిమిది గంటలపాటు 40 కి.మీ. రూట్ మర్చ్ రెండు గంటల్లో 21 కి.మీ. మారథాన్ వంటివి ఎప్పటికీ మరిచిపోను. అవుట్‌డోర్ ట్రైనింగ్‌లో 'బెస్ట్ లేడీ ప్రొబెషనర్'గా ట్రోఫీ తీసుకున్నా. ట్రాన్స్ జెండర్స్, వేశ్యా వృత్తుల్లో ఉన్నవారికి చట్టపూర్వకంగా చేయూతనందించాలని ఉంది. 'అమ్మా.. నాన్న కదా పోలీసు అవ్వాలి. నువ్వు అయ్యావేంటి? అని మా అబ్బాయి అడిగినప్పుడు ఆశ్చర్యమేసింది. లింగబేధం లేదనే విషయాన్ని ముందుగా వాడికి నేర్పడం మొదలుపెట్టా. నేటి తరం అమ్మాయిలకూ ఇదే చెబుతున్నా.. మనసుకిష్టమైంది చేయండి. పట్టుదల ముందు ఏదైనా తల వంచి తీరాల్సిందే. ❑

# ప్రశాంతమైన మనసుకు..

**మీకెప్పుడైనా ప్రతి నిమిషాన్నీ ఆస్వాదించా అన్న సందర్భం ఉందా? ఇల్లు, ఆఫీసు పని, పిల్లల ఆలనాపాలనా.. ఇలా బోలెడు పనులు. అందుకు సమయమేది అంటారా! తాజాగా ఓ విదేశీ సంస్థ అధ్యయనంలో మన ఆడవాళ్ల నుంచి ఎక్కువగా ఇలాంటి సమాధానమే వచ్చిందట. మరి ఇలాగైతే ప్రమాదం కదా!**

- రోజూ కొద్దిసేపు ధ్యానం అలవాటు చేసుకోండి. దీనికీ సమయం కుదరదు అంటారా? పోనీ మనసు చిరాగ్గా ఉన్నా.. కోపం దరిచేరుతున్నా దీన్ని ఆశ్రయించేయండి. కళ్లు మూసుకొని శ్వాస మీద దృష్టి నిలప గలిగితే చాలు. వీలు కాకపోతే ఏదైనా మంత్రాన్ని చదువుకున్నా సరే! మనసు తేలిక పడుతుంది.



- చుట్టూ చూడండి. కనిపించిన వస్తువు పేరునల్లా మనసులో మననం చేసుకోండి. ఇలా కొద్దిసేపు చేసినా.. ఆందోళన తగ్గుతుంది.
- బొమ్మలకు రంగులు వేయడం.. చిన్నతనంలో ఎంతో ఇష్టమైన వ్యాపకం కదా! దీన్ని ప్రయత్నించేయండి. చిన్న పిల్లల పనిగా తోచినా.. ఒత్తిడి, ఆందోళనలను దూరం చేయడంలో ఇది చాలా బాగా పనిచేస్తుంది. తోచిన బొమ్మలు గీయడం.. వాటికి రంగులు వేయడం మీలోని సృజనాత్మకతను వెలికి తీస్తుంది. ధ్యాసంతా చేతి కదలికలు, వేసే బొమ్మమీదే లగ్నమై.. మనసును తేలిక పరుస్తుందట. పెయింటింగ్‌ను ప్రయత్నించినా ఇక్కడ లాభమే.
- ఒకే ప్రాంతంలో లేదా గంటలకొద్దీ ఒకే చోట కూర్చున్నా.. మెదడు అతిగా ఆలోచిస్తుందట. అలసిపోయినట్లుగా అయ్యి ఒత్తిడికి దారి తీస్తుంది. కాసేపు నడవండి. గదిలో నాలుగడుగులు వేసినా సరే: వీలుంటే మొక్కల మధ్య సేద తిరితే ఇంకా మంచిది. మొక్కలు, వాటి పచ్చదనం మనసుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి.
- ఒత్తిడి ఎక్కువైతే కొందరు అతిగా తినేస్తుంటారు. ఇది అతి బరువుకు దారితీసుంది. కానీ తినే ప్రతి ముద్దనీ నెమ్మదిగా ఆస్వాదిస్తూ తినండి. ఇక చాలనిపించగానే ఆపేయండి. అప్పుడే తిన్న దాన్నీ ఆస్వాదించ గలరు. మనసూ స్థిమిత పడుతుంది. ❑

# రాణి హారం.. ఒక్కటి చాలు !









పండగ, వేడుక.. పెళ్లి, ప్రత్యేక సందర్భాలప్పుడు కొత్తగా మెరవాలనుకుంటాం. చీర, చుడీదార్ వంటి ఆహార్యానికి తగిన నగలు ఏంటా అని చూస్తాం. ఈ రాణిహారం ఒక్కటుంటే చాలు. తక్కిన వాటి గురించి ఆలోచించాల్సిన అవసరమే రాదు. చీర, లెహంగా, లాంగ్‌ఫ్రాక్.. ఇలా వేటిమీదకైనా ఇట్టే నప్పేసాయి. ఒక్క నగతో కావాల్సిన నిండుదనం, అందం వచ్చేస్తుంది. ముత్యాలు, జేడ్స్, కుందన్లు వంటివాటి మేళవింపుతో మూడు, ఐదు, ఏడు వరసల రాణి హారాలు సందడి చేస్తున్నాయి.









**చెలి చిట్కా**

గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి.

**ఆరోగ్య భాగ్యం**

# ధనుర్వాతం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ధనుర్వాతం దీన్నే టెటానస్, లాక్ జా అని అంటారు. టెటానస్ అనే పదం గ్రీక్ పదం నుండి వచ్చింది. దీని అర్థం సాగదీయడం. ఇది తీవ్రమైన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్. ఇది క్లాస్టిడియం టెటనీ అనే బాక్టీరియా నుండి వచ్చే ఒక విధమైన నరాల జబ్బు. ప్రతి సంవత్సరం యుఎస్‌లో 30, ఇండియాలో 5,000 వేల కేసులు నమోదు అవుతున్నాయి. ఇది వేడి, చిత్తడి వాతావరణంలో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది పురుషుల్లో, పిల్లల్లో ఎక్కువ.

**వ్యాప్తి :** జంతువుల (గుర్రాలు, మేకలు, కుక్కలు, ఆవులు, ఎలుకలు, పందులు), మల మూత్రాదుల వల్ల, జంతువులు కొరకడం, గాయాలు, గాట్లు, తుప్పుపట్టిన మేకులు, ఇనుపవస్తువులు, హెరాయిన్ వంటి మత్తు పదార్థాల ఇంజెక్షన్స్ వల్ల, ఆస్టెరిలైజ్ చేయని వస్తువులు, సిరెంజ్‌ల వల్ల, డెంటల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫ్రాక్చర్స్ వల్ల, ఆపరేషన్స్ వల్ల, మట్టి, లాలాజలం ద్వారా క్లాస్టిడియం ఎండోస్పోర్స్ శరీరంలో టెటనోస్పాస్‌మిన్ టాక్సిన్ విడుదలై నరాలు, కండరాల మీద పని చేయడం వల్ల ధనుర్వాతం వస్తుంది. ఇన్ఫెక్షన్ సోకిన 3 నుంచి 21 రోజులకి వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి.

**వ్యాధి లక్షణాలు:** జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, విరేచనాలు, మలంలో రక్తం పడడం, పాలు త్రాగలేకపోవడం, ఆహారం మింగలేకపోవడం, అస్థిమితం, చిరాకు, ఫిట్స్, మూత్రం మంటగా పోవడం, మూత్రం బంధింపబడడం, గుండె వేగంగా కొట్టుకోవడం, బి.పి. ఎక్కువగా ఉండడం, కండరాలు పట్టేయడం కొన్ని నిమిషాలుండి మూడు నాల్గు వారాల వరకు వస్తుంటుంది. ఈ స్పాజమ్స్‌ని ట్రిస్‌మస్ అని అంటారు. ముఖ కండరాల్ని ఎఫెక్ట్ అవుతే దాన్ని రైసస్ సార్డోనికస్ అని వీపు కండరాల స్పాజమ్ (సంకోచం) వల్ల నడుం భాగం వంగిపోవడాన్ని ఆపిస్టాటోనస్ అంటారు. గొంతు దగ్గర స్పాజమ్స్ వల్ల శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. క్రింది దౌడ బిగదీసినట్లుంటుంది. తాకనీయదు. తాకినా కండరాల సంకోచం ఎక్కువుతుంది. కండరాల్లో సడన్‌గా తీవ్రమైన నొప్పితో కూడిన సంకోచాల్ని టెటనీ అని కూడా అంటారు.

**రకాలు : జనరలైజ్డ్ ధనుర్వాతం :** (80%): సర్వసాధారణంగా ఈ రకం ఎక్కువగా వస్తుంది. వ్యాధి లక్షణాలు నిదానంగా రెండు వారాలకి ఎక్కువవుతాయి.


**ప్రోగస్డ్ ధనుర్వాతం** (10%–20%) వ్యాధి లక్షణాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. రోగి కోలుకోవడానికి వారాలు, నెలలు పడుతుంది. అధిక రక్తపోటు, చెమటలు, గుండె వేగంగా కొట్టుకోవడం, జ్వరం, కండరాల సంకోచాలు (స్పాజమ్స్) ఎక్కువగా ఉంటాయి.

**లోక్‌లైజ్డ్ ధనుర్వాతం :** (1%) ఇది మైల్డ్ రకం. అరుదుగా దెబ్బ తగిలినచోట మాత్రమే కన్పిస్తుంది. కొన్నిసార్లు ఇది జనరలైజ్డ్ ధనుర్వాతంగా మారుతుంది.

**సెఫలిక్ ధనుర్వాతం :** (0.9–3%): అరుదుగా తలలోని నరాలు కండరాలకి వస్తుంది. తలకు దెబ్బ తగిలినప్పుడు ఎముకలు విరిగినపుడు, కంటికి తలకి గాయాలు తగిలినప్పుడు ముఖానికి బ్రీతింగ్ ప్రాబ్లమ్స్, మరణం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**చికిత్స :** 1. గాయాన్ని, గాట్లని శుభ్రంగా కడగాలి.
2. ఆంటిటాక్సిన్ థెరపీ
3. రక్త స్రావం ఉంటే కంట్రోల్ చేయాలి.
4. ఆంటి బయాటిక్ క్రీమ్‌ని అప్లై చేయాలి. ఆంటి బయాటిక్స్ ఒక్కోసారి పనిచేయవు. అవసరమైతే మత్తు మందుల్ని నిద్రపోవడానికి ఇవ్వవలసి ఉంటుంది.
5 మెకానికల్ వెంటిలేషన్, మజిల్ రిలాక్సెంట్స్ వాడాల్సి ఉంటుంది.

**వాక్సిన్స్ :** 1884లో ఆంటోనియో కార్లే మరియు జియో జియో రాట్టోన్ ధనుర్వాతం గురించి సమగ్రంగా తెలియచేస్తే 1924లో వాక్సిన్ కనుగొనడమైనది.



**వాక్సిన్ డోస్‌లు :** 2 నెలలు, 4 నెలలు, 6 నెలలు, 15–18 నెలలు, 4–6 సంవత్సరాలు. బూస్టర్ డోస్ 11–12 సంవత్సరాలు, 19 సంవత్సరాలు. డాప్ వాక్సిన్ 10 సంవత్సరాల కొకసారి వేసుకోవాలి. గర్భిణీ స్త్రీలు కూడా వేసుకోవాల్సి ఉంటుంది.

**నిర్ధారణ :** వ్యాధిని నిర్ధారించడానికి ఎటువంటి రక్త, మల, మూత్ర పరీక్షలు లేవు. స్పాచ్యులా టెస్ట్ ద్వారా నిర్ధారించవచ్చు. ❑

# ఊపిరితిత్తుల జాగ్రత్త కోసం

మనం కొన్ని వైరస్‌లతో ఇన్‌ఫెక్షన్ ప్రభావానికి కుదేలైన ఊపిరితిత్తులు కోలుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఇందుకోసం ప్రాణాయామంతో పాటు ఊపిరితిత్తులను బలపరిచే కొన్ని వ్యాయామాలు చేయాలి.



**ప్రాణాయామం:** బొటనవేలితో కుడి నాసికా రంధ్రాన్ని మూసి,ఎడమ నాసికా రంధ్రంలో గాలి పీల్చుతూ నాలుగు అంకెలు లెక్క పెట్టాలి. ▸ తర్వాత ఎడమ నాసికా రంధ్రాన్ని కూడా మూసి, 16 అంకెలు లెక్క పెట్టాలా. ▸ తర్వాత కుడి నాసికా రంధ్రాన్ని తెరచి, 8 అంకెలు లెక్కపెడుతూ పూర్తిగా ఊపిరి వదలాలి. ▸ . ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి ఉంచి, కుడి నాసిక ద్వారా నాలుగు అంకెలు లెక్కబెడుతూ ఊపిరి పీల్చాలి. ▸ రెండు నాసికా రంధ్రాలూ మూసి ఉంచి, 16 అంకెలు లెక్క పెట్టేవరకూ శ్వాసను నిలిపి ఉంచాలి. ▸ ఎడమ నాసిక రంధ్రాన్ని తెరచి, 8 అంకెలు లెక్క పెట్టేవరకూ శ్వాస వదలాలి.

**స్పైరోమెట్రీ? ..** ▸ పరికరాన్ని నోట్లో ఉంచుకుని, పెదవులతో బిగించి పట్టుకోవాలి. ▸ ఇంటికేటర్ గోల్ మార్కర్‌ను తాకేవరకూ నెమ్మదిగా శ్వాస పీల్చుకోవాలి. ▸ గాలిని పీల్చుకోలేని పరిస్థితి తలెత్తి నప్పుడు పరికరాన్ని నోట్లో నుంచి తొల గించి, కనీసం మూడు సెకండ్ల పాటు గాలిని బిగబట్టి ఉంచి శ్వాస వదలాలి. ▸ వైద్యుల సూచించినన్ని సార్లు స్పైరోమెట్రీని ఈ విధంగా ఉపయోగించాలి. ▸ లెవెల్స్‌ను నమోదు చేయడం వల్ల వైద్యులు ఊపిరి తిత్తుల సామర్థ్యాన్ని అంచనా వేయ కలుగుతారు. కాబట్టి ఆ వివరాలు ఎప్పటి కప్పుడు నమోదు చేస్తూ ఉండాలి.

**బెలూన్ వ్యాయామం ..** రోజు మొత్తంలో వీలై నన్ని బెలూన్లను ఊదుతూ ఉంచాలి. బెలూన్లు ఊదడం వల్ల, డయాఫ్రమ్, రిబ్‌కేజ్‌ల సంకోచ వ్యాకోచాలకు తోడ్పడే కండరాల సామర్థ్యం పెరగుతుంది. ఎక్కువ ఆక్సిజన్ పీల్చుకోవడం వల్ల శ్వాసపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే సమస్య తప్పుతుంది. అలసట, నిస్సత్తువలు కూడా తగ్గుతాయి. ❑

# నిత్యనూతన గ్రంథం



భగవద్గీత హిందువులకు పరమ పవిత్రమైన గ్రంథం. కుల, మతాలకు అతీతంగా సర్వ జనాలు చదివి తీరవలసిన మహత్తర గ్రంథం భగవద్గీత స్వయంగా శ్రీకృష్ణ పరమాత్ముడు ఉపదేశించిన తత్వ సారం అర్జునుడు భగవద్గీత నుంచిఏ ప్రేరణ పొంది మనసు మార్చుకుని కథనానికి సంసిద్ధుయ్యాడు. భగవద్గీ పారాయణం ద్వారా మనసు తేలిక అవుతుంది. రోజు కొంచెం పారాయణం చేసినా అది ఇచ్చే ఫలితం ఉన్నత మైంది. వ్యక్తి గతంగా మనకు తెలియక పోవచ్చు గాని వివిధ సమస్యల నుంచి వ్యక్తులను చాలా తేలికగా బైట పడవేసేది ఈ మహత్తర పుస్తకం. వ్యక్తి నడవడిక, ప్రవర్తన, ఉచ్చారణ ఎలా ఉండాలో తెఇపేది భగవద్గీత. చావు, పుట్టుకలు సర్వసాధారణం అని విడమర్చి చెప్పే గ్రంథం అధికారం, అహంకారం, గర్వం, కక్షలు, పగలు ప్రతీకారం వదిలేసిన వాడే మానవుడు అవి లేని మానవుడు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతు అధః పాతాళానికి లోనవుతున్నాడని శ్రీకృష్ణపరమాత్మ చెప్పిన సత్యం అనురాగాలు, అనుబంధాలు ఇవన్నీ కొద్ది కాలం వరకే మానవుడు సంపద పై చూపించే ప్రేమ, అనురాగం, అనుబంధాలపై చూపడం లేదు. ఇదే వ్యఇక్త చేసే పొరపాటు. భగవద్గీతలోని ప్రతి అంశం శ్రీకృష్ణుడు కూలంకషంగా బోధించాడు. ఆయన ఉపదేశాలు నిత్యసత్యాలు గృహం శాంతి ధర్మం ఉండాలని, శాంతి ఉన్న గృహంలో ఎటువంటి లోటుపాట్లు ఉండవని నర్మ గర్భంగా చెప్పిన మహనీయుడు ఆ మహనీయుని బోధనలే నేడు మనకు ఉపయుక్త మవుతున్నాయి. అందుకే భగవద్గీత నిత్యనూతన గ్రంథం ఆ గ్రంథాన్ని బోధించిన శ్రీ కృష్ణుడు సాక్ష్యాత్తు శ్రీ విష్ణుమూర్తి అంశ.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# మేనుని మెరిపించే లవెండర్



అరోమా థెరపీ నుంచి అందాన్ని పెంచేవరకూ అన్నింటిలోనూ ఎసెన్షియల్ నూనెలే కీలకం. అందులోనూ లావెండర్ ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. అవేంటో చూద్దామా!

- చర్మాన్ని మచ్చలూ, మృత కణాలూ నిర్జీవంగా మార్చేస్తాయి. వీటిని మాయం చేసి ముఖాన్ని మెరిపించే శక్తి లావెండర్ నూనెకే ఉంది. చెంచా బాదం ముద్దకి రెండు చుక్కల ఈ తైలాన్ని కలపండి. ఒకంటికి రాసి మృదువుగా రుద్ది చూడండి. మేను మెరిసిపోతుంది.
- రెండు చుక్కల లావెండర్ నూనెని పావు కప్పు బ్రౌన్ షుగర్‌లో కలిపేయండి. దీన్ని స్నానం చేసేముందు ఒంటికి రాసుకుని రుద్దుకోండి. రక్త ప్రసరణను మెరుగుపరిచి మొటిమలూ, యాక్నే వంటి ఇబ్బందుల్ని తగ్గిస్తుంది.
- జుట్టు పొడి బారి ఇబ్బంది పెడుతున్నప్పుడు.. ఈ తైలాన్ని నువ్వుల నూనెలో కలిపి తలకు పట్టించి మర్దన చేయండి. ఆపై గంటాగి తలకు ఆవిరి పట్టండి. ఈ మిశ్రమం కుదుళ్లను బలంగా మారుస్తుంది.
- తక్కువ సమయంలో చర్మం నిగారింపుతో మెరిసిపోవాలంటే.. రెండు చెంచాల అరటిపండు గుజ్జుకి చెంచా తేనె, రెండు చుక్కల లావెండర్ నూనె కలిపి ముఖానికి ప్యాక్‌లా వేయాలి. ఓ పావు గంట ఉంచాక ముఖాన్ని సవ్య, అపసవ్య దిశల్లో రుద్దుతూ మర్దన చేసుకోండి. మంచి ఫలితం ఉంటుంది. ❑



## టెస్టుక్రికెట్‌లోకి అతడిని ఎందుకు తెచ్చారు?

### ఎస్కెవై ఎంట్రీపై మండిపడుతున్న ఫ్యాన్స్

**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ సూర్య కుమార్‌యాదవ్‌పై ఆతని ఫ్యాన్స్ ఇపుడు మండి పడుతున్నారు. అసలు టెస్టు క్రికెట్‌లోకి ఆతడిని ఎందుకు తీసుకున్నారంటూ పోస్టులు పెడుతున్నారు ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో అరంగేట్రం చేసిన సూర్య భారత బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేదు. కేవలం ఎనిమిది పరుగులుమాత్రమేచేసి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. టి20ల్లో నంబర్‌వన్ బ్యాటర్‌గాఉన్న ఎస్కెవై అదేఫామ్‌ను మిగతా ఫార్మాట్లలో కొనసాగించలేకపోయాడు. వన్డేల్లోనూ ఆతడు రాణించ లేదు. దీనితో ఆతనిపై తెగ విమర్శలువచ్చాయి. కేవలం టి20ల్లో మాత్రమే సూర్య రాణిస్తాడని, మిగతా ఫార్మాట్లలో ఇన్నింగ్స్ నిర్మించడం కూడా ఆతడికి రాదని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేసారు.

## రోహిత్‌కు కోహ్లీ క్షమాపణలు

**నాగ్‌పూర్:** భారత్‌కెప్టెన్ రోహిత్‌శర్మకి స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ క్షమాపణలు చెప్పాడు. నాగ్‌పూర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో రెండోరోజు రోహిత్‌శర్మతో కలిసి కాసేపు కోహ్లీ బ్యాటింగ్‌చేసాడు. ఈక్రమంలో ఓసారి పరుగుకి పిలిచిన కోహ్లీవెంటనే తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దాంతోఅప్పుడు సెంచరీకి చేరువలో ఉన్న రోహిత్‌శర్మ రనౌట్‌నుంచి తప్పించుకోడానికి ప్రమాదకర డైవ్‌చేయాల్సి వచ్చింది. మ్యాచ్‌లో 48వ ఓవర్‌వేసిన నాథన్ లయన్ బౌలింగ్‌లో బంతిని మిడ్ వికెట్‌దిశగా ఆపుష్‌చేసిన కోహ్లీ రెండు అడుగులుముందుకువసి సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లోని రోహిత్‌ను పిలిచాడు. దాంతో వేగంగా పరుగు అందుకున్న రోహిత్ పిచ్‌మధ్యలోకి వెళ్లాడు. కానీ సడెన్‌గా కోహ్లీనిర్ణయం మార్చాడు. బంతినేరుగా ఫీల్డర్‌వద్దకివెళ్లడంతో నో అంటూ కీపర్ ఎండ్‌వైపు క్రీజులోకి మళ్లీ వెళ్లిపోయాడు. కోహ్లీనో చెప్పేటైమ్‌కి పిచ్‌మధ్యలోకి వచ్చిన రోహిత్ మళ్లీ వేగంగా వెనక్కి రావాలని చూసాడు. కానీ అప్పటికే ఫీల్డర్‌బంతిని అందుకుని బౌలర్ నాథన్ లయన్‌కి త్రోచేయడంతోరోహిత్ క్రీజులోచేరేందుకు ఫుల్‌లెంగ్త్ డైవ్‌చేసాడు. దాంతో రనౌట్ ప్రమాదం తప్పింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు విరాట్‌కోహ్లీగ్రౌండ్‌లోనే క్షమాపణలు చెపుతూ కనిపించాడు.

# రెండోరోజూ టీమిండియాదే పైచేయి

## 321/7 స్కోరుతో ఆసీస్‌పై పట్టుసాధించిన భారత్



**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న తొలిటెస్టులో రెండోరోజు ఆటముగిసింది. శుక్రవారం ఓవర్‌నైట్‌స్కోరు 77/1తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా ఆటముగిసేసమయానికి 321/7 స్కోరుతో తిరుగులేనిస్థితిలో కొనసాగింది. ప్రస్తుతం క్రీజులో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా 66 పరుగులతో బ్యాటింగ్‌చేసాడు. 170 బంతుల్లో తొమ్మిది ఫోర్లుసాధించాడు. అక్షర్‌పటేల్ 52పరుగులతో ఇప్పటికీ బ్యాటింగ్‌లోనే ఉన్నాడు. 102 బంతుల్లో ఎనిమిది ఫోర్లు బాదాడు. గురువారం తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 177 పరుగులకే ఆలౌట్ కాగా భారత్ ప్రస్తుతం 144 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉంది. ఈరోజు మ్యాచ్‌లో నలుగురి ఆట హైలైట్‌గా నిలిచింది. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 120 పరుగులుచేసాడు. 212 బంతుల్లో 15ఫోర్లు, రెండు సిక్సులుబాదిసెంచరీ నమోదుచేయగా రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్ అర్ధసెంచరీలునమోదుచేయడంతోపాటు ఎనిమిదవ వికెట్‌కి అజేయంగా 81 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. ఈ ఇద్దరిజోరుతోనే భారత్‌జట్టు మెరుగైన ఆధిక్యాన్ని అందుకునే దిశగా అడుగులువేస్తోంది. ఆస్ట్రేలియా బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తున్న ఈ జంట బంతి ఏమాత్రం గతి తప్పినా నిర్దాక్షిణ్యంగా బౌండరీకి తరలించేస్తోంది. మ్యాచ్‌ముగుస్తున్న దశలో రవీంద్రజడేజా ఇచ్చిన సులువైన క్యాచ్‌ని స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌నేలపాలుచేసాడు.

అంతకుముందు రోహిత్‌శర్మ క్యాచ్‌ని కూడా స్మిత్ వదిలేయడం గమనార్హం. ఆస్ట్రేలియా కొత్త స్పిన్నర్ టాడ్ మర్ఫీ అరంగేట్రం మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు తీసి అందరినీ విస్తుపోయేలాచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటివరకూ 36 ఓవర్లు బౌలింగ్‌చేసిన మర్ఫీ 82 పరుగులిచ్చాడు. అలాగే కెఎల్‌రాహుల్ 20, విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, తెలుగు క్రికెటర్ కెస్‌భరత్ ఎనిమిది, అశ్విన్ 20 వికెట్లని మర్ఫీ పడగొట్టాడు. గత సెషన్‌లో జడేజా అక్షర్‌ని కూడా తన బౌలింగ్‌తో ఇబ్బందిపెట్టాడు. ఇప్పటివరకూ 114 ఓవర్లుభారత్ బ్యాటింగ్ చేసింది. శనివారం కనీసం ఒక సెషన్‌పూర్తిగా బ్యాటింగ్‌చేసినా మ్యాచ్‌పై మరింత పట్టుచిక్కే అవకాశం ఉంది.

# అరంగేట్రంలోనే ఐదు వికెట్లు తీసిన మర్ఫీ



**నాగ్‌పూర్:** భారత్‌తోజరుగుతున్న మొదటి టెస్ట్‌లో ఆసీస్ యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీ తన అరంగేట్రం టెస్టులోనే సంచలనం సృష్టించాడు. టెస్టుమ్యాచ్‌తో ఐదురోజుల ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ యువ స్పిన్నర్ తొలి ఇన్నింగ్స్‌లోనే ఐదు వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆస్ట్రేలియా సీనియర్ స్పిన్నర్ నాథన్ లయన్ తడబడుతున్నవేళ కనీసం పది ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడిన అనుభవంకూడా లేని మర్ఫీ తన మ్యాజిక్‌చూపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కు సహకరిస్తోంది. దాంతో బంతిని గింగిరాలు తిప్పుతున్న మర్ఫీ ముందురోజు చివరిసెషన్‌లో రాహుల్‌ను 20 పరుగులవద్ద ఔట్‌చేసాడు.

శుక్రవారం ఛతేశ్వర్‌పుజారాను ఏడోపరుగువద్ద, కెఎస్ భరత్‌ను ఎనిమిదోపరుగువద్ద, అశ్విన్ 20వ పరుగుల్లోను ఔట్‌చేసాడు. అంతేకాకుండా విరాట్‌కోహ్లీని 12పరుగులవద్ద ఔట్‌చేసి అందరినీ విస్తుపోయేలా చేసాడు. బ్యాటర్ పాదాల కదలికల ఆధారంగా బంతిని ల్యాండ్‌చేస్తున్న మర్ఫీ మ్యాచ్‌లో సెంచరీ బాదిన రోహిత్‌శర్మనికూడా తన లెంగ్త్‌తో ఇబ్బందిపెట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో శుక్రవారానికి ఆతడు 36 ఓవర్లు బౌలింగ్ చేయగా తొమ్మిది మెయిడిన్ అయ్యాయి. అలాగే 82 పరుగులు ఇచ్చాడు. అరంగేట్రం టెస్టులోనే ఐదు వికెట్ల మార్కు అందుకున్న ఆసీస్‌జాబితాలో స్కాట్ బొలాండ్, జోష్ హాజ్రిల్‌వుడ్, పాట్‌కమిన్స్ నాథన్ లయన్ తదితరులున్నారు. ఇపుడు మర్ఫీ కూడా ఈ జాబితాలో చేరాడు. అరంగేట్రం మ్యాచ్‌లో ఐదువికెట్లు తీసిన 35వ బౌలర్‌గా ఆసీస్‌జట్టులో నిలిచాడు. నాగ్‌పూర్‌టెస్టులోనే మర్ఫీ మరో రికార్డుబ్రేక్‌చేసాడు. 1882 తర్వాత 23 ఏళ్లలోపు ఐదు వికెట్ల మార్కు అందుకున్న తొలి ఆస్ట్రేలియా స్పిన్నర్‌గా ఘనత సాధించాడు. ఈమ్యాచ్‌కుముందు కేవలం ఏడు ఫసస్టక్లాస్‌మ్యాచ్‌లు మాత్రమే ఆడిన అనుభవం మర్ఫీకి ఉంది.




## రోహిత్ శర్మ అరుదైన రికార్డు

**నాగ్‌పూర్:** భారత క్రికెట్‌జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ అదరుదైన ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న తొలిటెస్టులో శతకం బాదిన రోహిత్‌శర్మ కెప్టెన్‌గా మూడు ఫార్మాట్ల లోనూ సెంచరీసాధించిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు. ఈ రోజు మ్యాచ్‌లో టీబ్రేక్‌సమయానికి హిట్‌మ్యాన్ 207 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్స్‌లసాయంతో 118 పరుగులుచేయగా ఆతనికి జోడీగా ఉన్న రవీంద్ర జడేజా కూడా 82 బంతుల్లో ఆరుఫోర్లసాయంతో 34 పరుగులుచేసి క్రీజులో నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా టీమ్ 177 పరుగులకే ఆలౌట్‌కాగా టీ బ్రేక్‌కు 226/5తో నిలిచినభారత్ 49 పరుగుల ఆధిక్యంతో ఉంది. ముందురోజు 80 స్ట్రైక్‌రేట్‌తో 69 బంతుల్లోనే 56 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఈరోజుమాత్రం తొలిరెండు సెషన్లలో చాలా జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసాడు. విరాట్‌కోహ్లీ 12, ఛతేశ్వర్‌పుజారా ఏడు, సూర్యకుమార్ యాదవ్ ఎనిమిది తక్కువ స్కోరుకే ఔట్ అయిపోవడంతో స్కోరుబోర్డుని నడిపించేబాధ్యత తీసుకుని హిట్‌మ్యాన్ నెమ్మదిగా ఆడి 171 బంతుల్లో 100 పరుగుల మైలురాయిని చేరాడు. టెస్టుకెరీర్‌లో రోహిత్‌శర్మకు ఇది తొమ్మిదవ సెంచరీ కాగా రెండున్నరేళ్లుగా టెస్టుల్లో శతకంకోసం రోహిత్‌నిరీక్షిస్తున్న సంగతి తెలిసిందే. క్రికెట్ కెప్టెన్‌గా వన్డే, టి20, టెస్టుల్లో సెంచరీలు సాధించిన ఆటగాళ్ల జాబితానుచూస్తే శ్రీలంక మాజీ క్రికెటర్ తిలకరత్నే దిల్షాన్ టాప్‌లో ఉన్నాడు. తర్వాత దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్, పాకిస్థాన్‌ప్రస్తుత కెప్టెన్ బాబర్ అజామ్ మాత్రమే ఈజాబితాలో ఉన్నారు. ఈరోజు సెంచరీతో రోహిత్‌శర్మకూడా చేరాడు. భారత మాజీకెప్టెన్‌లు ఎంఎస్‌ధోనీ, విరాట్‌కోహ్లీలకు ఈ ఘనత సాధ్యంకాలేదు.

## ఆసీస్‌తో వన్డే సిరీస్‌కూ బుమ్రా అనుమానమే



**న్యూఢిల్లీ:** ఆసీస్ సిరీస్‌లో అదిరే ఆరంభం పొందిన టీమిండియాకు గట్టిషాక్ తగిలింది. వెన్నునొప్పినుంచి కోలుకుంటూ టీమిండియాకు దూరంగాఉంటున్న జస్‌ప్రీత్ బుమ్రా మరికొంత కాలంపాటు జట్టులోచేరడం అసాధ్యమని తెలుస్తోంది. ఆసీస్‌తో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆతడు చాలా కీలకం అవుతాడని అంచనావేసారు. గాయంనుంచి పూర్తిగా కోలుకోలేదు. దీంతో తొలిరెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో ఆతడు లేడు. చివరి రెండు టెస్టులతోపాటు తర్వాత జరిగే వన్డేసిరీస్‌లోకూడా బుమ్రా ఉంటాడని కొందరుచెప్పారు. బుమ్రా పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుంది. దీనితో ఆసీస్‌తో జరిగే చివరి రెండు టెస్టులకు కూడా బుమ్రా దూరం కానున్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. కొద్దిరోజులుగా ఎన్‌సిఎలో ఫుల్ టిల్ట్‌బౌలింగ్ సెషన్స్‌లో బుమ్రా పాల్గొంటున్నాడు. ఈక్రమంలో ఆతనికి వెన్నులో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదని అదే ప్రస్తుతం మంచి పరిణామమని ఎన్‌సిఎ అధికారులు చెపుతున్నారు. ఆసీస్‌తో వచ్చేనెల జరిగే వన్డేసిరీస్‌కు అయినా వస్తాడా రాడా అన్నది ఇప్పటికీ సందేహంగానే ఉంది.

# పరుగులుపెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ: ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** లోక్‌సభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ దేశం అభివృద్ధి పథంలో స్థిరంగా ముందుకు పోతోందని తెలిపారు. 2023-24 లోనూ ఇదే ఒరవడి కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థకు కొత్తరెక్కలు తొడిగేందుకు మూలధన వ్యయం పెంపు మార్గాన్ని కేంద్రం ఎంచుకుందని వివరించారు. చైనాలో కరోనా సంక్షోభం వల్ల అంతర్జాతీయంగా వస్తు ధరలు పెరిగాయని, ఓవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోందని, ఇలాంటి పరిస్థితులు, అంతర్జాతీయ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లమధ్య, సంక్షోభం నుంచి కోలుకుంటూ ప్రవేశపెట్టిన బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ వివరించారు. భారత్‌లోనే కాకుండా, అనేక దేశాల్లో వాతావరణ వైపరీత్యాల పరిస్థితి ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసిందని తెలిపారు. ఇక నూతన ఆదాయ పన్ను వ్యవస్థలో ఎలాంటి షరతులు లేని రిబేట్ పెంపుదల నిర్ణయం తీసుకున్నామని నిర్మల సభకు వివరించారు. తమ తప్పనిసరి అవసరాలకు అత్యధిక మొత్తంలో ఖర్చు చేసే తక్కువ ఆదాయవర్గాల వారికి ఇది ఎంతగానో ప్రయోజకరంగా ఉండే విధానం అని అభివర్ణించారు. రూ.9 లక్షల వేతనం ఉండే వ్యక్తి అందులో రూ.4.5 లక్షలకు మినహాయింపు కలిగి ఉండడం, అదే సమయంలో కుటుంబం కోసం ఖర్చు చేసేందుకు తగినంత డబ్బును కలిగిఉండడం అనేది ఎల్లప్పుడూ సాధ్యపడకపోవచ్చని వివరించారు. మొత్తమ్మీద భారత దేశ ఆర్థిక అవసరాలను సమతుల్యం చేసే బడ్జెట్ ఇదని నిర్మలా సీతారామన్ తాజా బడ్జెట్‌ను నిర్వచించారు. ఇక ఆహార సబ్సిడీల్లో కోత విధించారన్న విపక్షాల ఆరోపణల పట్ల కూడా ఆమె స్పందించారు. విపక్షాల వాదనల్లో పస లేదని, తాము ఆహార సబ్సిడీలను రూ.1.97 లక్షల కోట్లతో రెట్టింపు చేశామని స్పష్టం చేశారు.



## హిండెన్‌బెర్గ్ కట్టడికి అదానీ దూకుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జనవరి 24న హిండెన్‌బెర్గ్ భారత వ్యాపార దిగ్గజం అయిన అదానీ గ్రూప్‌ను టార్గెట్ చేసింది. కంపెనీ అనేక ఆర్థిక అక్రమాలకు పాల్పడిందంటూ తన నివేదికలో ఆరోపించింది. పైగా కంపెనీకి ఉన్న అప్పులపై కూడా కామెంట్స్ చేసింది. దీనిపై తీవ్రంగా స్పందించిన అదానీ గ్రూప్ హిండెన్‌బెర్గ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని ప్రకటించింది. అమెరికా రీసెర్చ్ సంస్థపై ఎలా చర్యలు తీసుకోవాలనే విషయంపై గౌతమ్ అదానీ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో తాజాగా అమెరికాకు చెందిన వాచ్‌టెల్ న్యాయ సంస్థను నియమించుకున్నారు. వాల్ స్ట్రీట్‌లో వాచ్‌టెల్, భయంకరమైన రక్షణ న్యాయ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. ఈ చర్యల ద్వారా ఇన్వెస్టర్లలో కంపెనీ ఆర్థిక ఆరోగ్యంపై ధైర్యాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా అమెరికా కంపెనీని న్యాయపోరాటానికి నియమించుకుంది. అదానీ గ్రూప్ రక్షణకు నాయకత్వం వహిస్తున్న సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ సంస్థ కార్యాలయంలో సమ్మేళనం ద్వారా వాచ్‌టెల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్‌కు సిరిల్ ష్రాఫ్ నాయకత్వం వహిస్తున్నారు. మంగళదాస్ కుమార్తె గౌతమ్ అదానీ కుమారుడిని వివాహం చేసుకుంది. దీంతో న్యాయపరంగా హిండెన్‌బెర్గ్‌ను ఎదుర్కొనేందుకు, వాచ్‌టెల్ అదానీ గ్రూప్‌కు సలహాదారుగా నిలవనుంది. హిండెన్‌బర్గ్ నివేదిక విడుదలైనప్పటి నుంచి అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ చివరికి 123.52 పాయింట్లు క్షీణించి 60,682.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 36.95 పాయింట్లు నష్టపోయి 17,856.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, రిలయన్స్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పేటిఎం నుంచి అలీబాబా గ్రూప్ మిగిలిన 3.4 శాతం వాటాను కూడా ఉపసంహరించుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో పేటిఎం షేరు శుక్రవారం 7.82శాతం నష్ట పోయి 650.75 రూపాయల వద్ద నిలిచింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లకు శుక్రవారం కొనుగోళ్ల మద్దతు లభించింది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు అత్యధికంగా 5.20శాతం పెరిగింది. తర్వాత సెంట్రల్ బ్యాంకు 2.39 శాతం, యూకో బ్యాంకు 1.81 శాతం, యూనియన్ బ్యాంకు 1.52 శాతం పెరిగాయి.




# వాణిజ్యం

## ఎయిర్‌బస్‌తో ఎయిరిండియా భారీ డీల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** టాటా ఆధీనంలో ఉన్న ఎయిరిండియా, అమెరికాకు చెందిన విమానాల తయారీసంస్థ ఎయిర్‌బస్‌తో భారీ డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. వచ్చే వారం ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదురుతుందని ఎయిరిండియా వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందానికి సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించలేదు. ఈ ఒప్పందంపై స్పందించేందుకు ఎయిరిండియా సుముఖత చూపలేదు. ఇప్పటికే మరో విమానాల తయారు దారు సంస్థ బోయింగ్‌తోనూ సుమారు 200 విమానాల కొనుగోలు ఒప్పందంపై ఎయిరిండియా ఒప్పందం కుదుర్చుకుందని సమాచారం. టాటా ఆధీనంలోని ఎయిరిండియా తన విమానాల సర్వీసులను మరింతగా విస్తరించాలని భావిస్తున్నది. ఈ మధ్యే ఎయిరిండియా చీఫ్ క్యాప్‌బెల్ విల్సన్ మాట్లాడారు. కొత్త విమానాల కోసం తమ సంస్థ ఆర్డర్లను ఖరారు చేసినట్లు చెప్పారు. చివరిసారిగా ఎయిరిండియా 16యేళ్ల క్రితం కొత్త విమానాలను కొనుగోలు చేసింది. అప్పటి నుంచి 2005 వరకు ఒక్క విమానం కూడా కొనుగోలు చేయలేదు. చివరిసారిగా 111 విమానాల కోసం బోయింగ్‌తో 68, ఎయిర్ బస్‌తో 43 విమానాల కోసం 10.8 బిలియన్ డాలర్ల భారీ డీల్‌ను కుదుర్చుకుంది. కాగా ఇప్పుడు ఎయిర్ బస్ 250 విమానాల డీల్‌లో భాగంగా ఎ350 విమానాలు 40 ఉండే ఛాన్స్ ఉంది. ఈ విమానాలను నిర్వహించే మొదటి భారతీయ విమానయాన సంస్థగా ఎయిరిండియా చరిత్రలో నిలిచిపోనుంది. గతంతో ఎయిరిండియా ఎ330 విమానాలను నడిపింది. ఏవియేషన్ కన్సల్టెన్సీ సిఎపిఎ ప్రకారం 2024 నాటికి భారతీయ ఎయిర్‌లైన్స్ సంస్థలు 17 వందల విమానాల కోసం ఆర్డర్లు చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో 5 వందల విమానాలను ఎయిర్ ఇండియానే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ ఒక్కటే 260కిపైగా విమానాలు నడుపుతోంది ఇండిగో కూడా ఈ మధ్యే భారత్ టర్కీ లీజ్‌పై బి777 విమాన సర్వీసును ప్రారంభించిన విషయం విదితమే.



## కోటక్ మహీంద్రా బ్యాంకు ఎఫ్‌డి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** ఆర్‌బిఐ రెపో రేట్లను 25 బేసిస్ పాయింట్లు పెంచిన తర్వాత కోటక్ మహీంద్రా బ్యాంకు ఎంపిక చేసిన కాలపరిమితి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. 180 నుంచి 363 రోజుల సాధారణ డిపాజిట్లపై 6శాతం, 364 రోజుల డిపాజిట్‌పై 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులఎఫ్‌డిపై 6.90 శాతం, 390 రోజుల నుంచి 2 సంవత్సరాలలోపు ఎఫ్‌డిలపై 7.10 శాతం వడ్డీ పొందవచ్చు. ఈ డిపాజిట్లన్నింటిలోనూ సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50శాతం వడ్డీరేటును పొంద వచ్చు. అంటే సీనియర్ సిటిజన్లు ఈ బ్యాంకులో గరిష్ఠంగా 7.60 శాతం వడ్డీరేటు వరకు పొందుతారు. ఈ కొత్త రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. సవరించిన వడ్డీరేట్లు దేశీయ,ఎన్ఆర్ఒ, ఎన్ఆర్ఇ రూ.2 కోట్లలోపు డిపాజిట్లకు వర్తిస్తాయి.




## రూ.75వేల కోట్ల రిలయన్స్ పెట్టుబడులు

**ముంబై, ఫిబ్రవరి 10:** భారత వ్యాపార దిగ్గజం, బిలియనీర్ రిలయన్స్ గ్రూప్ అధినేత ముకేష్ అంబానీ భారీ ప్రకటన చేశారు. రిలయన్స్ రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ముఖేష్ అంబానీ టెలికం సేవలు, రిటైల్, న్యూ ఎనర్జీ రంగాల్లో రూ.75 వేల కోట్లను ఇన్వెస్ట్ చేస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని గ్రూప్ రానున్న నాలుగేళ్లలో పెట్టుబడుల రూపంలో పెడుతుందని యూపి ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో వెల్లడించారు. ఈ మెగా పెట్టుబడుల నిర్ణయం ద్వారా రానున్న కాలంలో ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయని తెలుస్తోంది. సమావేశంలో మాట్లాడిన రిలయన్స్ గ్రూప్ అధినేత డిసెంబర్ 2023 చివరి నాటికి యుపి వ్యాప్తంగా తమ 5జి సేవలను జియో అందుబాటులోకి తెస్తుందని వెల్లడించారు. ఆయిల్ నుంచి టెలికం వరకు వ్యాపారాల్లో విస్తరించిన తమగ్రూప్ రానున్న కాలంలో 10 గిగావాట్ల సామర్థ్యం కలిగిన రెన్యూవల్ బయో ఎనర్జీ వ్యాపారాన్ని రాష్ట్రంలో ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ యేడాది కేంద్ర బడ్జెట్లో గ్రీన్ ఎనర్జీ రంగానికి ప్రాధాన్యతను పెంచడం భారత అభివృద్ధికి పునాది వేసిందని అన్నారు. ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 ఫిబ్రవరి 10-12 వరకు జరుగుతుంది. దీనిని శుక్రవారం లక్నోలో ఉత్తరప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఇందులో కంపెనీ ప్రకటించిన పెట్టుబడుల ద్వారా రానున్న కాలంలో లక్ష ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంబానీ తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.